ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అనంతపురం
16
బుధవారం 3 జనవరి 2018

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైన ఐదో విడత జన్మభూమిలో తొలి రోజే పలు ప్రాంతాల్లో ప్రజలు నిరసనలు తెలిపారు. ప్రజాప్రతినిధులను నిలదీశారు. రెండు నెలలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించి జన్మభూమి కార్యక్రమానికి వెళ్లాలని ఓబుళదేవరచెరువు మండలం బస్సప్పగారిపల్లి ప్రజలు అధికారుల వాహనాన్ని అడ్డుకున్నారు. జన్మభూమి కార్యక్రమం కోసం తుమ్మలకుంట్లపల్లి గ్రామానికి వెళ్తుండగా అధికారుల వాహనాలను అడ్డుకుని ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.



నిరసనలు.. నిలదీతలు..

- మున్సిపాలిటీల్లోనే సీఎం ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం
- మిగతా ప్రాంతాల్లో సిగ్నల్ అందక మొరాయింపు
- వివరాల నమోదులో జాప్యం.. సాంకేతిక సమస్యలతో సతమతం

వివరాలు 6లో

ఐదో విడత జన్మభూమిలో తొలి రోజు ఇలా..

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు..

- మంత్రి పరిటాల సునీత


16

చెన్నేకొత్తపల్లి మండలం బసినేపల్లిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంత్రి పరిటాల సునీత లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో చేసిందేమీ లేదని, చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి గ్రామాలన్నింటినీ సస్యశ్యామలం చేస్తామన్నారు.

అందరినీ ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి కాలవ శ్రీనివాసులు


16

ప్రజల కష్టాలు తెలుసుకుని అందరినీ ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని గ్రామీణ గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. డీ హీరేహాళ్ మండలంలోని పులకుర్తి, ఓబుళాపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో ఆయన మాట్లాడారు.

సమాజ చైతన్యమే.. కళల ధ్యేయం

సినీనటుడు ఎల్‌బీ శ్రీరామ్

- ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం ప్రజాకళ : దర్శకుడు మాదాల రవి
- ఘనంగా ప్రారంభమైన బళ్లారి రాఘవ రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు
- అలరించిన ప్రదర్శనలు



బళ్లారి రాఘవ స్మారక రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు మంగళవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు తరలివచ్చారు. సినీనటుడు ఎల్‌బీ శ్రీరామ్ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యపరచడమే కళల ధ్యేయమన్నారు. సినీ దర్శకుడు మాదాల రవి మాట్లాడుతూ... ప్రపంచంలో బాంబులు, మిస్సైల్స్ కన్నా శక్తివంతమైన ఆయుధమేదైనా ఉందంటే అది ప్రజాకళేనన్నారు.

2లో



డప్పు కొడుతున్న మాదాల రవి, ఎల్‌బీ శ్రీరామ్



బళ్లారి రాఘవ రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాల్లో కళాకారుల నృత్య ప్రదర్శన

జన్మభూమిలో
ప్రొటోకాల్ గోల
నగరంలో మేయర్ మనస్తాపం?

అనంతపురం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జన్మభూమి-మా ఊరు.. కార్యక్రమం తొలిరోజు నగరంలో ప్రొటోకాల్ గోల మొదలయింది. జిల్లాలో మంగళవారం అట్టహాసంగా జన్మభూమి కార్యక్రమం ప్రారంభమయింది. పండుగ వాతావరణంలో దీన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పార్టీ నాయకులతోపాటు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కానీ.. నగరంలోని కొన్ని డివిజన్లలో ప్రొటోకాల్ గోల కొనసాగింది. తనకు తగిన ప్రాధాన్యం లభించలేదని మేయర్ మదమంచి స్వరూప మనస్తాపానికి గురైనట్టు సమాచారం. ఈ అంశం ఓ వార్డులో బయటపడినట్టు తెలుస్తోంది. నగరంలోని ఓ వార్డులో ఉదయమే కార్యక్రమం ప్రారంభమయింది. మేయర్ కొంత ఆలస్యంగా అక్కడికి చేరుకున్నారు. అప్పటికే వేదికపై కొందరు కార్పొరేటర్లు, వీఐపీలు, అధికారులు కొలువుదీరారు. నగర ప్రథమపౌరురాలు విచ్చేసినట్టు తెలుసుకున్న అధికారులు ఆమెకు సముచిత స్థానం కల్పించాలని ప్రయత్నించినా ప్రయోజనం కనిపించలేదని సమాచారం. పరిస్థితి గమనించిన స్వరూప అక్కడే ఖాళీగా ఉన్న ఓ కుర్చీలో కూర్చోగా.. అక్కడికి కొందరు పెద్దలు వచ్చి సర్దిచెప్పి ముందువరుసలో కూర్చోబెట్టినట్టు తెలిసింది. కాగా, మరో డివిజన్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ స్వరూప అక్కడా కొంత మనస్తాపానికి గురైనట్టు సమాచారం. తనకు ఎదురైన పరిస్థితి పక్కా ప్రణాళికతోనే జరిగినట్టు ఆమె భావిస్తున్నట్టు సమాచారం. ఈ విషయంపై జన్మభూమి సభ వద్దే కొందరిని నిలదీసినట్టు కూడా తెలిసింది. తాను నగర మేయర్‌నని కూడా చూడకుండా కొందరు కార్పొరేటర్లు కావాలని తనకు ప్రాధాన్యత తగ్గించే ప్రయత్నం చేశారని స్వరూప ఆవేదన చెందినట్టు సమాచారం. ప్రొటోకాల్ అమలులో అధికారుల నిర్లక్ష్యంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ అంశం మున్సిపల్ కమిషనర్ దృష్టికి కూడా వచ్చినట్టు సమాచారం.

మొక్కజొన్న కొనుగోలు గడువు పెంపు

చిలమత్తూరు, జనవరి 2 : ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో ఈనెల 20వరకు రైతుల నుంచి సరుకు కొనుగోలు గడువు పొడిగించినట్టు ఏఓ శ్రీలత తెలిపారు. ప్రజాప్రతినిధులు, రైతుల విజ్ఞప్తి మేరకు మొక్కజొన్న కొనుగోలు గడువు పెంచుతూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


రొద్దం మండలం చోళమర్రి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారధి


ధర్మవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ


పుట్టపర్తిలో లబ్ధిదారులకు ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె


రజాపురంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జితేంద్రగౌడ్


కళ్యాణదుర్గం మండలం గోళ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం


అనంతపురంలోని 1వ డివిజన్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి


బుక్కరాయసముద్రం మండలం నీలంపల్లిలో మాట్లాడుతున్న యామినీబాల


చంద్రకచర్లలో చంద్రన్నకానుకలు ఇస్తున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న

సమాజ చైతన్యమే కళల ధ్యేయం

అనంతపురం టౌన్, జనవరి 2: సమాజాన్ని చైతన్యపరచడమే కళలు, కళారూపకాల ముఖ్య ధ్యేయమని సినీ నటుడు, రచయిత ఎల్‌బీ శ్రీరామ్ పేర్కొన్నారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో బళ్లారి రాఘవ స్మారక రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత వివిధ ప్రాంతాల నుంచి హాజరైన కళాకారులంతా కేఎస్ఎన్ డిగ్రీ కళాశాల నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభకు సినీనటుడు ఎల్‌బీ శ్రీరామ్‌తోపాటు సినీ దర్శకుడు మాదాల రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్‌బీ శ్రీరామ్ మాట్లాడుతూ... ఏదైనా విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే నాలుగు ఉపన్యాసాలకన్నా ఒక్క పాట ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో భాష, తెలుగు సాంస్కృతిక రంగంపై రకరకాల ముసుగుల్లో దాడి జరుగుతోందన్నారు. సినీరంగ ప్రవేశానికన్నా ముందు 15 సంవత్సరాలపాటు తాను వందలాది నాటకాలు ప్రదర్శించగా అందులో దాదాపు సమాజానికి సంబంధించిన అంశాలే ఎక్కువగా ఉండేవన్నారు. బళ్లారి రాఘవ శతజయంతి ఉత్సవాల్లోనూ తాను ఉత్తమ కమేడియన్‌గా బళ్లారి రాఘవ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. తాను తీసిన గంగిరెద్దులు అనే లఘుచిత్రంలో కళ చావలేదు అనే సారాంశం అందరినీ కంటతడి పెట్టించిందన్నారు. తాను కూడా ప్రజానాట్యమండలి ముద్దుబిడ్డగానే భావిస్తున్నట్లు తెలిపారు. నేటి సమాజంలోని కళాకారులు సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటివాటిద్వారా కళారూపాలు ప్రదర్శించుకుని, కళల సంప్రదాయాన్ని విస్తరింపజేయాలని సూచించారు. అనంతరం మాదాల రవి మాట్లాడుతూ... ప్రపంచంలో బాంబులు, మిసైల్స్‌కన్నా శక్తివంతమైన ఆయుధమేదైనా ఉందంటే అది ప్రజాకళేనన్నారు. సామాన్యుల్లో నుంచి ఎందరో కవులు, నటులు, దర్శకులు, రచయితలను తయారు చేసిన మహాసంస్థ ఒక్క ప్రజానాట్యమండలేనన్నారు. వైద్యుడు శరీరానికి పట్టిన రోగాన్ని వదిలిస్తే... ప్రజాకళాకారుడు సమాజానికి పట్టిన రోగాన్ని వదిలిస్తాడన్నారు. భవిష్యత్తులో తనవంతుగా అభ్యుదయ సినిమాలు ప్రజలకు అందిస్తానన్నారు. రూ.కోట్లు పంచి అధికారంలోకి వచ్చిన పాలకులు తమ డబ్బు తిరిగి సంపాదించుకునేందుకే తాపత్రయపడతారు కానీ... ప్రజలకోసం పనిచేయరన్నారు. ప్రస్తుతం సినిమాల్లో నటులు అసలైన హీరోలు కాదని, 21 సంవత్సరాలకే ఉరికంబమెక్కిన భగత్‌సింగ్, ఎస్సీ.. ఎస్టీ.. మైనార్టీల కోసం పోరాడిన అంబేద్కర్ లాంటివారు నిజమైన హీరోలన్నారు. పెద్దనోట్లు రద్దు చేస్తే ప్రజలు బాగుపడతారని మోదీ వాటిని రద్దు చేశారని, అలాకాకుండా అత్తా కోడళ్లు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలకు తెరతీసే సీరియళ్లు తొలుత రద్దు చేయాలని, అప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. అనంతరం ముఖ్య అతిథులు కళారూపకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన కళాకారులు తప్పెటగుళ్ళు, విశాఖనగరం వారు వేమన రూపకం, విశాఖ రూరల్ - థింసా, తూర్పుగోదావరి - యూత్ డ్యాన్స్, పశ్చిమగోదావరి - మన్యవిప్లవం(వీధినాటిక), పశ్చిమకృష్ణ - ఓ భార్య..ఓభర్త..ఇంకో అది, నెల్లూరు - గోగ్రహణం, గుంటూరు - మద్యంపై యుద్ధం కళారూపకాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, వలీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి, రాష్ట్ర సహాయ కార్యదర్శి క్రాంతికుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, నగర కార్యదర్శి నాగేంద్రకుమార్, కేవీపీఎస్ నల్లప్ప, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, లెక్చరర్ ప్రగతి, రంగస్థల కళాకారుడు శివారెడ్డి, జానపద వృత్తి కళాకారుల సంఘం నాయకుడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల కోసమే కళలు
కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం

ప్రజల కోసమే కళలు ఆవిర్భవించాయని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి 9వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా మంగళవారం స్థానిక లలితకళాపరిషత్‌లో బళ్లారి రాఘవ స్మారక రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, లలితకళాపరిషత్ కార్యదర్శి నారాయణస్వామి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుత బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాచపాళెం మాట్లాడుతూ.. జిల్లా పేరు చెప్పగానే బళ్లారి రాఘవ గుర్తుకు రాని కళాకారులుండరన్నారు. ప్రస్తుతం తెలుగు సినిమాలు పూర్తిగా భ్రష్టుపట్టిపోయాయని విమర్శించారు. ఈ మధ్యకాలంలో వస్తున్న సినిమాల్లో తెలుగుదనం తప్ప అన్నీ ఉంటాయన్నారు. సెక్స్, క్రైమ్, బూతు.. ఇదే ప్రస్తుతం సినిమాల సారాంశమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల్లో నాసిరకం సరుకులు ఎలా పుట్టుకొచ్చాయో.. తెలుగుసినిమా కూడా నాసిరకం సరుకుగా మారిపోయిందన్నారు. వాటిలో రైతు కష్టం, వ్యవసాయం, సంప్రదాయ కళలేవీ కనిపించకపోవడం శోచనీయమన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజలకోసం, ప్రజాకళల కోసం ప్రజానాట్యమండలి ఆవిర్భవించిందన్నారు. కళారంగానికి మధురజ్ఞాపకమైన కళాప్రపూర్ణ బళ్లారి రాఘవ స్మారక రాష్ట్రస్థాయి ఉత్సవాలు ప్రజానాట్యమండలి నిర్వహించడమంటే కళలకున్న గౌరవం మరింత పెంచడమేనన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులు జానపద గేయాలు, అలనాటి గీతాలు ఆలపిస్తూ వీక్షకుల్లో కళా ఉత్తేజం నింపారు. కార్యక్రమంలో బళ్లారి రాఘవ స్మారక సాంస్కృతిక ఉత్సవాల ఆహ్వానసంఘం అధ్యక్షుడు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు, రాయలసీమ అభివృద్ధి సమితి కన్వీనర్ ఓబులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, మానవత రక్తదాతల బృందం కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి, సాహితీవేత్తలు శాంతినారాయణ, ఏలూరి యంగన్న, రమేష్ నారాయణ, షేక్ నబీరసూల్, రాము, జాగర్లపూడి శ్యామసుందరశాస్త్రి, ఆదరణ రామకృష్ణ, తలారి రామాంజనేయులు, గుత్తా హరి, అప్పిరెడ్డి హరినాథరెడ్డి, ఎస్‌జీఎం బాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎల్‌బీ శ్రీరామ్, రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి

ఆర్ఎంఎస్ఏ వార్షిక

ప్రణాళిక పంపాలి

డీఈఓ జనార్దనాచార్యులు

అనంతపురం అర్బన్, జనవరి 2: రాష్ట్ర మాధ్యమిక శిక్ష అభియాన్(ఆర్ఎంఎస్ఏ)వార్షిక బడ్జెట్ ప్రణాళిక వెంటనే సమర్పించాలని ప్రధానోపాధ్యాయులను డీఈఓ జనార్దనాచార్యులు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకూ ఇంకా 149 ఉన్నత పాఠశాలల నుంచి అందలేదన్నారు. ఇప్పటికే రెండుసార్లు సమయం ఇచ్చామని, అయినా ఇంకా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. 4వ తేదీలోగా ఆ పాఠశాలల హెచ్ఎంలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో వాటిని అందజేయాలన్నారు. లేదంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫ్యాక్షన్ గ్రామాల సమస్యలపై స్పందించండి

- అధికారులకు
- ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశం

అనంతపురం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో తలెత్తే సమస్యలపై సకాలంలో స్పందించాలని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆశాఖ అధికారులను ఆదేశించారు. సమస్య చిన్నదైనా అప్రమత్తం కావాలన్నారు. ఈ మేరకు మంగళవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల పోలీసు అధికారులతో ప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఓఎస్‌డీ ఐశ్వర్య రస్తోగితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ మేరకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై సమగ్ర అవగహన కలిగి ఉండాలన్నారు. నిత్యం నిఘా ఉంచడంతోపాటు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు ఇతర ప్రభుత్వ శాఖల సహకారం తీసుకుని ఆదిలోనే ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. గతంలో జరిగిన సంఘటనల నుంచి తాజా పరిణామాల వరకు ఆయా గ్రామాల్లోని పరిస్థితులపై సంబంధిత ఎస్ఐలు ఆ పైస్థాయి అధికారులకు సమాచారం అందజేయాలన్నారు. తరచూ ఆయా గ్రామాలు సందర్శించడం, పల్లెనిద్రలు చేపట్టడంతోపాటు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నిత్యం అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రత లకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పీ.. చిత్రంలో ఓఎస్‌డీ

సామర్థ్య

పరీక్షలు వాయిదా

అనంతపురం అర్బన్, జనవరి 2: విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామర్థ్య (స్లాస్) పరీక్షలు వాయిదా పడ్డాయి. 4,6,9 తరగతుల విద్యార్థులకు ఈనెల 5,6,8 తేదీల్లో సామర్థ్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు సిద్ధం చేసింది. అయితే జన్మభూమి-మాఊరు కార్యక్రమం కొనసాగుతున్నందున ఈ పరీక్షలను రాష్ట్రశాఖ వాయిదా వేసింది. ఈమేరకు మంగళవారం అధికారికంగా జిల్లా విద్యాశాఖకు ఉత్తర్వులు పంపారు. తదుపరి వాటి తేదీలను తరువాత ప్రకటించనున్నట్లు డీఈఓ జనార్దనాచార్యులు తెలిపారు. ఈ మార్పును ఎంఈఓలు, హెచ్ఎంలు గమనించాలని కోరారు.

జిల్లాకు 291 మంది గృహమిత్రలు

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 2: జిల్లాకు 291 మంది గృహమిత్రల అవసరముందని గృహనిర్మాణ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటి వరకు పనిచేస్తున్న వర్క్ఇన్‌స్పెక్టర్లు 139 మందిని గృహమిత్రలుగా మార్పుచేసినట్లు హౌసింగ్ పీడీ సెల్వరాజ్ తెలిపారు. ఇప్పటివరకు వర్క్ఇన్‌స్పెక్టర్లకు రూ.15వేలు చొప్పున వేతనాలు చెల్లించేవారు. గృహమిత్రలకు ఒక ఇల్లు పూర్తిచేస్తే గ్రామీణ ప్రాంతాల్లో రూ.750, అర్బన్‌లో రూ.1000లు చొప్పున చెల్లించనున్నారు. మూడు పంచాయతీలకు ఒక గృహమిత్ర నియామకం అవసరమని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే 139మంది ఉండగా మరో 152మందిని త్వరలో నియమిస్తామని చెబుతున్నారు. ఇదివరకు వేతనాలు నెలవారీగా చెల్లించంతో ఈ పోస్టులకు భారీగానే పోటీ ఉండేది. ఇప్పుడు ఇళ్ల వారీగా వేతనం కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో గృహమిత్రపోస్టులకు ఎవరూ ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

క్షయ నివారణ కేంద్రంలో ఉద్యోగాల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

అనంతపురం వైద్యం, జనవరి 2: జిల్లావైద్యఆరోగ్యశాఖ పరిధిలోని క్షయ నివారణ కేంద్రంలో 20 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో నియామక అభ్యర్థుల సెలెక్షన్ జాబితా సిద్ధం చేశారు. దీంతో ఏళ్లతరబడి వాయిదా పడుతూ వచ్చిన ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చినట్లయింది. అభ్యర్థులకు నిరీక్షణ తప్పింది. క్షయనివారణ కేంద్రంలోని 20 పోస్టులకు గతంలో 464 మంది దరఖాస్తు చేసుకోగా..అర్హులైన 20మంది అభ్యర్థులతో జాబితాను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు సిద్ధం చేసి www.ananthapuramu.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచారు. అభ్యర్థులు ఈ విషయం గమనించాల్సిందిగా డీఎంహెచ్ఓ అనిల్‌కుమార్, క్షయనివారణ అధికారి రావెల సుధీర్‌బాబు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే కౌన్సెలింగ్ నిర్వహించి నియామక పత్రాలు అందజేయనున్నామన్నారు.



రెండు తలల గొర్రెపిల్ల జననం

బ్రహ్మసముద్రం, జనవరి 2: మండలంలోని సంతేకొండాపురం గ్రామంలో రెండు తలలు, నాలుగు కళ్ల ఉన్న గొర్రెపిల్ల పుట్టింది. గ్రామానికి చెందిన వన్నూరుస్వామి గొర్రెలు పోషించుకుంటూ జీవనం సాగించేవాడు. ఆయన గొర్రెల్లోని ఒక గొర్రె మంగళవారం రెండు తలలు, నాలుగు కళ్ళు ఉన్న గొర్రెపిల్లకు జన్మనిచ్చింది. జన్యులోపం కారణంగా ఇలాంటి గొర్రె పిల్లలు అరుదుగా పుడుతాయని పశువైద్యాధికారి ప్రసాద్ తెలిపారు. కాగా గొర్రెపిల్ల ఆరోగ్యంగా ఉండటం విశేషం.

ప్రజా సంక్షేమానికి ప్రతిరూపం చంద్రబాబు

ఇందిరమ్మ ఇళ్లలో ఎవరు తిన్నారో అవి కక్కించండి : రఘువీరాపై ఎమ్మెల్యే ఉన్నం ఆగ్రహం ▸▸ అట్టహాసంగా ప్రారంభమైన 'జన్మభూమి-మాఊరు'

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 02: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషిచేస్తున్న అపరభగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, సంక్షేమ పథకాలకు ప్రతిరూపంగా పారదర్శకతతో కూడిన పాలన అందిస్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోళ్ల గ్రామంలో జన్మభూమి - మాఊరు గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించినజన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు, జడ్పీటీసీ కొల్లాపురప్ప, ఎంపీపీ మంజులాకొల్లప్ప, వైస్ ఎంపీపీ వెంకటేశులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గోళ్ల గ్రామంలో 386పింఛన్లు గాను రూ. 86,200లు మాత్రమే అందజేసేవారని, అనర్హులను గుర్తించి అర్హులైన 426మందికి నెలకు రూ. 4, 53, 000లు అందిస్తున్నామన్నారు. సుమారు 80సంఘాలకు రుణాలు మంజూరు చేయడమే కాక వారి పిల్లలకు ఉపకార వేతనాలు అందజేశామన్నారు. 294మంది రైతులకు డ్రిప్ సౌకర్యం కల్పించామన్నారు. 52 ఇళ్ల మంజూరయ్యాయని, ప్రతి ఇంటికి ఒక మరుగుదొడ్డి నిర్మించి ఇచ్చామన్నారు. గ్రామ స్థాయిలోనే ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఈ ఒక్క నియోజకవర్గంలోనే చంద్రన్న బీమా కింద రూ. 4కోట్లు, ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 3కోట్ల రూపాయలు అందజేశామన్నారు. బీటీపీ నీరందిస్తాం, జీడిపల్లి, బీటీపీల నుండి చెరువులకు నీరందించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షాహీనాషా, బీసీడబ్ల్యుఓ నరసయ్య, ఏఎస్‌డబ్ల్యుఓ గురుప్రసాద్, సీడీపీఓ గీతాంజలి, వైద్యాధికారి రంగనాథ్, టీడీపీ నాయకులు చౌళం మల్లికార్జున, గోళ్ల రమేష్, రామమోహన్ యాదవ్, కోఆప్షన్ మెంబర్ సర్దార్, మల్లిపల్లి నారాయణ, అనిల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్లలో ఎంతో అవినీతి జరిగిందని, మొదట ఆ తిన్నది ఎవరో కక్కించి ప్రజల్లోకి వెళితే బాగుంటుందని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డికి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి హితవు పలికారు. మంగళవారం మండల పరిధిలోని నూతిమడుగులో సర్పంచ్ నరసింహులు అధ్యక్షతన నిర్వహించిన ఐదవ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరు కాగా, మండల ప్రజాప్రతినిధులు, అధికార బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కంబదూరు మండలం నూతిమడుగులో జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు నిరుపేదలకు ఇళ్లు రాకుండా ఉన్నాయంటే అది కాంగ్రెస్ పార్టీ చేసిన పాప ఫలమేనన్నారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు కరణం రామమోహన్ మాట్లాడుతూ ఇన్‌పుట్ సబ్సిడీలో మండలానికి 856మందికి ఇంకా వ్యక్తిగత ఖాతాల్లోకి జమకావాలని, వారందరికి వెంటనే మంజూరయ్యే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నూతిమడుగులో సీసీరోడ్లు వేయించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అదేవిధంగా తిప్పేపల్లిలో మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా కృషిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అమిలినేని రైతులకు మోటార్లు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల చేతులమీదుగా పంపిణీచేశారు.

శెట్టూరు: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఐదుకల్లు, యాటకల్లు గ్రామాల్లో సర్పంచ్‌లు రామాంజినేయులు, ఆంజనేయులు అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు జడ్పీటీసీ కవిత, ఎంపీపీ తిమ్మక్కలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముందుగా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తు





బ్రహ్మసముద్రంలో చంద్రన్న కానుకల పంపిణీ - కళ్యాణదుర్గంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్

లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల తిప్పేస్వామి, ఎంపీపీ దండా గోవిందచౌదరి, కంబదూరు సర్పంచ్ గాజుల శ్రీరాములు, సర్పంచ్ నరసింహులు, టీడీపీ మండల కన్వీనర్ కె. శివన్న, ఎంపీడీఓ శివారెడ్డి, తహసీలార్ రఫీక్ అహమ్మద్, సీడీపీఓ శాంతలక్ష్మి, ఉద్యానశాఖ అధికారిణి ఉమాదేవి, ఏఓ విజయ్‌కుమార్, ఏపీఓ హనుమంతరాయుడు, ట్రాన్స్‌కో ఏఈ గురుమూర్తి, టీడీపీ నాయకులు రాళ్లపల్లి రామకృష్ణ, యంగ్‌ఇండియా బాషా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను,

లతో ప్రతిజ్ఞ చేపట్టారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తిరుపతయ్య, తహసీల్దార్ సుబ్రమణ్యం, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ రామమోహన్, ఏఓ దిలీప్‌కుమార్, ఏపీఎం నీలారెడ్డి, పీఆర్‌జేఈ శ్రీరామిరెడ్డి, మండల కన్వీనర్ తిప్పారెడ్డి, మాజీ మండల కన్వీనర్లు గురుప్రసాద్, రామరాజు, రంగప్ప, నాయకులు నగేష్, కోఆప్షన్ మెంబర్ రషీద్, ఎంపీటీసీలు నాగరాజు, జయమ్మ, డీలర్లు భాస్కర్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: ప్రజా సమస్యలను పరిష్కరించడమే టీడీపీ ధ్యేయమని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలో సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మభూమి నిర్వహిస్తున్న సందర్భంలో వైసీపీ నాయకులు అడ్డుకున్నారు. గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ఇప్పుడు ప్రజా సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నిస్తూ అడ్డుకున్నారు. పోలీసులు వైసీపీ నాయకులను అడ్డుకుని వెనక్కి పంపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏఏ సమస్యలపై అర్జీలు ఇచ్చారో వాటిని పరిశీలించి అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తామన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలతో పాటు కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున, కొల్లాపురప్ప, ఎంపీటీసీ దీనమ్మ, వైస్ ఎంపీపీ రవి, ఎంపీటీసీ బసవరాజు, తహసీల్దార్ రమేషన్, ఎంపీడీఓ ఆరాధ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరు నవీన్, సీఐ శివప్రసాద్, ఏఎస్‌ఐ కాటమయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని రాయలప్పదొడ్డి, తీటకల్లు గ్రామాల్లో ఐదవ జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుస్తామని తెలుగు యువత నాయకులు ఉన్నం మారుతి చౌదరి పేర్కొన్నారు. అలాగే చంద్రన్న కానుకలను ఎంపీటీసీ వసంతమ్మ, సర్పంచ్ హనుమంతప్ప, కన్వీనర్ శ్రీరాములు చేతులమీదుగా అందజేశారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటశేషు, ఈఓఆర్డీ ఆదినారాయణ, జడ్పీటీసీ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్: ప్రజా సమస్యలను ప్రజల వద్దకే వచ్చి పరిష్కరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 13, 14 వార్డుల్లో కౌన్సిలర్లు తిమ్మరాజు, అనుసూయమ్మల అధ్యక్షతన ఏర్పాటుచేసిన జన్మభూమి కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సీఎస్‌డీటీ విజయలక్ష్మిలతో పాటు టీడీపీ నాయకులు ఉన్నం మారుతిచౌదరి, బీకే గోవిందప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, దొడగట్ట నారాయణ, తదితరులు హాజరయ్యారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీచేశారు.







కంబదూరులో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు - కళ్యాణదుర్గంలో చిన్నారికి అన్నప్రాసన చేయిస్తున్న ఎమ్మెల్యే - కుందుర్పి మాట్లాడుతున్న ఉన్నం

సమాచారం

ఎమ్మెల్యే సమాచారం

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు హనుమంతరాయ చౌదరి బుధవారం కళ్యాణదుర్గం టీడీపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్



- **సౌభాగ్య :** హలో
- **వెంకటేశ్వర:** జై లవకుశ
- **నూర్ ముబారక్:** ఎంసీఏ

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	10	బీరకాయలు	40
పచ్చిమిర్చి	20	బీన్స్	40
వంకాయలు	30	కాకర	40
లావుమిర్చి	50	చౌలెకాయలు	40
ఎర్రగడ్డలు	50	క్యాబేజీ	40
ఆలుగడ్డలు	20	బీట్‌రూట్	42
బెండ	40	క్యారెట్	60

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

కుందుర్పి, జనవరి 2: మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ చెండ్రాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, ఉపాధ్యాయులతో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులను విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషిచేయాలన్నారు. పాఠశాలలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.

ఘనంగా కుందుర్పమ్మ జాతర

కుందుర్పి, జనవరి 2: మండల పరిధిలోని బండమీదపల్లిలో మంగళవారం కుందుర్పమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో గ్రామదేవతకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం మహిళలు జ్యోతులు మోసుకుని ప్రధాన రహదారి గుండా మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. గ్రామ దేవతకు సాయంత్రం జంతుబలి సమర్పించారు. ఈ జాతరకు గ్రామస్తులే కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి గ్రామదేవతను దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా ఏఎస్‌ఐ కాటమయ్య బందోబస్తు నిర్వహించారు.

10న వాల్మీకి చైతన్య సభ

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 2: ఈనెల 10న పట్టణంలో వీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన వాల్మీకీ చైతన్య సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బుటారి అరుణ్‌కుమార్ కోరారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీల్లో చేర్చుతూ ముఖ్యమంత్రి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారని, వారికి వాల్మీకులంతా రుణపడి ఉండాలన్నారు. అనంతరం మండల కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌పీఎస్ నాయకులు సోమరాజు, రాజు, జయరాం, హరీష్, మంజునాథ, బండి సుధాకర్, పూజారి మంజునాథ్, ప్రకాష్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

పంచాయతీ ఈఓకు అంగన్‌వాడీలపై నివేదిక

కణేకల్లు, జనవరి 2 : కణేకల్లు మేజర్ పంచాయతీ ఈవో యర్రిస్వామికి పట్టణంలోని అంగన్‌వాడీ టీచర్లు నెలవారి నివేదికను మంగళవారం సమర్పించారు. ఇటీవల ప్రభుత్వం నూతనంగా పెట్టిన విధానం మేరకు ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రాల్లో బాల, బాలికలు ఎంతమంది ఉన్నారు, బాలింతలు, గర్భిణులు, కిషోర బాలికలతో పాటు తాగునీటి సదుపాయాలపై నివేదికగా పొందుపరచి ఈవోకు సమర్పించాలి. ఈ నేపథ్యంలో పట్టణానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లు యశోధ, గాయత్రి, స్వర్ణ, సునీత, అఫ్రోజ్ తదితరులు నివేదికలిచ్చారు.

మురడీలో గ్రామ దేవత దేవమ్మ ఉత్సవం

డీ హీరేహాళ్, జనవరి 2 : మురడీలో వెలసిన గ్రామదేవత దేవమ్మ ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. బుధవారం ఉదయం దేవి విగ్రహ ప్రతిష్ఠాపన, పంచామృతాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి గ్రామపెద్దలతో పాటు మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు చెప్పారు.

నాగలాపురంలో వైసీపీ రచ్చబండ, పల్లె నిద్ర

డీ హీరేహాళ్, జనవరి 2 : మండలంలోని నాగలాపురంలో బుధవారం సాయంత్రం రచ్చబండ, రాత్రి పల్లె నిద్ర చేస్తున్నట్లు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే తమ ఉద్దేశమని చెప్పారు.

జాజురకల్లులో జన్మభూమి జరపకుంటే ధర్నా చేస్తాం

సర్పంచ్ శ్రీనివాసరెడ్డి

డీ హీరేహాళ్, జనవరి 2 : జాజురకల్లు పంచాయతీలో కాకుండా హిర్దేహాళ్‌లో జన్మభూమి నిర్వహిస్తుండటంపై జాజురకల్లు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఆ గ్రామ ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కేంద్రమైన జాజురకల్లులో కాకుండా మజరా గ్రామమైన హిర్దేహాళ్‌లో జన్మభూమి జరపడం సమంజసం కాదన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం పంచాయతీ కేంద్రాల్లోనే నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ అధికారులు జాజురకల్లులో కాకుండా హిర్దేహాళ్‌లో నిర్వహించడం భావ్యం కాదన్నారు. జాజురకల్లులో జన్మభూమి కార్యక్రమం జరపాలని, లేనిపక్షంలో ధర్నా చేపడతామని సర్పంచ్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా జన్మభూమి జాజురకల్లు నుంచి రద్దు చేయడం సమంజసం కాదన్నారు.

పార్టీ అభివృద్ధి కోసం పనిచేయండి

కాంగ్రెస్ కార్యకర్తలకు రఘువీరా పిలుపు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 02: పార్టీ కోసం ప్రతి కార్యకర్త ప్రతిరోజు రెండు గంటలు పనిచేస్తే విజయం మనదేనని, ప్రతి కార్యకర్తకు రెట్టింపు భద్రత చేకూర్చడమే నా లక్ష్యమని ఏపీసీసీ అధ్యక్షులు ఎన్. రఘువీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కళ్యాణ్‌దుర్గ్ భవన్‌లో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు ఏపీసీసీ సభ్యులు బాలా నరేంద్రబాబు, ఐ.సుధీర్, మండలపార్టీ కన్వీనర్ రాయపాటి అశోక్, రాంభూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగరాజులు ఉన్నారు. మొదటగా కార్యకర్తల్లో ఒకరిగా కూర్చుని సమస్యలు విన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ పోటీ చేయకుండా దుర్గం ప్రజలను నిరాశపరిచాను. కొన్నిచోట్ల మన పార్టీ నుండి లబ్ధి పొందిన పెద్దమనుషులే గ్రామస్థాయిలో పార్టీలు మార్చి పార్టీ ప్రతిష్టను దెబ్బతీశారన్నారు. అందరిని ప్రేమించడం నాతత్వం... అందరిని త్వరగా నమ్మడం నా బలహీనత అన్నారు. ఈ దిశలో ఎంతోమంది కార్యకర్తలు నష్టపోయారని, వారందరికి అండగా ఉంటానన్నారు. మనస్పర్థలు వీడి పార్టీకి దూరమైన వారందరిని ఆహ్వానిస్తున్నామన్నారు. 2019లో విజయం అనే ఉట్టిని కొట్టేది మనమేనన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీ మేరకు 130చెరువులకు నీరందించి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న వారు మాట తప్పారని, మాటను నిలబెట్టుకోవాలంటే తిమ్మసముద్రంలో పరిశ్రమల కోసం కేటాయించిన 1100ఎకరాల్లో పరిశ్రమలు స్థాపించి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలన్నారు. జన్మభూమి కమిటీ సభ్యుల ప్రసక్తి లేకుండా సంక్షేమ పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి కార్యక్రమంలో ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు అండగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే మూడు మాసాల్లో 197గ్రామాల్లో పర్యటిస్తా. మండల స్థాయిలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించి అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బసవరాజు, ఈరన్న, మోహన్, కదిరప్ప, వన్నూర్‌సాబ్, ఫకృద్దీన్, బాలా శ్రీనివాస్, జోషఫ్ కిషోర్ పాల్గొన్నారు.



శతాధిక వృద్ధురాలు రామేశ్వరమ్మ

శతమానంభవతి!

కంబదూరు, జనవరి 2: మండల కేంద్రంలోని పుట్టన్న వీధిలో శతాధిక వృద్ధురాలు ఎన్.రామేశ్వరమ్మ ఇప్పటికీ నిండు ఆయురారోగ్యాలతో కనిపిస్తోంది. డిసెంబర్ 20 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుంది ఆ వృద్ధురాలు. సుమారు 50మంది సంతతిని చూసిన ఆ శతాధిక వృద్ధురాలు నిండు ఆరోగ్యంతో కనిపించడం ప్రతిఒక్కరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ శతాధిక వృద్ధురాలికి లక్ష్మీదేవమ్మ, సుబ్బన్న, ప్రసాద్, మోహన్, ప్రభాకర్‌లు సంతానం కలరు. ఇప్పటికీ పిల్లలతో పాటు మనవళ్లు, మనవరాళ్లతో సంతోషాన్ని పంచుకుంటోంది.

కరువును జయించే రీతిలో స్వయం ఉపాధి సాధించాలి



ప్రతిజ్ఞ చేస్తున్న రైతులు, అధికారులు

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 02: కరువును జయించే రీతిలో ప్రతిఒక్కరు స్వయం ఉపాధిని సాధించాలని ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజి డైరెక్టర్ వై.వి మల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఒంటిమిద్ది గ్రామంలో మెట్ట వ్యవసాయ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి వై.వి మల్లారెడ్డితో పాటు ఏపీజీబీ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో పాల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీటీ ఆధ్వర్యంలో సస్య మిత్ర గ్రూపులు ఏర్పాటుచేయడం జరిగిందని, పరస్పర సహకారంతో బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధిని సాధించే దిశలో అభివృద్ధి చెందాలన్నారు. ప్రధానంగా మెట్టప్రాంత రైతులకు ఆర్డీటీ భాగస్వామ్యంతో వేరుశెనగ విత్తనాలు అందజేసిందని, గిట్టుబాటు ధర తెలుసుకుని రైతులు లబ్ధి పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీటీ మండల టీం లీడర్లు రమేష్, వెంకటేశులు, గ్రామసస్యమిత్ర సమాఖ్య అధికారులు సత్యనారాయణ, పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా : తప్పిన ప్రమాదం



బోల్తా పడిన ట్రాక్టర్

శెట్టూరు, జనవరి 2: మండల పరిధిలోని అడవిగొల్లపల్లి అటవీ ప్రాంతంలో ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. యాటకల్లు నుంచి కట్టెల లోడ్‌తో కర్నాటక ప్రాంతానికి తరలిస్తుండగా అడవి గొల్లపల్లి అటవీప్రాంతంలో ట్రాక్టర్ ట్రాలీ వెనుక టైరు పగిలిపోవడంతో ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి ఎటు వంటి గాయాలు తగలకపోవడంతో తృట్టిలో ప్రమాదం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

సమస్యలపై సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ర్యాలీ



కంబదూరులో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న వసతి గృహాల వార్డెన్లు

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 2: బీసీ, ఎస్సీ వసతిగృహ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలపై మంగళవారం వసతిగృహ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా సంక్షేమం - సంతోషం - సంతృప్తి అన్న అంశంపై విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఏబీసీడబ్ల్యుఓ నరసయ్య, ఏఎస్‌డబ్ల్యుఓ గురుప్రసాద్‌ల ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ వసతిగృహం నుండి టీసర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ ఉన్నత విద్యాదారణ పథకం, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం, ఉపకార వేతనాలు, బీసీ అభ్యుదయ యోజన పథకం, నైపుణ్యత మరియు శిక్షణ పెంపునకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యుఓలు నాగరాజు, అరుణకుమారి, లతమ్మ, ధనుంజయ, మాధవి పాల్గొన్నారు.

కంబదూరు, జనవరి 2: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు మంచి విద్యను అందించడమే కాకుండా వారందరికి మౌలిక సదుపాయాల కల్పనలో ఎంతో సంతృప్తిని ఇస్తాయని వసతిగృహ వార్డన్లు రాజు, విజయ్‌కుమార్‌లు తెలిపారు. మంగళవారం ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి సంక్షేమం - సంతృప్తి అన్న కార్యక్రమంపై విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టుకుని స్థానిక ఉన్నత పాఠశాల నుంచి పోస్టాఫీసు వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోస్టాఫీసు సర్కిల్ వద్ద మానవహారాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలకు పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కుందుర్పి, జనవరి 2: స్థానిక రామస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి కి ప్రత్యేక పూజలు చేపట్టారు. బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం వరకు పూజలు నిర్వహించారు. తిరుప్పావై కార్యక్రమంలో భాగంగా స్వామివారికి అన్నప్రసాదం సమర్పించారు.ఆలయ ధర్మకర్త సత్యనారాయణశాస్త్రి, డాక్టర్ శ్రీనివాసులు, వెంకటేశులు, సర్పంచ్ పెద్దనరసింహప్పలు పూజల్లో పాల్గొన్నారు.

ఎన్‌ఎంసీని ఉపసంహరించుకోండి

అనంతపురం వైద్యం, జనవరి 2 : జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) బిల్లు- 2017 అమల్లోకి వస్తే వైద్యరంగం పెద్ద మాఫీయాగా మారే అవకాశముందని..తక్షణమే దాన్ని ఉపసంహరించుకోవాలని భారత వైద్యుల సంఘం(ఐఎంఏ) నాయకులు డిమాండ్ చేశారు. ఆ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం ఐఎంఏ ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు అచ్యుత ప్రసాద్ మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వైద్యులతో కూడిన ఎంసీఐని రద్దు చేసి వైద్యరంగంపై ఎలాంటి అవగాహన లేని సభ్యులతో ఎన్ఎంసీ ఏర్పాటు చేయతలపెట్టడం దారుణమన్నారు. దీనివల్ల వైద్యరంగంలో అవినీతి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. కార్యదర్శి మనోరంజన్‌రెడ్డి, కోశాధికారి డాక్టర్ భానుమూర్తి మాట్లాడుతూ వైద్యేతర సభ్యులతో ఏర్పాటు చేసే ఎన్ఎంసీతో లక్షలాది వైద్యులు, వైద్య విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ కేశన్న, కొండయ్య, ఆప్నా మాజీ అధ్యక్షుడు డాక్టర్ అక్బర్‌సాహెబ్ మాట్లాడుతూ వైద్యరంగంలో అనుభవమున్నవారినే సభ్యులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకుడు రామస్వామినాయక్ మాట్లాడుతూ.. నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేలా వైద్యవిద్యను అమలు చేయాలన్నారు. అనంతరం ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది నిరసన తెలిపారు.

నిరసనలు.. నిలదీతలు..



గోరంట్ల మండలం గంగంపల్లిలో జరిగిన జన్మభూమి సభలో ఎంపీపీ నిమ్మల విద్యాధరణి ఎదుట నిరసన తెలుపుతున్న కొండెడ్డిపల్లి ప్రజలు

అనంతపురం కలెక్టరేట్, జనవరి 2: జిల్లావ్యాప్తంగా ఐదో విడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం ప్రారంభమయింది. తొలిరోజే పలు ప్రాంతాల్లో నిరసనలు.. నిలదీతలతో కార్యక్రమం కొనసాగింది. హిందూపురం నియోజకవర్గంలోని గోరంట్ల మండలం గంగంపల్లిలో జరిగిన జన్మభూమిలో కొండెడ్డిపల్లి వాసులు తమకు సంక్షేమ పథకాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ నిరసన వ్యక్తం చేశారు. పరిగి మండలం ఊటకూరులో స్థానిక ఎంపీటీసీ భర్త తమకు తగిన ప్రాధాన్యమివ్వడం లేదంటూ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పింఛన్లు, ఇళ్ల మంజూరులో తమకు అన్యాయం చేస్తున్నారని పరిగి మండలం ఎర్రగుంట్లలో స్థానికులు నిరసన తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదంటూ గుత్తి పట్టణంలోని చట్నేపల్లిలో స్థానికులు మున్సిపల్ చైర్‌పర్సన్‌ను నిలదీశారు. కాగా, తనకల్లు మండలం చక్కవారిపల్లి, కొక్కంటిలో స్థానిక ప్రజాప్రతినిధులు జన్మభూమికి గైర్హాజయ్యారు. కేవలం అధికారులే కార్యక్రమం నడిపించాల్సి వచ్చింది. జన్మభూమి కార్యక్రమాల్లో స్థానిక ప్రజల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు అర్జీలు స్వీకరించారు. ఆయా ప్రాంతాల్లో వైద్యశాఖ, పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు.

మున్సిపాలిటీల్లోనే సీఎం ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మధ్యాహ్నం 3 నుంచి 3.15 గంటల వరకు సీఎం చంద్రబాబునాయుడు ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం చేయాల్సి ఉంది. అయితే తొలిరోజు కేవలం కొన్ని మున్సిపాలిటీల్లోనే సీఎం ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగలిగారు. మిగతా ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యతో ప్రసారం చేయలేకపోయారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు అన్ని ప్రాంతాల్లో ఫైబర్ నెట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పినా.. క్షేత్రస్థాయిలో అమలు చేయలేకపోయారు. దీంతో పలు మున్సిపాలిటీల్లో యూట్యూబ్‌ను ఎల్ఈడీలకు అనుసంధానం చేసి సీఎం ప్రసంగాన్ని ప్రజలకు చూపించారు.

వివరాల నమోదులో జాప్యం..
సాంకేతిక సమస్యలతో సతమతం

ఐదోవిడత జన్మభూమి కార్యక్రమాన్ని రెండు రకాలు ఏ, బీ యాక్టివిటీలుగా నిర్వహిస్తున్నారు. ఏ యాక్టివిటీలో ఎంపీడీఓ, తహసీల్దార్ లేదా ఈఓఆర్డీలు బృందాలకు నోడల్ ఆఫీసర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు జన్మభూమిలో వచ్చిన అర్జీలు, ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో ఏ రోజుకా రోజు సాయంత్రం 6 గంటల్లోగా నమోదు చేయాల్సి ఉంది. బీ యాక్టివిటీకి పంచాయతీ సెక్రటరీ లేదా వీఆర్ఓలను పర్యవేక్షణాధికారులుగా నియమించారు. ఈ విభాగంలో మధ్యాహ్నం నుంచి నిర్వహించే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించి, సాయంత్రం 6లోగా జన్మభూమి ప్రత్యేక యాప్‌లో రూపొందించిన ఫార్మెట్ ద్వారా వివరాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. అయితే తొలిరోజు వాటి నమోదులో జాప్యం జరిగింది. జిల్లావ్యాప్తంగా 63 మండలాలు, 12 మున్సిపాలిటీల్లో మొత్తం 75 మంది నోడల్ ఆఫీసర్లు ఉన్నారు. వారంతా నిర్దేశించిన సమయంలోగా రియల్ టైం గవర్నెన్స్ (ఆర్‌టీజీ) లో వివరాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. మరోవైపు బీ విభాగంలోని పర్యవేక్షణాధికారులు ప్రత్యేక యాప్‌లో వివరాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. నిబంధనల మేరకు వారందరికీ ఆర్‌టీజీ విభాగం అధికారులు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను వారి మొబైల్‌కు పంపాల్సి ఉంది. కానీ వాటిని పంపడంలో ఆ అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు తెలుస్తోంది. తద్వారా వివరాల నమోదులో జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. ఆర్‌టీజీలో వివరాలు అప్‌లోడ్ చేస్తే రియల్ టైం అవుట్ కమ్ మానిటరింగ్ సిస్టం (ఆర్ఓఎంఎస్)లో ఎప్పటికప్పుడు నమోదవుతాయి. అయితే సాంకేతిక సమస్యలతో అవి తప్పుగా నమోదు కావడం గమనార్హం. జిల్లాలో 75 మంది నోడల్ ఆఫీసర్లుండగా.. 83 మంది యూజర్ ఐడీలు వాడుతున్నట్లు ఆన్‌లైన్‌లో నమోదైంది. అందులోనూ ఆర్ఓఎంఎస్‌లో సాయంత్రం 6.30 గంటలకు 27 మంది వివరాలు నమోదు చేసినట్లు.. మరో 73 మంది వివరాలు నమోదు చేస్తూ ఉన్నట్లు కనిపించింది. మరోవైపు బీ విభాగంలో ముగ్గురు యూజర్ ఐడీలు వాడుతున్నట్లు చూపుతూ.. ఏడుగురి వివరాలు నమోదు చేసినట్లు నమోదైంది. ఆర్ఓఎంఎస్‌లో వివరాలు వ్యత్యాసంగా నమోదుకావడంతో సంబంధిత అధికారులు ఏం చేయాలో తోచని అయోమయంలో పడ్డారు. ఈ విషయాన్ని సంబంధిత రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సాంకేతిక సమస్యలు పునరావృతం కావడం గమనార్హం. దీంతో తొలిరోజు ఎన్ని ప్రాంతాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి... నిర్వహణ తీరు.. అర్జీల సంఖ్య తదితర వివరాల కోసం జిల్లా యంత్రాంగం రాత్రి వరకు నిరీక్షించాల్సి వచ్చింది.

హెచ్చెల్సీలో పెరుగుతున్న
నీటి మట్టం

బొమ్మనహాళ్, జనవరి 2 : తుంగభద్ర జలాశయం నుంచి ఎగువకాలువ(హెచ్చెల్సీ)కు విడుదలవుతున్న నీటి ప్రవాహం ఆంధ్ర సరిహద్దులో క్రమంగా పెరుగుతోంది. ఆఫ్అండ్ఆన్ పద్ధతిలో తుంగభద్ర జలాశయం నుంచి విడుదలవుతున్న నీరు మంగళవారం సాయంత్రానికి 600 క్యూసెక్కులకు చేరుకుంది. గత నెల 10వ తేదీ నుంచి నీటి ప్రవాహం నిలిపివేసి తిరిగి విడుదల చేస్తుండడంతో రైతులు తమ ఆయకట్టుకు నీటి సరఫరా కోసం రైతులు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్‌లో వరిమాగాణి వేయని రైతులు రబీ సీజన్‌లో రెండవ పంటకు నీరు విడుదల చేస్తామన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం వరి సాగు చేసుకుంటుండగా ఇతర రైతులు పత్తి, మిరప, జొన్న, పంటలు సాగు చేసుకుంటున్నారు. రెండు నెలలపాటు నీరు విడుదల చేస్తే పంటలు గట్టెక్కుతాయని రైతులు అభిప్రాయపడుతున్నారు.

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

జన్మభూమి సభలో ఒకే ఒక్కడు!



గుత్తి 13వ బ్లాక్ జన్మభూమి సభా వేదికపై ఉన్న ఒకే ఒక అధికారి

గుత్తి, జనవరి 2: జన్మభూమి-మాఊరు సభ అంటే.. వేదికపైన ప్రజాప్రతినిధులు, అధికారులు, కింద పెద్దఎత్తున జనం చప్పట్లు, నిలదీతలతో సందడి ఉండాలి. గుత్తిలో మాత్రం రెండు చోట్ల జన్మభూమి సభలకు ఒక్కరొక్కరే హాజరయ్యారు. అంటే, ఒక్కో సభకు ఒక్కరేనన్న మాట. ఆయనే వేదికను శుభ్రపరచుకుని, బేనర్ కట్టుకుని, కూర్చున్నారు. ఒక్క అధికారి కూడా రాలేదు. విచిత్రమేమిటంటే ప్రజలు కూడా ఆ దరిదాపుల్లోకి రాలేదు. దీంతో సాయంత్రం దాకా ఒక్క అధికారే. ఆయనే అధికారి, ఆయనే ప్రజలు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరయ్యేంత తీరిక అధికారులకు లేకపోయింది. పట్టణంలో 13వ బ్లాక్‌కు సంబంధించి కండోజీ బావి సమీపంలో రచ్చకట్టపై జన్మభూమి సభ ఏర్పాటు చేశారు. అదే రచ్చకట్టపై మరోపక్క 15వ బ్లాక్‌కు సంబంధించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. షామియానా, మైకు ఏర్పాటు చేయలేదు. 13వ బ్లాక్‌కు సంబంధించి ఒకే ఒక అధికారి వైఎండీ స్వలేహ, 15వ బ్లాక్‌కు సంబంధించి సురేంద్ర హాజరయ్యారు. వారే స్వయంగా కట్టపైనున్న చెత్తను ఊడ్చి, బేనర్ కూడా కట్టుకున్నారు. ఇరుగు పొరుగు వారితో కలిసి కట్టపై కూర్చున్నారు. వీరు మినహా ఎవరూ అక్కడ కనిపించలేదు. ప్రజలు సైతం కానరాలేదు. దీంతోవారు కుర్చీలో బిక్కుబిక్కుమంటూ సాయంత్రం వరకు కూర్చున్నారు.

ట్రాక్టర్ నుంచి పడి మహిళా కూలీ మృతి


ప్రమాదంలో మరణించిన సావిత్రి

ధర్మవరంరూరల్, జనవరి2: మండలంలోని వసంతపురం రైల్వేగేటు వద్ద మంగళవారం పట్టు తప్పి, ట్రాక్టర్ కింద పడి మహిళా కూలీ ఎరుకల సావిత్రి (38) దుర్మరణం చెందింది. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన ఈమె భర్త వెంకటప్ప ఏడేళ్ల క్రితం మరణించాడు. వీరికి ముగ్గురు కుమారులు. భర్త మృతితో కుటుంబ పోషణ భారం సావిత్రిపై పడింది. వ్యవసాయ కూలి పనుల కెళ్తూ.. ఆమె కుటుంబాన్ని నెట్టుకొచ్చేది. మంగళవారం ఉదయం అదే గ్రామానికి చెందిన రాజేష్ పొలానికి కూలికెళ్లింది. పనులు ముగించుకుని, ట్రాక్టర్‌లో ఇంటికి పయనమైంది. ఇంజిన్‌లో కూర్చున్న ఆమె వసంతపురం గేటు వద్దకు రాగానే స్పీడ్ బ్రేకర్ కుదుపునకు అదుపుతప్పి, ట్రాలీ కింద పడి, అక్కడికక్కడే మరణించింది. ఆమె మృతదేహంపై పడి కుమారులు గంగాధర్, శివ, గణేష్ బోరున విలపించారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని, శవాన్ని ధర్మవరం తరలించారు.

యాడికిలో రెండు చోట్ల చోరీలు


వ్యాపారి రామ్మోహన్‌రెడ్డి ఇంట్లో చెల్లాచెదురుగా పడిన బియ్యం ప్యాకెట్లు

యాడికి, జనవరి 2: మండలకేంద్రంలో రెండు చోట్ల సోమవారం రాత్రి దొంగలు చోరీలు చేశారు. లాలెప్ప కాలనీలోని బియ్యం వ్యాపారి రామ్మోహన్‌రెడ్డి ఇంట్లో దొంగలు పడి 40 బియ్యం ప్యాకెట్లు, కొత్త దుస్తులను అపహరించుకెళ్లారు. ఇతడు వ్యాపార నిమిత్తం బియ్యం ప్యాకెట్లను పక్కనే ఉన్న ఇంట్లో భద్రపరిచాడు. సోమవారం రాత్రి దొంగలు పడి 40 ప్యాకెట్ల బియ్యాన్ని, సుమారు రూ.20వేల విలువచేసే దుస్తులను ఎత్తుకెళ్లినట్లు తెలిపాడు. ఆదిరెడ్డి చికెన్ షాపులో దొంగలు రెండు గ్యాస్ సిలిండర్లు, రూ.4వేల నగదు అపహరించుకెళ్లారు. సోమవారం సాయంత్రం షాపునకు తాళం వేసి, ఇంటికెళ్లాడు. మంగళవారం ఉదయం వచ్చి చూస్తే తలుపు గడియ పగులకొట్టి ఉంది. లోపలికెళ్లి చూడగా.. రెండు గ్యాస్ సిలిండర్లు, క్యాష్ బాక్సులోని రూ.4వేల నగదు కనిపించలేదు. దొంగలెత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు.

నేడు మంత్రి దేవినేని రాక

ధర్మవరం, జనవరి2: భారీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం ధర్మవరం రానున్నారు. ప్రత్యేక హెలీకాప్టర్‌లో ఆయన బెంగుళూరు వెళ్లి, అక్కడి నుంచి రోడ్డు మార్గాన ధర్మవరం ఆర్‌అండ్‌బీ బంగ్లాకి చేరుకుంటారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధర్మవరం పర్యటన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణతో కలిసి పర్యవేక్షిస్తారు. బత్తలపల్లి మండలంలోని మాల్యవంతం గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. అనంతరం కడప జిల్లాలో సీఎం పాల్గొనే కార్యక్రమానికి వెళ్తారు.

నెట్టికంటికి రూ.39.52 లక్షలు.. ఖాద్రీశుడికి రూ.37.93 లక్షలు..


నెట్టికంటి హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

గుంతకల్లురూరల్/కదిరిటౌన్, జనవరి 2: కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీలను ఆలయ అధికారులు మంగళవారం లెక్కించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు లెక్కింపు కొనసాగింది. రూ.39.52 లక్షల నగదు, 2.1 కిలోల వెండి, 14 గ్రాముల బంగారం వచ్చినట్లు ఆలయ ఈఓ, ఉప కమిషనర్ దేముళ్ల తెలిపారు. అన్నదాన హుండీ కానుకలను లెక్కించగా రూ.23,600 వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ మధు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ట్రస్టు బోర్డు ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, సభ్యులు తలారి రామలింగ, మహేష్, జగదీష్ ప్రసాద్, సతీష్, ప్రసాద్‌రెడ్డి, చెల్లూరి నరసింహులు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ వేమన పాల్గొన్నారు.

శ్రీవారి ఆదాయం రూ.37.93 లక్షలు..

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. 41 రోజులకుగాను రూ.37.93 లక్షల నగదు, 62 గ్రాముల బంగారం, కిలో వెండి వచ్చినట్లు ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారి అశ్వర్థరెడ్డి, పాలకవర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, సురగాని రవి, కరే నాగరాజు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ కేసీ లోకేష్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం

హిందూపురం టౌన్, జనవరి 2: కడుపునొప్పి భరించలేక లేపాక్షి మండలం మద్దిపి గ్రామంలో విద్యార్థిని ఉమాదేవి (16) మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థిని హిందూపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండేది. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేది. మంగళవారం నొప్పి తీవ్రంగా రావటంతో ఇంటి పైకప్పునకు ఉరేసుకుని, మరణించింది. రూరల్ సీఐ వెంకటేశులు కేసునమోదు చేసుకున్నారు.

కోడి పందెంరాయుళ్ల అరెస్టు

ముదిగుబ్బ, జనవరి2: మండలంలోని పెద్దన్నగారిపల్లిలో కోడి పందేలు ఆడుతున్న 11 మందిని మంగళవారం పట్నం పోలీసులు అరెస్టు చేశారు. సమాచారం అందడంతో ఎస్ఐ గోపి.. సిబ్బందితో కలిసి మెరుపుదాడులు చేసి, పందెం రాయుళ్లను పట్టుకుని, వారి నుంచి రూ.4,220 నగదు, 7 మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

రాష్ట్రంలో కంపెనీ పాలన

పీసీసీ అధ్యక్షుడు రఘువీరా విమర్శ

పుట్టపర్తి, జనవరి2: రాష్ట్రంలో ప్రైవేటు కంపెనీ పాలన సాగుతోందని చంద్రబాబు అండ్ కో పాలన సాగుతోందని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి విమర్శించారు. మంగళవారం రాత్రి ఆయన పట్టణంలోని డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యం ఇంటికి చేరుకుని, పరామర్శించారు. రెండురోజులుగా కోటా సత్యం అస్వస్థతకు లోనై, చికిత్స పొందుతున్నారు. దీంతో పీసీసీ అధ్యక్షుడు పుట్టపర్తి వచ్చి, ఆయనను పరామర్శించారు. రఘువీరా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన కనిపించటం లేదన్నారు. ప్రైవేటు కంపెనీ పాలన సాగుతోందన్నారు. 5,600 మంది రైతులకు రుణమాఫీ కాలేదని రెండురోజుల క్రితం అనంతపురంలో అధికారులు లెక్కలే చెప్పాయన్నారు. ఈ లెక్కన రాష్ట్రంలో ఇంకా లక్షల మందికి లబ్ధి కలగలేదన్నారు. హంద్రీనీవా నీటిని ఎవరికిష్టమొచ్చినట్లు వారు వాడుకుంటున్నారని విమర్శించారు. సమావేశంలో పీసీసీ అధికార ప్రతినిధి రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రవీంద్ర, రామస్వామినాయుడు, నాయకులు హరిస్వామి, రషీద్ అహ్మద్, చంద్రశేఖర్ గుప్తా, శంకర్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

యువకుడి ఆత్మహత్య

అనంతపురం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): నగర పరిధి వికలాంగుల కాలనీకి చెందిన గంగాధర్ (19) మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యక్తిగత, కుటుంబ కారణాల నేపథ్యంలో ఇతడు ఉదయం ఇంట్లో ఉరేసుకుని, మరణించాడు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన నాలుగో పట్టణ పోలీసులు.. శవాన్ని సర్వజనాస్పత్రికి తరలించారు. ఆత్మహత్యపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

27న అనంత ఆణిముత్యాల పురస్కార ప్రదానోత్సవం

పెనుకొండ, జనవరి 2: పట్టణానికి చెందిన సాహితీ గగనమహల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 27న అనంత ఆణిముత్యాల పురస్కారం ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు ప్రతాపరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ, స్థాయిల్లో వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన జిల్లా వాసులను గుర్తించి, వారిని ఒకే వేదికపై చేర్చి పురస్కారాలతో గౌరవిస్తున్నామన్నారు. మూడేళ్లకోసారి ఇలా చేస్తున్నామన్నారు. ఈనెల 27న 7వ పురస్కార ప్రదానోత్సవం పెనుకొండ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు.

అతిగా మద్యం తాగి మృతి

గుంతకల్లుటౌన్, జనవరి 2: అతిగా మద్యం తాగి, అనంతపురం నగరానికి చెందిన దివాకర్‌రెడ్డి (26) స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం మృతిచెందాడు. ఇతడి తల్లిదండ్రులు గుంతకల్లు నుంచి అనంతపురం వెళ్లి, అక్కడ నివాసముంటున్నారు. దివాకర్‌రెడ్డి బళ్లారిలో బేల్దారి పని చేస్తుండేవాడు. స్నేహితులను కలిసేందుకు సోమవారం గుంతకల్లు వచ్చాడు. రాత్రి అతిగా మద్యం తాగాడు. రాత్రి బస్టాండ్‌లో మద్యం మత్తులో ఉన్న దివాకర్‌ను గస్తీ పోలీసులు ప్రశ్నించారు. తమ పట్ల అతడు అనుచితంగా మాట్లాడినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పి, వెళ్లిపోయారు. మంగళవారం ఉదయం బస్టాండ్ ఆవరణలో అతడు మృతిచెందాడు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. వారు మృతదేహాన్ని అనంతపురం తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

కుడికాలువకు 560 క్యూసెక్కులు

కూడేరు, జనవరి 2: పీఏబీఆర్ కుడి కాలువకు నీటి విడుదలను 520 క్యూసెక్కులకు పెంచారు. ప్రారంభంలో 400 క్యూసెక్కులు వదిలారు. మంగళవారం దానిని 560 క్యూసెక్కులకు పెంచినట్లు నీటి పారుదల శాఖ డీఈ పక్కీరప్ప తెలిపారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పీఏబీఆర్‌లోకి 640 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని, దీంతో కుడి కాలువకు నీటి విడుదలను పెంచామన్నారు. డ్యాంలో నీటి మట్టం తగ్గకుండా వదులుతామన్నారు.

మృతదేహం ఆచూకీ లభ్యం

రాప్తాడు, జనవరి 2: మండలంలోని పండమేరు వంకలో పడి, చనిపోయిన వృద్ధురాలి వివరాలు వెలుగులోకి వచ్చినట్లు ఎస్ఐ ధరణీబాబు మంగళవారం తెలిపారు. ప్రసన్నాయపల్లికి చెందిన నాగమ్మ (62)గా గుర్తించారు. ఈమె వారం రోజుల క్రితం కుటుంబ గొడవల కారణంగా పండమేరు వంక నీటిలో పడి, మృతిచెందింది. అప్పట్లో ఎవరో తెలియలేదు. దర్యాప్తులో వివరాలు తెలిశాయి.

- ప్రభుత్వ పథకాల అమలులో భాగస్వామ్యం
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై చైతన్యం
- గ్రామీణులకు చేరువవుతున్న ఎస్కేయూ విద్యార్థులు

సామాన్యుడి చెంతకు వర్సిటీ విజ్ఞానం



సర్వేలో పాల్గొన్న వైస్ చాన్సలర్ రాజగోపాల్, రెక్టార్ లజిపతిరాయ్, కామర్స్ ఆచార్యులు, విద్యార్థులు

విశ్వవిద్యాలయం అంటే విజ్ఞుల స్థావరం. ఎంతో అనుభవజ్ఞులైన ఆచార్యులు, చురుకైన విద్యార్థులు, మేధావులు ఇలా ఒక్కరేమిటి ఎంతోమంది విజ్ఞానజనులు వర్సిటీ నుంచే పుట్టుకొస్తారు. నాలుగు గోడల మధ్య విజ్ఞాన తరగతులు, ప్రయోగాలు సాధారణంగా బాహ్య ప్రపంచానికి తెలియవు. కానీ ప్రస్తుతం ఆ ట్రెండ్ మారిపోయింది. విజ్ఞానం ఒక్క వర్సిటీలోనే కాదు విలేజ్‌లకూ విస్తరిస్తోంది. సామాన్యుల చెంతకే ఆచార్యులు, విదార్థులు వెళ్తూ క్షేత్రస్థాయిలో సామాజిక బాధ్యతను పెంచుకుంటున్నారు. ఇన్నాళ్లూ రికార్డుల్లోనే నమోదయ్యే అంశాలన్నీ విద్యార్థులు ఇప్పుడు నేరుగా ప్రజల్లోకే వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నారు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు.

ఎస్కేయూ, జనవరి 2: ఆర్జించిన విజ్ఞానాన్ని గ్రామాల చెంతకు చేర్చడానికి ప్రభుత్వం నూతన విధానాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రాన్ని బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రారంభించిన మహాయజ్ఞంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను భాగస్వామ్యం చేస్తున్నారు. జిల్లాలోని 149 కళాశాలల్లో 5వేల మంది విద్యార్థులను 1059 గ్రూప్‌లుగా విభజించి 6823 గ్రామాల్లో సర్వే చేపట్టారు. ఇందులో ఎస్కేయూ పరిధిలో 88 కళాశాలల్లోని 3050 మంది విద్యార్థులచే 669 గ్రూప్‌లు ఏర్పాటు చేసి 90 గ్రామాలు దత్తత తీసుకుని ఓడీఎఫ్ లక్ష్యసాధనకు ఎస్కేయూ నడుం బిగించింది. దీనిలో భాగంగా ఇప్పటికే 2,500 మంది హౌస్ హోల్డ్ డేటాను సమాచారాన్ని స్వాభియాన్ ఆంధ్రప్రదేశ్ యాప్‌లో అప్‌లోడ్ చేశారు.



పెరగనున్న సామాజిక బాధ్యత

గ్రామాల్లో సామాజిక సర్వే ద్వారా సమస్యలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కలగడానికి భవిష్యత్తులో ప్రభుత్వ అధికారులైతే అటువంటి సమస్యల పట్ల ముందే అవగాహన కలిగిఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడుతాయి. అంతేగాకుండా సమాజంలో ఎలా మెలగాలి, మానవ సంబంధాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుంది. తద్వారా విద్యార్థులు తమ సొంతకాళ్లపై వారు నిలబడేందుకు ఇటువంటి సర్వేలు దోహదపడుతాయి.

మార్కుల కేటాయింపు

సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాలుపంచుకోవడానికి గాను ప్రభుత్వం విద్యార్థులకు రెండు క్రెడిట్లు లేదా 50మార్కులు కేటాయించాలని నిర్ణయించింది. ప్రభుత్వం డిగ్రీ స్థాయిలో ప్రథమ సంవత్సరం నుంచే విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్‌లుగా కేటాయించనుంది. పీజీలో ఏ సంవత్సరంలోనైనా విద్యార్థులు పాల్గొనవచ్చు. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విద్యార్థులు మరింత ఆసక్తి చూపుతున్నారు. బహిరంగ మల విసర్జన రహిత(ఓడీఎఫ్) అమలు కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి చైర్మెన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా ఎస్కే యూ రెక్టార్ ప్రొఫెసర్ హనుమంతు లజిపతిరాయ్, ఐదుగురు జిల్లా అధికారులు, ఇద్దరు ఎన్జీఓలు సభ్యులుగా ఉంటారు.

ప్రజాసమస్యలపై అవగాహన



రాష్ట్రాన్ని బహిరంగమల విసర్జన రహిత రాష్ట్రంగా రూపొందించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా నేను భాగస్వామి అయినందుకు చాలా సంతోషంగా ఉంది. బండమీదపల్లిలో సర్వే చేశాం. ప్రజలు ఎన్నో సమస్యలు వివరించారు. టాయిలెట్స్ విషయంలో 30శాతం ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి సంబంధించిన విషయాలు యాప్‌లో అప్‌లోడ్ చేశాం.

- లక్ష్మిప్రసన్న, ఎస్కేయూ

మానవ సంబంధాలు మెరుగు



సమాజంలో మానవ సంబంధాలు, ప్రజలతో ఎలా మాట్లాడాలి. కొత్తవారితో ఎలా మాట్లాడాలో సర్వే ద్వారా తెలుసుకున్నాం. హంపాపురం గ్రామంలో సర్వేలో పాల్గొన్నాం. టాయిలెట్స్ గురించి ప్రజలను అడిగితే ఇంటి స్థలాలు కావాలి. పింఛన్ రాలేదు, నీళ్ళు రావడం లేదని ఇలా పలు రకాల సమస్యలు చెబుతున్నారు.

- కళావతి, ఎస్కేయూ

గ్రామీణ ప్రజలపై అవగాహన



ఓడీఎఫ్ సర్వే ద్వారా గ్రామీణ ప్రజల గురించి జీవన విధానం గురించి అవగాహన ఏర్పడింది. అనంతపురం నగరానికి దగ్గరలో ఉన్న బండమీదపల్లిలో ప్రజలలో ఇంకా మూఢనమ్మకాలు పోలేదు. ప్రజలు రకాల సమస్యలను వివరించారు.

- నీలప్ప ఎస్కేయూ

తాగునీటి సమస్యపై ఆరా..



వేసవి కాలంలో తాగు నీటి సమస్య అధికంగా ఉంటోందని బండమీదపల్లిలో ప్రజలు వివరించారు. సీసీ రోడ్లు కొన్ని ప్రాంతంలో వేయలేదని, పంచాయితీ పన్నులు అధికంగా వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. మొత్తంగా 20శాతం గ్రామాలలో టాయిలెట్స్ లేవు. వీటిని యాప్‌లో అప్‌లోడ్ చేశాం

- సాయిశ్రీ, ఎస్కేయూ

గ్రామాల్లో అధికారులపై ఫిర్యాదులు



అధికారులకు సమస్యలపై అర్జీలిచ్చినా పట్టించుకోవడం లేదని ఉప్పరపల్లిలో ప్రజలు ఫిర్యాదు చేశారు. ఓడీఎఫ్ సర్వే ఇంటింటికీ తిరిగి సమాచారం సేకరించగా ప్రజలు వారి సమస్యలు వివరించారు. ఉప్పరపల్లి గ్రామంలో 30శాతం టాయిలెట్స్ పెండింగ్‌లో ఉన్నాయని వాటిని స్వచ్ఛయాప్‌లో అప్‌లోడ్ చేశాం.

- మణికంఠ, ఎస్కేయూ

ఓడీఎఫ్ సర్వేలో రాష్ట్రంలో రెండో స్థానం



రాష్ట్రంలో ఓడీఎఫ్ సర్వేలో యోగివేమన యూనివర్శిటీ మొదటి స్థానంలో ఉండగా ఎస్కేయూ రెండోస్థానంలో నిలిచింది. వర్శిటీ పరిధిలోని 88 కాలేజీల్లోనూ 3,047మంది విద్యార్థులను 670 గ్రూపులుగా విభజించి 91దత్తత గ్రామాల్లో సర్వే చేస్తున్నాం. ఇప్పటి వరకు 20గ్రామాలు సర్వే చేయగా 1339 మరుగుదొడ్లు లేని ఇళ్ళను గుర్తించాం. వీటిని యాప్‌లో అప్‌లోడ్ చేశాం. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది.

- ప్రొ. హనుమంతు లజిపతి రాయ్
కమిటీ కన్వీనర్, ఎస్కేయూ రెక్టార్

పుత్రోత్సాహం



సర్వజనాస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న నాగరాజు (డాక్టర్ తండ్రి)

- చిరుద్యోగి కుమారుడు నేడు డాక్టర్
- తండ్రీకొడుకులు ఒకే ఆసుపత్రిలో ఉద్యోగం

పుత్రోత్సాహము తండ్రికి
పుత్రుడు జన్మించినపుడె పుట్టదు, జనులా
పుత్రుని గనుగొని పొగడగ
పుత్రోత్సాహంబు నాడు పుట్టును సుమతీ!



తల్లిదండ్రులతో విష్ణు

సుమతీ శతకంలో దాశరథి రాసిన ఈ పద్యం అక్షరసత్యమైంది. తండ్రి మనకేమి ఇచ్చాడో అని ఆలోచించే కొడుకులు ఉన్న ఈ కాలంలో తండ్రి ఆశయాలను నెరవేర్చాడు అనంతపురానికి చెందిన విష్ణు. అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే చిరుద్యోగి కుమారుడు అదే ఆసుపత్రిలో వైద్యుడిగా స్థిరపడటంతో ఆ తండ్రి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తండ్రీకొడుకులు ఒకే ఆసుపత్రిలో పేదలకు సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

అనంతపురం వైద్యం, జనవరి 2: నగరంలోని అరవిందనగర్‌కు చెందిన పుట్టిపాడు నాగరాజు, లక్ష్మీనరసమ్మలకు ముగ్గురు కుమారులు. మొదటి కుమారుడు శివకృష్ణ, రెండో కుమారుడు విష్ణు, మూడో కుమారుడు సాయినాథ్. వీరిలో ద్వితీయ పుత్రుడు విష్ణు చిన్నతనం నుంచే చదువులో బాగా రాణించేవాడు. ఆయన తండ్రి నాగరాజు ప్రభుత్వాసుపత్రిలో నాలుగో తరగతి ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఆసుపత్రిలో వేల మంది డాక్టర్లను చూసిన ఆయన తన కొడుకును కూడా డాక్టర్ చేయించాలని సంకల్పించాడు. అందుకు తగ్గట్టుగానే కుమారుడు విష్ణు కూడా పట్టుదలతో చదివాడు. తండ్రి నమ్మకాన్ని నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్య విద్యను పూర్తి చేశాడు.

వైద్య విద్యలో రాణించి 2016లో డాక్టర్ పట్టాను పొంది అందరి మన్ననలు పొందాడు. ఒకటో తరగతి నుంచి 5 వరకు నగరంలోని పాతూరులో ఉన్న భంభం బాబా విద్యానికేతన్ పాఠశాలలో, 6నుంచి 7వ తరగతి వరకు రాఘవేంద్ర ప్రైవేట్ పాఠశాలలో, 8,9,10 వరకు ఎల్ఆర్‌జీ ప్రైవేట్ పాఠశాలలో చదివాడు. పదవ తరగతిలో 514 మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ శ్రీచైతన్య కళాశాలలో బైపీసీ 945 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. అనంతరం ఎంసెట్‌లో 2,810 ర్యాంక్‌తో బీసీ-డీ కేటగిరీ కింద అనంతపురంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలోనే వైద్యవిద్యలో ఉచితంగా సీటు పొందాడు. ప్రస్తుతం జనరల్ మెడిసిన్ స్పెషలైజేషన్ (పీజీ) చేసేందుకు సన్నద్ధమవుతున్నాడు. అ నేపథ్యంలో అనంతపురం ఆసుపత్రిలోనే జూనియర్ డాక్టర్‌గా నియమితులయ్యారు. నిజానికి విష్ణుకు ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి, విదేశాల నుంచి అవకాశాలు వచ్చినా తండ్రి మాట కోసం ఆయన పేదలకు వైద్య సేవలు అందిస్తున్నాడు. ఒకే ఆసుపత్రిలో రోగులను వీల్‌చైర్స్‌లో తీసుకొస్తే అదే రోగికి కుమారుడు వైద్యం అందించడం చాలా అరుదైన విషయమే.

పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం



వైద్యుడిగా జిల్లాలోని పేద ప్రజలకు వైద్యసేవలందించడమే మా తల్లిదండ్రుల కల. అందుకు అనుగుణంగానే నేను కూడా చిన్నప్పటి నుంచే తల్లిదండ్రుల ఆశాయాలను గుర్తించుకుని జిల్లాలోని పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలనే లక్ష్యంగా పెట్టుకున్నా.. వారి ఆశాయాలను ఏమాత్రం తీసుపోకుండా పీజీ ఎంట్రెన్స్‌లో సీటు పొంది వైద్యవిద్య స్పెషలైజేషన్ పూర్థి చేసి ప్రజలకు వైద్యసేవలందిస్తా. తండ్రి పని చేస్తున్న వైద్యకళాశాలలోనే వైద్యుడుగా చేరి సేవలందించాలని ఆశగా ఉంది.

- డాక్టర్ విష్ణు

నిరుద్యోగ భృతికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం.. నిరుద్యోగుల్లో ఆశలు రేపుతోంది. భృతి అందటంపైనే వారిలో ఎన్నో.. ఎన్నెన్నో.. సందేహాలు రేకెత్తుతున్నాయి. ఎంతిస్తారు? ఎలా ఇస్తారు? ఎలాంటి నిబంధనలు పెడతారు? వయసు పరిమితి ఎలా ఉండబోతోంది? ఇవన్నీ నిరుద్యోగుల మెదళ్లను తొలిచేస్తున్నాయి. దీంతో ఆ వర్గాల్లో అయోమయం నెలకొంది.

- కనీస విద్యార్హత ఇంటర్..
- 21 నుంచి 35 ఏళ్ల లోపు వారికే అవకాశం..
- ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నా.. స్వయం ఉపాధి రుణం పొందినా అనర్హులే..
- కుటుంబంలో ఒక్కరికే అవకాశం..
- త్వరలో అమలుకు శ్రీకారం..
- ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున భృతి..





నిరుద్యోగ భృతిపై ఎన్నెన్నో సందేహాలు!



అనంతపురం వైద్యం, జనవరి 2: ప్రభుత్వం త్వరలో నిరుద్యోగ భృతి అందజేయాలని నిర్ణయించింది. ప్రతి నెలా పింఛన్ తరహాలో అర్హులైన అభ్యర్థులకు నిరుద్యోగ భృతి అందించే దిశగా ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇదివరకే ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందించి, రాష్ట్రంలో జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణ కూడా చేపట్టింది. ఆ మేరకు కీలక మార్పులు చేసి, నిరుద్యోగ భృతి అందజేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

2014 ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ భృతి అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పథకం అమలుకు అవసరమైన మార్గదర్శకాలను సైతం రూపొందించి జిల్లాల వారీగా ఆయా యువజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అభిప్రాయాలను సేకరించింది. జిల్లాలో ఇప్పటికే ఆ ప్రక్రియ పూర్తయింది. ఇటీవల ప్రభుత్వం కూడా నిరుద్యోగ భృతికి పలు అర్హతలను వెల్లడించింది. అభ్యర్థులకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్, 21 సంవత్సరాల నుంచి 35 ఏళ్లలోపు వయసుండాలి. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలి. ప్రైవేటు, ప్రభుత్వ రంగాలు, సెమీ గవర్నమెంట్‌లో పని చేస్తున్న వారు కూడా నిరుద్యోగ భృతికి అనర్హులుగా పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు తదితర కార్పొరేషన్లు, బ్యాంకుల నుంచి స్వయం ఉపాధి యూనిట్ల కోసం రుణం పొందినా.. చదువు కొనసాగిస్తున్నా అనర్హులే. కుటుంబ సభ్యుల పేరు మీద ఐదెకరాల కన్నా ఎక్కువ భూమి ఉండరాదు. అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉండరాదు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే నిరుద్యోగ భృతి అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలా ప్రభుత్వం నిబంధనలు విధించటంతో ఆయా కార్పొరేషన్లు, పలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన అభ్యర్థులు, పేద నిరుద్యోగుల్లో ఆందోళన నెలకొంది.

48,850 మంది గుర్తింపు..

నిరుద్యోగ భృతి మార్గదర్శకాల ప్రకారం జిల్లా ఉపాధి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకున్న వారు 48,850 మంది ఉన్నారు. వీరంతా 21 ఏళ్ల నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు వారే. వీరిలో ఉద్యోగాలు చేస్తున్నవారు ఎంతమంది ఉన్నారన్న వివరాలు అధికారుల వద్ద లేవు. వీరు కాక నిరుద్యోగ భృతికి జిల్లాలో మరో 50 వేల మందికిపైగా అర్హులున్నట్లు జిల్లా యువజన సంక్షేమ శాఖాధికారులు పేర్కొంటున్నారు.

1000

నిరుద్యోగ భృతి పథకం ఈ ఏడాది నుంచి అమలయ్యే అవకాశం ఉందని సమాచారం. అర్హులైన ఒక్కో లబ్ధిదారుడికి ప్రతినెలా రూ.1000 చొప్పున నిరుద్యోగ భృతి లభించనుంది. ప్రతి నెలా పింఛన్ తరహాలోనే నిరుద్యోగ భృతి అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. లక్షల సంఖ్యలో లబ్ధిదారులుంటారని ఆ శాఖాధికారుల ద్వారా తెలిసింది.



ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి..

ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నిరుద్యోగ భృతికి అర్హులైన అభ్యర్థుల నుంచి త్వరలో ధరఖాస్తులు స్వీకరించనుంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులను గుర్తించి నిరుద్యోగ భృతి అందించనున్నారు. నిరుద్యోగ భృతిపై విస్తృత ప్రచారం చేసి, అవగాహన కల్పించేలా త్వరలో కార్యక్రమాలు చేపట్టునున్నట్లు జిల్లా యువజన సంక్షేమ శాఖాధికారులు పేర్కొన్నారు.

వివరాలు వెల్లడించాం

నిరుద్యోగ భృతికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందలేదు. ఉపాధి కల్పన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఇది వరకే జిల్లా యువజన సంక్షేమశాఖతోపాటు ప్రభుత్వానికి నివేదించాం. కొందరు అభ్యర్థులు రెన్యువల్ చేసుకోలేదు. చేసుకున్న వారిలో కూడా ఎంతమంది నిరుద్యోగులుగా ఉన్నారనే విషయం కూడా తెలీదు.

- కల్యాణి, జిల్లా ఉపాధి కల్పనాధికారి

త్వరలో అమలు చేసే అవకాశం

నిరుద్యోగ భృతి పథకాన్ని ప్రభుత్వం త్వరలోనే అమలు చేసే అవకాశం ఉంది. ఇదివరకే అభిప్రాయాలను సేకరించి, ప్రభుత్వానికి నివేదించాం. అర్హులైన అభ్యర్థులందరూ ప్రభుత్వం త్వరలో ప్రకటించే ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వమే నేరుగా ఆన్‌లైన్ ద్వారా సమాచారం తెలియజేయనుంది.

- వెంకటేశం, జిల్లా యువజన సంక్షేమ శాఖాధికారి



పొంగలి ప్రసాదం

● నైవేద్యం

ధనుర్మాసంలో పొంగలి ప్రత్యేకత అంతా ఇంతా కాదు. అందులోనూ ప్రాతఃకాలంలో దేవుడికి నైవేద్యంగా సమర్పించిన పొంగలిని భుజించడం వెనుక ఆరోగ్య రహస్యం కూడా దాగి ఉంది. చలి కాలంలో రాత్రి సమయం ఎక్కువ, పగలు తక్కువ. ధర్మ శాస్త్రం పగలు, రాత్రి వేర్వేరు భోజనాలు తినాలని నియమాన్ని విధించింది. రాత్రింబవళ్లు సమంగా ఉంటే రెండు భోజనాల మధ్య వ్యవధి దాదాపు సమానంగా ఉంటుంది. చలి కాలం (ధనుర్మాసం)లో రాత్రి భాగం ఎక్కువ కాబట్టి, ఈ వ్యవధి సమంగా ఉండదు. తెల్లవారేసరికి జఠరాగ్ని అధికమై నిద్ర లేవగానే ఆకలి వేస్తుంది. కాబట్టి ఉదయాన్నే బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి. సామాన్యులు కూడా పొంగలిని భుజించాలనే పూర్వపు రాజు ఆశయం పెరుమాళ్ల కోవెలలో పొంగలి పొంగులు వారేటట్లు చేసింది. అందుకే ఈ మాసంలో వైష్ణవాలయాల్లో తెల్లవారుఝామునే దైవారాధన పూర్తి చేసి, చక్రపొంగలి, దద్దోజనాలు, కట్టెపొంగళ్లు వండి స్వామికి నైవేద్యంగా సమర్పించి, భక్తులకు ప్రసాదంగా అందజేస్తారు.


పొంగలి

(కదిరిరూరల్, జనవరి 2)


ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ప్రదర్శనకు ఉంచిన కోడి పుంజు

ఆన్‌లైన్‌లో పందెంకోడి!

కాలంతోపాటు పందెం కోళ్లు కూడా రూటు మార్చుకుంటున్నాయి. గత సంప్రదాయాలకు భిన్నంగా టెక్నాలజీని అందిపుచ్చుకుని, ఇంటర్‌నెట్‌లో తమ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్నాయి. ఫేస్‌బుక్‌లో పందెం కోడికి ప్రత్యేక పేజీ కూడా ఉందండోయ్. గతంలో సంతలు, గ్రామాల్లో చాటుమాటుగా సాగే పందెం కోళ్ల విక్రయాలు ఇప్పుడు ఆన్‌లైన్‌కెక్కాయి. కామర్స్ వెబ్‌సైట్‌లు ఓఎల్‌ఎక్స్.ఎక్స్‌వైజెడ్, జాజ్‌స్పాట్.కామ్ వంటివి పందెం కోళ్ల విక్రయానికి వేదికలుగా మారాయి. యాజమాని తమ కోడి ఫొటో, రకం, ధర తదితర వివరాలు ఈ వెబ్‌సైట్‌లో ప్రదర్శనకు ఉంచుతున్నాడు. రకం, వయసును బట్టి కోడి ధర రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు పలుకుతోంది. కోళ్లు కావాల్సిన వారు సంప్రదించాల్సిన సెల్‌ఫోన్ నెంబర్‌ను ఉంచుతున్నారు. ఇది చాలదన్నట్లు.. ఆ కోడి గతంలో ఆడిన పందేల దృశ్యాలను వీడియో తీసి, అప్‌లోడ్ చేశారు కూడా. ఇక ఈ పందెంకోళ్లకు ఫేస్‌బుక్‌లో ప్రత్యేక పేజీని కూడా ప్రారంభించారు. 'అమరావతి పందెంకోడి' పేరుతో తెరిచిన ఫేస్‌బుక్ పేజీలో కోడి పందేలకు సంబంధించి వీడియోలు, వివరాలు వీక్షించొచ్చు. ఏటా సంక్రాంతి సమయంలో ఆన్‌లైన్‌లో పందెం కోళ్ల వ్యాపారం జోరందుకుంటుండటం విశేషం. కోడి పందేల రాయుళ్లపై ప్రతాపం చూపుతున్న పోలీసులు ఈ వ్యాపారాన్ని అడ్డుకోవడమెలాగని తలలు పట్టుకుంటున్నారు.

(కదిరిరూరల్, జనవరి 2)



ఫేస్‌బుక్‌లోని అమరావతి పందెం కోడి పేజీ

What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్


టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase

10th Biology

due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

ప్రత్యేక బస్సులో విశాఖకు మహిళా టీచర్లు

నేడు ఏడుగురికి సావిత్రీబాయిపూలే అవార్డులు

అనంతపురం అర్బన్, జనవరి 2 : జిల్లాకు చెందిన ఏడుగురు మహిళాటీచర్లు సావిత్రీబాయిపూలే జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు విశాఖకు బయలుదేరివెళ్లారు. సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక బస్సులో 40 మంది ఎస్ఓలు, సీఆర్టీలతో పాటు అవార్డులు పొందిన ఏడుగురు మహిళా టీచర్లు బయలు దేరి వెళ్లారు. వారి వెంట ఏఎంఓ జయచంద్రనాయుడు, జీసీడీఓ ఉషారాణి, అసిస్టెంట్ జీసీడీఓ కమలాక్షి, అసిస్టెంట్ ఏఎంఓలు అమర్, అరీఫ్ వెళ్లారు. బుధవారం విశాఖపట్నంలో ప్రభుత్వం తొలి మహిళాటీచర్ సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన ఏడుగురు మహిళా టీచర్లు సావిత్రీబాయిపూలే ఉత్తమ అవార్డులను మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకోనున్నారు. వీరిలో పీ జీవరత్న, విజయలక్ష్మి, శైలజ, శిరీషా, కేసీ ఝాన్సీ, విజయవాణి, కక్కమ్మ ఉన్నారు.

ఎంఐఈ, జిల్లా కోఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం కలెక్టరేట్, జనవరి 2 : ఏపీఎంఐపీ కార్యాలయంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్, మైక్రో ఇరిగేషన్ జిల్లా కోఆర్డినేటర్ పోస్టులకు (అవుట్ సోర్సింగ్) దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో సూచించారు. మైక్రో ఇరిగేషన్ పోస్టుకు అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్, జిల్లా కోఆర్డినేటర్ పోస్టుకు ఉద్యాన లేదా వ్యవసాయ సబ్జక్టులో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈనెల 9వ తేదీలోగా మైక్రో ఇంజనీర్ పోస్టుకు రోస్టర్ మేరకు బీసీ(ఏ) మహిళ, కోఆర్డినేటర్ పోస్టుకు జనరల్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సంప్రదాయాలకు పుట్టినిల్లు మన దేశం: జేసీ-2

అనంతపురం టౌన్, జనవరి 2 : ప్రస్తుత రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానంలో పోటీపడుతున్నా సంస్కృతీసంప్రదాయాలు విడవకూడనివని, మన దేశం వాటికి పుట్టినిల్లు అని జేసీ-2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కృష్ణకళామందిర్‌లో జిల్లా సాంస్కృతిక మండలి, విద్యాశాఖ, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఐదవ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమం సందర్భంగా జిల్లా జన్మభూమి సాంస్కృతిక కేంద్రం కళాప్రదర్శన నిర్వహించింది. కార్యక్రమానికి జేసీ-2 సయ్యద్ ఖాజామొహిద్దీన్‌తోపాటు డీఈఓ జనార్ధనాచార్యులు, ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం, సమాచార పౌరసంబంధాల శాఖ సహాయ సంచాలకులు జయమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ-2 మాట్లాడుతూ... సాంస్కృతిక ప్రదర్శనలు మన సంస్కృతిని ప్రతిబింబింపజేయడమేకాక మనిషిలో దాగి ఉన్న కళాప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమం సందర్భంగా 10 రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నగర ప్రజలు, కళాప్రియులు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'



రాయదుర్గంరూరల్, జనవరి 2 : పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు హరిగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో 3 నుంచి 5వ తేదీ వరకు దీక్షలు నిర్వహించి, చివరి రోజు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం, జనవరి 2 : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ రాష్ట్ర మంత్రి కాలవ శ్రీనివాసులు బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గంలో ఉంటారు. ఉదయం గ్రామదట్ల, మధ్యాహ్నం మురడి గ్రామాల్లో నిర్వహించనున్న జన్మభూమి మాఊరు కార్యక్రమాలకు హాజరుకానున్నారు.

సినిమా గైడ్

రాయదుర్గం

మధు : ఎంసీఏ
కేవీ ప్యాలెస్ : హలో
ఎస్వీ సినిమాక్స్ : 2 కంట్రీస్

కణేకల్లు

శ్రీ చిక్కణ్ణేశ్వర : ఎంసీఏ
ఉద్దేహాళ్ : తాజ్ : ఎంసీఏ

నేటి జన్మభూమి-మాఊరు

రాయదుర్గం పట్టణం : 3, 4, 5, 6 వార్డులు
రాయదుర్గం మండలం : గ్రామదట్ల, టీ వీరాపురం
గుమ్మఘట్ట : బేలోడు, భూపసముద్రం
బొమ్మనహాళ్ : కురువళ్లి, సిద్ధరాంపురం
కణేకల్లు : సొల్లాపురం, హనకనహాళ్
డీ హీరేహాళ్ : మురడి

చంద్రన్న బీమా తక్షణ సాయం పంపిణీ

కణేకల్లు, జనవరి 2 : మండలంలోని గెణిగెర గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి చంద్రన్న బీమా కింద రూ.2 లక్షల సొమ్ము అందజేసినట్లు వెలుగు సీసీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల రాజశేఖర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సొమ్మును భార్య మంజులకు మంగళవారం అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలి

కణేకల్లు, జనవరి 2 : గ్రామాల్లో మహిళలపై దాడులు, వరకట్న వేధింపులు జరిగితే ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేయాలని ఎస్‌ఐ రామారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మహిళా వలంటీర్లతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం కణేకల్లు క్రాసింగ్‌లో వాహనాలు తనిఖీ చేసి పంచసూత్రాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.

'మైనార్టీలపై ప్రభుత్వం వివక్ష'

రాయదుర్గంరూరల్, జనవరి 2 : సంక్షేమ పథకాల అమలులో తెలుగుదేశం ప్రభుత్వం మైనార్టీల పట్ల వివక్ష చూపుతోందని వైసీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి దాదాఖలందర్ ఆరోపించారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. నిరుపేద మైనార్టీలకు పక్కా గృహాలు అందించాలని ప్రభుత్వం నిర్దేశించినప్పటికీ డబ్బున్న వారికే ఇళ్లను మంజూరు చేయడం విడ్డూరమన్నారు. 26వ వార్డు కౌన్సిలర్ సర్ఫరాజ్ జన్మభూమి కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బషీర్ అహ్మద్, నబీష్ పాల్గొన్నారు.





నేత్రపల్లి జన్మభూమిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ మునెయ్య, కొంతానపల్లిలో స్కాలర్‌షిప్ పత్రాలు అందిస్తున్న తహసీల్దార్, బ్రహ్మసముద్రంలో మాట్లాడుతున్న తహసీల్దార్ వాణిశ్రీ

జన్మభూమి-మా ఊరుతో ప్రజల ముందుకు ప్రభుత్వం

రాయదుర్గం, జనవరి 2 : ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో అమలు గురించి తెలుసుకునేందుకు జన్మభూమి మా ఊరు పేరుతో ప్రజల ముందుకు వచ్చామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముదిగల్లు జ్యోతి తెలిపారు. పట్టణంలోని 1, 2, 30, 31 వార్డుల్లో జన్మభూమి మా ఊరు సభలు మంగళవారం నిర్వహించారు. సభలకు పింఛన్లు, రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకల కోసం వచ్చినవారే అధికంగా కనిపించారు. ముఖ్యంగా సభల్లో సంక్షేమ ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నామని ప్రకటించారు. ప్రధానంగా ఆయా వార్డుల్లో అమలవుతున్న పనులు, చేయనున్న అభివృద్ధి ప్రణాళికతో పాటు ప్రతిజ్ఞ చేయించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణ, వైస్ చైర్మన్ గాజుల వెంకటేశులు, కౌన్సిలర్లు బూదూరు రామలక్ష్మమ్మ, వగ్గా అరుణప్ప, బళేనాగమణి, గంగమ్మ పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్‌లో...

ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని వడ్రవన్నూరు, కొంతానపల్లిలో సర్పంచ్‌లు హనుమంతు, పద్మావతి ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. సాంఘిక సంక్షేమ వసతులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో విద్యార్థులకు వ్యాసరచన, రంగవల్లులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామసభల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో వివిధ సమస్యలపై 67 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మద్దిలేటి, ఏపీవో అప్పస్వామినాయుడు, పీఆర్‌జేఈ మునుస్వామి, వెలుగు ఏసీ నల్లప్ప, ఎంఈవో నాగమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, పశువైద్యులు శిరీష, హార్టికల్చర్ అధికారి నెట్టి కంఠయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ నందకిషోర్, నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో...

ప్రభుత్వం లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి బాటలో ముందుకెళుతూ ప్రజలకు చేరువయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చుతున్నారని ఎంపీడీవో మునెయ్య పేర్కొన్నారు. మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నేత్రపల్లిలో సర్పంచ్ గంగాధర ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాసంక్షేమ పథకాల అమలులో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇళ్లు, ఇంటి పట్టాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలెన్నో ప్రజలకు అందేవిధంగా అధికారులు కృషి చేస్తున్నారన్నారు. మారెంపల్లిలో తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్, ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, ఎంపీపీ పాలయ్య, కన్వీనర్ గిరిమల్లప్ప, సోషల్ మీడియా ఇన్‌చార్జి దేవరెడ్డిపల్లి రాజేష్, తదితరులు హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన రైతు రథం ట్రాక్టర్లను రైతు వెంకటేశులుకు ఎంపీపీ పాలయ్య అందించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో సంక్రాంతి కానుకలు, ఇళ్ల పట్టాలు, డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించే పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా గ్రామాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమావేశాల్లో అధికారులకు అందిన ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించారు.

కణేకల్లులో...

మండలంలో ఐదో విడత జన్మభూమి సభలు మంగళవారం సజావుగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మసముద్రం, బెణకల్లు గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి తహసీల్దార్ వాణిశ్రీ, ఎంపీడీవో రెహనాబేగంలు అధ్యక్షత వహించి నిర్వహించారు. బ్రహ్మసముద్రంలో జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ షేక్ పాతిమాబీ ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పథకాలు, జన్మభూమి ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. బెణకల్లులో మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ ఈఈ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం ప్రజల కోసం గత నాలుగేళ్లుగా ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు రమేష్, గురుశాంతమ్మ, టీడీపీ కన్వీనర్ లాలెప్ప, రామప్ప, ఏవో వినోద్, విద్యుత్ ఏఈ భీమలింగ, హౌసింగ్ ఏఈ వాసంతి, ఎస్‌ఐ రామారావు, పీఆర్ ఏఈ శివకృష్ణారెడ్డి, ఎంఈవో బసవరాజుగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ఊరులమ్మ దేవత జాతర

గుమ్మఘట్ట, జనవరి 2 : మండలంలోని మారెంపల్లిలో మంగళవారం గ్రామదేవత ఊరులమ్మ జాతరను గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా సాగుతోంది. అందులో భాగంగా వేకువజామునే దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి జంతుబలులిచ్చి సహపంక్తి భోజనాలు చేశారు. గ్రామం సుఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కుబడులు తీర్చుకున్నారు.



పూజలందుకుంటున్న అమ్మవారు

ఉంతకల్లు రోడ్డుకు మహర్దశ



రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తొలగిస్తున్న దృశ్యం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

బొమ్మనహాళ్, జనవరి 2 : 'ప్రముఖ క్షేత్రానికి కరువైన రోడ్డు' అన్న ఆంధ్రజ్యోతి వార్తకు అధికారులు స్పందించారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ప్రతి నెలా రెండు సార్లు ఉంతకల్లు పాండురంగ స్వామి దేవాలయానికి భక్తుల రద్దీ ఎక్కువ కాగా రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ పరిస్థితుల్లో రోడ్డు నిర్మాణానికి మంత్రి కాలవ శ్రీనివాసులు, మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రహాస్‌లు అధికారులను ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో అధికారులు రూ. 50 లక్షలతో ఉంతకల్లు రోడ్డు నిర్మాణానికి కేటాయించారు. భక్తులకు తీవ్రంగా ఇబ్బందులు కలుగుతుండటంతో మంగళవారం నుంచి రోడ్డుకిరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి రోడ్డు వెడల్పు చేసేందుకు పనులను ప్రారంభించారు. మంత్రి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

బస్సు సర్వీసు కోసం మంత్రికి విద్యార్థుల వినతి

బొమ్మనహాళ్, జనవరి 2 :మండలంలోని ఉంతకల్లులో మంగళవారం పర్యటించిన మంత్రి కాలవ శ్రీనివాసులుకు పలు వినతిపత్రాలు సమర్పించారు. బొమ్మనహాళ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బస్సు సర్వీసు కోసం కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఉరవకొండ నుంచి నెరమెట్ల, దర్గాహోన్నూరు, గోవిందవాడ, బండూరు, దేవగిరిల మీదుగా బస్సు సర్వీసు నడిపితే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు కళాశాలలో చేరేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఉంతకల్లులోని పాండురంగస్వామి దేవాలయం ఆదాయం నుంచి గ్రామాభివృద్ధి, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, మినరల్ వాటర్ యూనిట్, సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం వెచ్చించాలని భక్తులు మంత్రిని కోరారు. వడ్డెర్లను బీసీ జాబితా నుంచి ఎస్టీలలో చేర్చాలని వడ్డెర్ల సంఘం నాయకులు కోరారు. ఉంతకల్లులో వికలాంగులు, వృద్ధులందరికి పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.

సాంఘిక సంక్షేమ పథకాలపై సర్వే

రాయదుర్గంరూరల్, జనవరి 2 : కేటీఎస్ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మంగళవారం సాంఘిక సంక్షేమ పథకాలపై వడ్రవన్నూరు గ్రామంలో సర్వే నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామలింగప్ప తెలిపారు. వడ్రవన్నూరు 345, బీఎన్ హళ్లి 592, 74 ఉడేగోళంలో 733 మొత్తం 1670 మంది విద్యార్థులు ప్రీమెట్రిక్,పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందుతున్నట్లు సర్వే ద్వారా తెలిసిందన్నారు. సర్వే కార్యక్రమానికి సహకరించిన హాస్టల్ వార్డెన్లు, మహిళా సంఘాలు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సర్వే నిర్వహించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కళావతి, వైస్ ప్రిన్సిపాల్ తిరుమలేష్‌లు అభినందించారు.

అంగన్‌వాడీ టీచర్లకు సూపర్‌వైజర్లుగా అదనపు బాధ్యతలు

కణేకల్లు, జనవరి 2 : కణేకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లకు సూపర్‌వైజర్లుగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు సీడీపీవో పార్వతి తెలిపారు. గంగలాపురం గ్రామానికి అంగన్‌వాడీ టీచర్ భారతికి గరుడచేడు సెక్టార్ సూపర్‌వైజర్ బాధ్యతలు, బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ క్రిష్ణవేణికి శ్రీధరఘట్ట సెక్టార్ సూపర్‌వైజర్‌గా బాధ్యతలు ఇచ్చినట్లు సీడీపీవో తెలిపారు. సూపర్‌వైజర్ల కొరత ఉండటంతో ఉన్నతాధికారులు వీరిద్దరికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

బీఎస్‌ఎన్‌ఎల్ జీఎంగా

శివశంకర్‌రెడ్డి

అనంతపురం సప్తగిరి సర్కిల్, జనవరి 2: బీఎస్‌ఎన్‌ఎల్ అనంతపురం జిల్లా జనరల్ మేనేజర్‌గా శివశంకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఇది వరకు జీఎంగా ఉన్న వెంకటనారాయణ ఇటీవల పదవీ విరమణ పొందారు. దీంతో కడప జీఎంగా ఉన్న శివశంకర్‌రెడ్డికి అదనంగా జిల్లా బాధ్యతలు అప్పగించారు. బుధవారం ఆయన జిల్లాకు వచ్చి బాధ్యతలు చేపడతారని ఆశాఖ అధికారులు తెలిపారు.

ఫార్మాడీ అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి

అనంతపురం వైద్యం, జనవరి 2: డాక్టర్ ఆఫ్ ఫార్మసీ(ఫార్మాడీ)కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉద్యోగావకాశాలు కల్పించాలని ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలోని వివిధ కళాశాలల్లో ఫార్మాడీ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులందరూ నగరంలోని కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. వారికి ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మాడీ కోర్సు పూర్తి చేసినవారు జిల్లాలో అనేక మంది నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. ఉద్యోగావకాశాలు లేనప్పుడు కళాశాలల్లో ఆ కోర్సు ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పోరాడాల్సిన పీసీఐ(ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా)కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫార్మాడీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం అనంతపురం ఫార్మాడీ సంఘం చైర్మన్ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ.. ఆరేళ్లపాటు కోర్సు చేసినా ఉద్యోగాలు కల్పించకపోవడంతో చాలామంది పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగావకాశాలు కల్పించేవరకూ నిరసనలు చేపడతామని హెచ్చరించారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఫార్మసీ విద్యార్థులు

సినిమా గైడ్

అనంతపురం

గంగ:	ఒక్కక్షణం
గౌరీ:	జుమాంజీ
గాయత్రి:	2కంట్రీస్
గౌతమి:	ప్రాజెక్ట్ జెడ్
త్రివేణి:	టైగర్ జిందాహై
తరంగిణి:	ఒక్కక్షణం
తేజస్విణి:	జవాన్
శాంతి:	హలో
సుధ:	2కంట్రీస్
స్వప్న:	సర్పానిక్ రాయ్
ఎస్వీ సినీమ్యాక్స్:	ఎంసీఏ
నీలిమా:	రాజా ది గ్రేట్





ధర్మవరంలో సభావేదికను కలెక్టర్‌తో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల, కొత్తచెరువమ్మగుడి వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి, కలెక్టర్ వీరపాండ్యన్

11న ధర్మవరం, కొత్తచెరువులో..

సీఎం పర్యటన ఖరారు

ధర్మవరం/కొత్తచెరువు, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ఈనెల 11న పర్యటించనున్నారు. ధర్మవరం పట్టణంలోని మేడాపురం క్రాస్ ఎదురుగా చెరువు వద్ద వేదికతోపాటు హెలిప్యాడ్‌కూడా అక్కడే ఏర్పాటు చేసేలా ఖరారు చేశారు. సోమవారం కలెక్టర్ వీరపాండ్యన్, జాయింట్ కలెక్టర్ రమామణి ధర్మవరంలో పర్యటించి హైందవి కళాశాలలో హెలిప్యాడ్, యశోద స్కూల్ ఎదురుగా సభావేదిక ఎంపిక చేశారు. అయితే మంగళవారం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కలెక్టర్‌తో కలిసి ఆ సభావేదికను పరిశీలించారు. అది అంత అనువుగా లేకపోవడంతో మేడాపురం క్రాస్ ఎదురుగా చెరువువైపు రెండు కిలోమీటర్ల దూరంలో సభాస్థలాన్ని వారు పరిశీలించారు. అన్నింటికీ అనువుగా ఉంటుందని భావించి కలెక్టర్ కూడా ఆ స్థలాన్నే ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. పుట్టపర్తి రోడ్డు నుంచి సభావేదికకు రెండు కిలోమీటర్ల దూరం ఉంది. దీంతో ఆ రెండు కిలోమీటర్లు కూడా రెండు రోడ్లు ఉండేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అధికారులకు సూచించారు. తరవాత అక్కడి నుంచి కలెక్టర్ వీరపాండ్యన్ కొత్తచెరువుకు చేరుకుని ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లెరఘునాథరెడ్డితో కలిసి బుక్కపట్నంచెరువులో జలహారతి నిర్వహించేందుకు కొత్తచెరువు మరువవద్ద గల రేణుకాయల్లమ్మ గుడివద్ద ఏర్పాట్లు పరిశీలించారు. అక్కడే ఆ కార్యక్రమం నిర్వహించేలా ఖరారు చేశారు. కొత్తచెరువమ్మ గుడి వద్ద జలహారతి, సభావేదిక, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై ఇరిగేషన్, పోలీసు అధికారులతో చర్చించారు. సభాస్థలి ప్రాంతంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చెరువును ఆనుకుని ఉన్న ముళ్లపొదలను తొలగించాలన్నారు. జలహారతి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేలా కృషిచేయాలని కలెక్టర్ వీరపాండ్యన్, పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు పర్యటన షెడ్యూల్ ఖరారైనప్పటికీ పూర్తి షెడ్యూల్ రెండు రోజుల్లో వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. ధర్మవరం చెరువుతోపాటు బుక్కపట్నం చెరువుకు సంబంధించి కొత్తచెరువు రేణుకాయల్లమ్మగుడి వద్ద జలహారతి కార్యక్రమం నిర్వహించి అక్కడే సభా వేదిక వద్ద జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ముగించనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు బాలానాయక్, రామ్మోహన్, మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కమతం కాటమయ్య, వైస్‌చైర్మన్ లడ్డుబాబు, సాగునీటిసంఘం అధ్యక్షుడు శ్యామరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, కొత్తచెరువు టీడీపీ నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, మండల కన్వీనర్ దామోదర్, నాయకులు డాల్‌మిల్‌సూరి, తహసీల్దార్ వసంతకుమార్, చెరువుసంఘం అధ్యక్షుడు శంకరనారాయణ, కొండసాని సురేశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ హరినాథ్‌చౌదరి, మార్కెట్‌యార్డ్‌వైస్ చైర్మన్ రఘుపతి, ఆస్పత్రి కమిటీ చైర్మన్ వేణు, నాయకులు నిషార్, తెలుగు యువత నాయకులు కిశోర్, కిరణ్‌కుమార్, రాహుల్ చౌదరి, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల తక్షణ స్పందన

- డయల్ 100 కాల్స్‌తో బాధితులకు సత్వర ఊరట
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట
- గతనెలలో 1567 కాల్స్.. 142 కేసులు నమోదు
- ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

అనంతపురం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులకు తప్పిపోయిన పిల్లల అప్పగింత.. వృద్ధాశ్రమానికి నిస్సహాయస్థితిలో పడి ఉన్న వృద్ధుల తరలింపు.. ఈవ్‌టీజర్లు.. మట్కాబీటర్లు, పేకాట రాయుళ్ల పట్టివేత.. డయల్-100 సమాచారంతో ఇలాంటి కేసుల్లో పోలీసులు తక్షణం స్పందించారని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ తెలిపారు. తద్వారా బాధితులకు సత్వర ఊరట కలిగించారన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేశామన్నారు. ఈ మేరకు గత నెలలో డయల్-100, వాట్సప్‌నెంబర్ 9989819191కు వచ్చిన కాల్స్‌పై మంగళవారం సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. డయల్-100కు కాల్స్ వచ్చిన వెంటనే పోలీసులు స్పందిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా గత నెలలో 1567 కాల్స్ వచ్చాయన్నారు. ప్రతిరోజూ సగటున 52 కాల్స్ రాగా... ఇందులో దేహానికి హాని కలిగించినవి 300, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 378, చోరీలు 52, ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలపై20, మహిళలపై అఘాయిత్యాలకు సంబంధించి 180కాల్స్ ఉన్నాయన్నారు. వీటికి తక్షణమే స్పందించి 142కేసులు నమోదు చేశామన్నారు. ఇందులో 41రోడ్డు ప్రమాదాల కేసులు, దేహానికి హాని కలిగించినవి 3, చోరీలకు సంబంధించి 3, ఆత్మహత్యలకు సంబంధించి 5 కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలోని కదిరి, ఓడీ చెరువు, ఇటుకలపల్లి, తాడిపత్రి, కణేకల్లు, హిందూపురం రూరల్, రొళ్ల, ఎన్పీకుంట పోలీస్‌స్టేషన్ల పరిధిలో 56 మంది పేకాటరాయుళ్లను అరెస్టుచేయడంతోపాటు రూ.1.11లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతపురం, తాడిపత్రి పట్టణాల్లో వ్యభిచార కేంద్రాలపై దాడులు చేసి ఆరుగురు బాధిత మహిళలను హోంకు తరలించామన్నారు. 10మంది విటులను అరెస్ట్ చేశామన్నారు. అనంతపురం, తాడిపత్రి, ధర్మవరం పట్టణాల్లో అమ్మాయిలను వేధిస్తున్న ఎనిమిదిమంది ఈవ్‌టీజర్లను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. అలాగే వాట్సప్ సమాచారంతో అనంతపురం నగరంలోని అరవింద్ నగర్‌లో నిస్సహాయిడిగా పడిఉన్న ముద్దిరెడ్డిపల్లికి చెందిన క్రిష్టప్ప అనే వృద్ధుడిని వృద్ధాశ్రమంలో చేర్పామన్నారు. అనంతపురం గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న ముదిగుబ్బ మండలం గాండ్లవారిపల్లికి చెందిన సంజన్,సుమంత్ అనే ఇద్దరు పదేళ్ల పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. హిందూపురం, ఉరవకొండ, తాడిపత్రి, కదిరి పోలీస్‌స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించి 14మంది మట్కాబీటర్లను అరెస్ట్‌చేయడంతోపాటు రూ.1.46లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో డయల్-100తో పాటు వాట్సప్ నెంబర్ 9989819191ను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎక్కడ ఏం జరిగినా..సమాచారం ఇస్తే తక్షణమే స్పందించి ఆ మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహసంబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగాభ్యాసాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహసంబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటి సారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వేస్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

» జన్మభూమి-మాఊరులో

మంత్రి పరిటాల సునీత

రామగిరి/చెన్నేకొత్తపల్లి, జనవరి 2: పాలనాదక్షత, రాజకీయ అనుభవం, అకుంఠితదీక్షతో రాష్ట్రాన్ని అభివృద్ధివైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం గంతిమర్రి, చెన్నేకొత్తపల్లి మండలం బసినేపల్లిలో మంగళవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆమెకు ఘనస్వాగతం లభించింది. బసినేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బడిపిల్లలతో కలిసి కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. ఆ గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికీ లబ్ధి కలుగుతోందన్నారు. ముఖ్యంగా హంద్రీనీవా ద్వారా నీటిని తెప్పించి జిల్లాలోని చాలా చెరువులను నింపిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. రైతు రుణమాఫీ, ఇతర ప్రభుత్వసంక్షేమ ఫలాల గురించి కుటుంబ సభ్యులతో చర్చించాలని సూచించారు. కొత్తగా గృహాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని, త్వరలో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ రూ.4 వేలు అందిస్తామని ఆమె తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వివాహాలకు పెళ్లికానుకలు అందిస్తున్నామన్నారు. చంద్రన్నబీమా ద్వారా ఎన్నో కుటుంబాలకు అండగా నిలుస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

స్వచ్ఛభారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పకుండా నిర్మించుకోవాలని సూచించారు. గ్రామాల్లో సీసీ.రోడ్లు, నూతన భవనాలు నిర్మించి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. గతంలో తెగిన చెరువుకట్టలను పరిటాల రవీంద్ర పునర్నిర్మిస్తే సీఎం చంద్రబాబు దయవల్ల హంద్రీనీవా నీటితో చెరువులు నింపుకోగలిగామన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ ఫలాలు పొందిన లబ్ధిదారులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. ప్రజలకు తెలిసేలా వారు పొందిన లబ్ధి గురించి తెలిసేలా చేశారు. రైతురథం కింద ట్రాక్టర్లు పొందిన వారు, బీసీ సబ్సిడీ రుణాలు పొందిన వారు, సాధికారమిత్రలు, పింఛన్‌దారులు, గృహనిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడించారు. జడ్పీ మాజీ చైర్మన్ చమన్‌సాబ్ మాట్లాడుతూ..రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ రెండవస్థానంలో నిలిపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. చివరగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంత్రి సునీత చేతులమీదుగా సామూహిక సీమంతాలు జరిపించారు. ఈ సందర్భంగా గర్భిణీలను ఆమె ఆశీర్వదించారు. అనంతరం చంద్రన్న కానుకలు, స్కాలర్‌షిప్‌లతో పాటు ముగ్గులపోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ, వెలుగు, డ్వామా పీడీలు వెంకటేశ్వర్లు, రామారావు, జ్యోతిబసు, వెటర్నరీ జేడీ సన్యాసిరావు, ఆర్డీఓ బాలానాయక్, టీడీపీ సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ దండు ఓబులేశు, ఎంపీపీలు అంకే అమరేంద్ర, పరంధామ యాదవ్, మాజీ జడ్పీటీసీ రామ్మూర్తినాయుడు, మాజీ ఎంపీపీ రంగయ్య, సర్పంచ్‌లు నాగరాజు, శ్రీనివాసులు, ముత్యాలు, ఇటిక నల్లప్ప, చిన్న నరసింహులు, ఎంపీడీఓలు పూలనరసింహులు, రామాంజనేయులు, తహసీల్దార్లు నాగరాజు, ఆదినారాయణ, ఏఓలు ఆదినారాయణ, ఉదయకుమార్, హౌసింగ్ డీఈ మహబూబ్‌బాషా, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, యజ్జే శంకర్, విజయ్, బాబులాల్, గురుప్రసాద్, డిష్ రామాంజనేయులు, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

అందరినీ ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

జన్మభూమిలో మంత్రి కాలవ



ఫైబర్ నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

డీ హీరేహాళ్, జనవరి 2: ప్రజల కష్టాలు తెలుసుకుని అందరినీ ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని పులకుర్తి, ఓబుళాపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకుని వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. గతంలో 'ప్రజల వద్దకు పాలన' ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యామని, ప్రస్తుతం 5వ విడత జన్మభూమి కార్యక్రమం ప్రారంభించామన్నారు. రాష్ట్ర ప్రజల మేలు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఓబుళాపురంలో కన్నడ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. జడ్పీ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని.. వారిని గట్టెక్కించేందుకే జన్మభూమి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ కుప్రా, ఎంపీడీవో శివయ్య, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ హరికృష్ణానాయక్, ఇరిగేషన్ ఏఈ చెన్నారెడ్డి, పీఆర్‌జేఈ ఫజులుల్లా, సర్వేయర్ మస్తానయ్య, వైద్యులు రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, వెలుగు ఏపీఎం జయచంద్రారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, జిల్లా కార్యదర్శి నాగళ్లి రాజు, ఎంపీపీ పాల్తూరి పుష్పావతి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు, కాదలూరు మోహన్‌రెడ్డి, జాజురకల్లు గోవిందరెడ్డి, కల్యంసర్పంచ్ తిప్పేస్వామి, నాగభూషణ, దేవా, మల్లి, ఓబుళాపురం చిదానంద స్వామి, బసవరాజు, రాజు, తదితర టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో..

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారని మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లులో మంగళవారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.50 లక్షల ఇళ్లు నిర్మించడంతో పాటు ప్రతి ఇంటికీ పింఛన్లు, మరుగుదొడ్లు, నిరుద్యోగ భృతి, డ్వాక్రా మహిళలకు రూ. పది వేల ఆదాయం కల్పించే దిశగా సీఎం కృషి చేస్తున్నారన్నారు. జడ్పీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ బొమ్మనహాళ్, కణేకల్లు రైతులను దృష్టిలో ఉంచుకుని పది టీఎంసీలతో రిజర్వాయర్ నిర్మించేందుకు ముఖ్యమంత్రిని మంత్రి కాలవ ఒప్పించారన్నారు. అనంతరం బొమ్మనహాళ్‌లో ఫైబర్ ఆప్టికల్ కేబుల్‌ను రిమోట్ ద్వారా ప్రారంభించారు. అలాగే రూ. 50 లక్షల నిధులతో చేపట్టిన రహదారి పనులు, రూ. 10 లక్షలతో కురుబకులస్థుల కమ్యూనిటీ భవనం పనులు, రూ. 50 లక్షలతో పాండురంగస్వామి దేవాలయ వసతి గృహాలు, వంటగదుల పనులను మంత్రి, జడ్పీ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షుడు చంద్రహాస్, ఆర్డీవో రామకృష్ణారెడ్డి, హౌసింగ్ పీడీ సెల్వరాజ్, ఏడీఈ బలసింహారావు, డీఈలు శ్రీనివాసులు డీఎస్పీ వెంకటరమణ, సీఐ చలపతిరావు, నోడల్ అధికారి సనావుల్లా పాల్గొన్నారు.





ఆర్డీటీ ఆసుపత్రిలో స్పెయిన్ బృందం పర్యటన

ముదిగుబ్బ(బత్తలపల్లి),జనవరి2: మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డీటీ వైద్యశాలను మంగళవారం స్పెయిన్ దేశస్థులు సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు వైద్యసేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నారు. పలు వార్డులకు వెళ్లి రోగులను పరామర్శించి అక్కడి చికిత్సల గురించి తెలుసుకున్నారు. అన్ని వార్డులను పరిశీలించారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

» ఎమ్మెల్యే గోనుగుంట్ల

» ప్రారంభమైన 'జన్మభూమి-మాఊరు'

ధర్మవరం, జనవరి2: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమఫలాలు అందిస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని 1వ వార్డు గూడ్‌షెడ్ కొట్టాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ రాళ్లపల్లిభావమ్మ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేతో పాటు స్పెషలాఫీసర్ వెంకటేశం, ఆర్డీఓ బాలా నాయక్, మున్సిపల్, మార్కెట్‌యార్డ్‌చైర్మన్‌లు బీరే గోపాలక్రిష్ణ, కమతంకాటమయ్య, వైస్ చైర్మన్ లడ్డుబాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోనుగుంట్ల మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఒక్కరు పాయి ఖర్చుకాకుండా సంక్షేమ ఫలాలు నేరగా ఇంటికే అందిస్తున్నామన్నారు. గడచిన 30ఏళ్లగా గూడ్‌షెడ్ కొట్టాలకు రహదారి కూడా లేదని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ఈ కాలనీకి మూడు రహదారులు ఏర్పాటుచేశామని, ఒక రహదారికి త్వరలో తారు రోడ్డు ఏర్పాటుచేస్తున్నామన్నారు. కాలనీలో ఎంతో మంది ఇళ్లు నిర్మించుకున్న పట్టాలు కూడా లేకపోవడంతో ఇంటి పట్టాలు కూడా అందజేయడం జరిగిందన్నారు. 50శాతం సీసీరోడ్లు పూర్తీఅయ్యాయన్నారు. మిగిలిన వాటికి కూడా త్వరలోసీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. నియోజకవర్గానికి రాష్ట్రంలోని ఎక్కడాలేని విధంగా 25వేల గృహాలు మంజూరుకావడం హర్షదాయకమన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. కాగా ఒకటో వార్డులో కౌన్సిలర్ రాళ్లపల్లి బావమ్మను ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ యుగంధర్, మున్సిపల్ కమిషనర్ గుర్రంరవి, తహసీల్దార్ మహబూబ్‌బాషా, సీడీపీఓ పద్మావతి, శ్యామరావు, కౌన్సిలర్‌లు ఉడుములరాము, నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, రాళ్లపల్లిబాబు, రాళ్లపల్లి షరీఫ్, ముల్లాషెక్షావలి, తాడిమర్రి రామ్మోహన్‌రెడ్డి, చల్లా బాలక్రిష్ణ, వరిమడుగు చెన్నారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఆజాద్, చంద్రమౌళి, మిద్దెఆదెప్ప, చల్లాహరి, పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్ బాండ్ల పంపిణీ



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల

ధర్మవరంరూరల్: గ్రామీణ ప్రాంతాల సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ మేకల రామాంజినేయలు పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మొదటి రోజు మండలంలోని సుబ్బారావుపేట, తుమ్మల పంచాయతీలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను, సంఘాల్లో ఉన్న మహిళలకు వారి పిల్లల చదువునిమిత్తం చంద్రన్న స్కాలర్‌షిప్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విశ్వనాథ్, తహసీల్దార్ మహబూబ్‌భాషా, ఎంపీడీఓ వెంకటరాము, ఇరిగేషన్ జేఈ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో, హౌసింగ్ ఏఈలు, హనుమప్ప, ఏఓ యల్లప్ప, ఎంఈఓ నూర్‌అహ్మద్, వెలుగు ఏపీఎం శ్రీరాములు, ఉపాధిహామీ ఏపీఓ శ్రీదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూజాత, ప్రాథమిక ఆరోగ్య వైద్యుడు చెన్నారెడ్డి, వెటర్నీటీ డాక్టర్, గ్రామ వీఆర్‌ఓ వెంకటేశ్, జన్మభూమికమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండగట్టుపల్లి, మల్లేపల్లి, తప్పెటవారిపల్లి గ్రామాలలో అధికారులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు, ఏఓ మల్లేశ్ కుమార్, ఎంఈఓ సుధాకర్ నాయక్, ఎస్‌ఐ గోపి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాడిమర్రి: ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మండల ప్రత్యేకాధికారి, హార్టికల్చర్ ఏడీ సత్యనారాయణ తెలిపారు. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మండలంలోని రామాపురం, కునుకుంట్ల గ్రామాలలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్, ఏఓ కాత్యాయని, వెలుగు ఏపీఎం ఓబిలేశు, పశువైద్యాధికారి శ్రీనివాసులు, ఆయా సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: జన్మభూమి-మాఊరు కార్యక్రమం మండలంలోని గరిశలపల్లి, దంపెట్ల గ్రామపంచాయతీల్లో మంగళవారం జరిగింది. ప్రతిజ్ఞ చేయించి ప్రగతి నివేదికలను వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేశ్‌బాబు, ఎంపీడీఓ ప్రభాకర్‌గౌడ్, ఎంఈఓ చాముండేశ్వరి, ఏఓ పెన్నయ్య, ఎస్‌ఐ హారున్‌బాషా, జన్మభూమి కమిటీ సభ్యులు సుధా నాగార్జున, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.









ఎమ్మెల్యే గోనుగుంట్లకు సన్మానం - సుబ్బారావుపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి - ముదిగుబ్బలో మాట్లాడుతున్న ఎంపీడీఓ - తాడిమర్రిలో...

'జన్మభూమికి రాకపోతే పింఛన్లు పంపిణీ చేయరా?'

ధర్మవరంఅర్బన్,జనవరి2: జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ప్రజలు పాల్గొనాలని పించన్‌లను పంపిణీ చేయలేదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో ప్రవేశపెట్టిన పథకాల్లో చిత్తశుద్ధీఏదీ అంటూ ప్రశ్నించారు. ఐదవ విడత జన్మభూమిలో ప్రజలు విన్నవించిన సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించని అధికారులను, పాలకులను జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో నిలదీయాలని ప్రజలకు సూచించారు. గతంలో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లకు స్వచ్ఛత పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కొక్క వాటికి రూ.5వేలు వసూలు చేస్తూ ఉపాధిహామీక్షేత్రసాయకులు, ఆ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 74 చెరువులున్నాయి. ఇందులోధర్మవరం చెరువు నింపడంతో సమస్య తీరినట్టు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

పాముకాటుకు గురైన రైతు

ముదిగుబ్బ(బత్తలపల్లి),జనవరి2: మండలంలోని అప్రాచెరువు గ్రామంలో కాటమయ్య అనే రైతు పాముకాటుకు గురయ్యాడు. సోమవారం రాత్రి తన పొలంలోకి వెళ్లిన కాటమయ్యను పాము కాటేసినట్టు బంధువులు తెలిపారు. వెంటనే అతన్ని బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కాటమయ్య ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలుస్తోంది.

పౌష్టికాహార ప్రదర్శన



పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న కన్వీనర్లు

ముదిగుబ్బ,జనవరి2: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మల్లేపల్లిలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో రకరకాల పోషక వంటకాలు ఉంచడంతో అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పరిశీలించారు. పిల్లలకు ప్రతిరోజూ ఇలాంటి పౌష్టికాహారం అందించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు, ఏఓ మల్లేశ్‌కుమార్, కన్వీనర్లు నారాయణస్వామి, దేవేంద్రరెడ్డి, సర్పంచ్ లక్ష్మీబాయి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

ధర్మవరంఅర్బన్, జనవరి2: పట్టణంలోని రాజేంద్రనగర్‌కు చెందిన టైలర్ కైలాస్ (41) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. దీంతో ఆ వార్డు ఇన్‌చార్జ్ చింతా పురుషోత్తం, జన్మభూమి కమిటి సభ్యులు దేవరకొండ పురుషోత్తం, బీమా మిత్ర పార్వతమ్మలు మృతుడి భార్య నాగలక్ష్మికి రూ.5 వేలు తక్షణసాయం అందజేశారు.

ఎన్‌ఎంసీ బిల్లుతో వైద్యరంగం నిర్వీర్యం

ధర్మవరంఅర్బన్, జనవరి2: వైద్యరంగాన్ని పూర్తీగా నిర్వీర్యం చేయడానికే నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్‌ఎంసీ) పాలకవర్గ బిల్లును ప్రవేశపెడుతున్నట్టు కేంద్ర కౌన్సిల్ సభ్యులు ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర సభ్యులు నరసింహులు, సుబ్బరాయుడు విమర్శించారు. మంగళవారం వారు మధు కంటి వైద్యశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి బ్లాక్‌డే కరపత్రాలతో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ... దేశంలో మొత్తం 7 లక్షల మంది వైద్యులచే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులుగా 135 మందిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ అసోసియేషన్‌లో అందరూ వైద్యులే ఉంటారన్నారు. ప్రస్తుతం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ జాతీయ వైద్య కమిషన్ బిల్లులో పార్టీలకు చెందిన 25 మంది సభ్యులను ఐదు రాష్ట్రాలకు చెందిన వారినే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మెడికల్ కౌన్సిల్‌ను రద్దు చేయకుండా యథావిధిగా కొనసాగించాలని వారు కోరారు. అనంతరం ఎంపీ నిమ్మల కిష్టప్పకు వినతిపత్రం సమర్పించారు.



కరపత్రాలను విడుదల దృశ్యం

ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోండి

ధర్మవరంఅర్బన్, జనవరి2: పట్టణంలో ముందస్తుగా నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రవేటు, కార్పోరేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆర్డీఓ కార్యాలయ ఏఓసరస్వతికి వినతి పత్రం అందించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్థానిక విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు, మామూళ్లమత్తులో మునిగితేలుతున్నారని, కావున కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలోఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నిరంజన్, దాము, వెంకటేశ్ నాయక్, చిన్ని, దుర్గ, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.



వినతి పత్రం అందిస్తున్న నాయకులు

గుంతకల్లు

నియోజకవర్గం

గుంతకల్లు - గుత్తి - పామిడి



ఘనంగా పెద్దమ్మతల్లి దేవర

గుత్తిరూరల్, జనవరి02: మండలంలోని కొత్తపేట, పాతూరులో మంగళవారం పెద్దమ్మతల్లి దేవరను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్, సీనియర్ నాయకుడు హరినాథ్‌గౌడ్, కేసీ హరి, వైసీపీ గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకటరామిరెడ్డి ప్రత్యేక పూజలుచేశారు.

సంక్షిప్తం

5న టెంకాయల వేలం

గుత్తిరూరల్, జనవరి02: మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసి బొలికొండ రంగనాథస్వామి ఆలయంలో ఈ నెల 5వ తేదీన టెంకాయల అమ్మకపు హక్కు విక్రయానికిగానూ వేలంపాటను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, ఆలయ ఈఓ నాగేంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి బొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు 9 రోజుల పాటు జరుగునున్న సందర్భంగా టెంకాయలను అమ్మే హక్కుకు వేలాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఫిబ్రవరి 03వ తేదీ నుంచి ఏడాది పాటు టెంకాయలను విక్రయించుకోవడానికి వేలం పాట నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ వేలం పాటను 2 గంటలకు నిర్వహిస్తామని, రూ. 5 వేలు డిపాజిట్ చెల్లించి పాటదారులు పాల్గొనవచ్చునన్నారు.

పాడి పశువుల పట్ల అశ్రద్ధ వద్దు

గుంతకల్లురూరల్, జనవరి 02: మండల పరిధిలోని కసాపురం గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యుడు దీపక్ మాట్లాడుతూ పాడి ఆవులు, గేదెల పట్ల అశ్రద్ధ చూపరాదన్నారు. పశువుల పోషణకు కావాల్సిన దాణాను అందజేయాలన్నారు. లేకపోతే పాల ఉత్పత్తి తగ్గి నష్టాలు వస్తాయన్నారు. చూడి ఆవులకు వైద్యం చేయించాలన్నారు. దేశీయ పశువులను కాపాడుకోవాలన్నారు. అనంతరం పశుల నట్టల నివారణకు మందులను వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

గుంతకల్లుటౌన్, జనవరి2: స్థానిక పీఅండ్‌టీ కాలనీలో వెలసిన శ్రీ రుక్మిణీపాండురంగస్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. నూతన సంవత్సరం తొలి పౌర్ణమిని పురస్కరించుకుని సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనిస్తాం

గుంతకల్లుటౌన్, జనవరి 2: జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు చేయూతనందిస్తామని రాజ్ పౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ గోపాల్ నాయుడు, కే శ్రీనివాసులు పేర్కొన్నారు. యూఎస్‌ఏ డల్లాస్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయ దంపతులు కేశవరెడ్డి, భారతి దంపతుల కుమారుడి జ్ఞాపకార్థం మంగళవారం ఆ పౌండేషన్ రిజిస్టర్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో చదువుకోని విద్యార్థులకు చదువుకునేందుకు చేయుతనందిస్తామన్నారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌పౌండేషన్ ఉపాధ్యక్షుడు కే రామకృష్ణనాయుడు, సహాయ కార్యదర్శినాగార్జున ప్రసాద్, కోశాధికారి రాంపుల్లయ్య, సభ్యులు చెన్నకేశవులు, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల పాట్లు పట్టవా..?

» వంతెన లేని తిమ్మనచర్ల రైల్వేస్టేషన్ » ప్లాట్‌ఫాంకు చేరాలంటే పట్టాలపై వెళ్లాల్సిందే » దాటే సమయంలో పలువురికి గాయాలు



ప్లాట్‌ఫాం నుంచి దిగడానికి అవస్థలు పడుతున్న ప్రయాణికులు

గుంతకల్లుటౌన్, జనవరి 02: స్థానిక తిమ్మనచర్ల రైల్వేస్టేషన్‌లో బ్రిడ్జి లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాంలోకి వెళ్లాలంటే ప్రయాణికులు నానా అవస్థలుపడాల్సి వస్తోంది. వంతెన నిర్మించడంలో రైల్వే అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ స్టేషన్ నుంచి ప్రతి రోజు హుబ్లీ-తిరుపతి, గుంటూరు-యశ్వంతపూర్, బళ్లారి-హిందూపుర్ ప్యాసింజరు రైళ్లు వెళుతుంటాయి. ఈ స్టేషన్ నుంచి వందలాది మంది ప్రయాణిస్తుంటారు. పట్టణంలోని రాజేంద్రనగర్, పాత గుంతకల్లు, 60 అడుగుల రోడ్డు, తదితర కాలనీవాసులు గుంతకల్లు రైల్వే జంక్షన్‌కు వెళ్లాలంటే 3 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుంది. దీంతో సమీపంలోని తిమ్మనచర్ల రైల్వే స్టేషన్‌కు వెళ్లి ప్రయాణం చేస్తున్నారు. ప్లాట్‌ఫాంపైకి చేరుకోవడానికి, బయటకు రావడానికి వంతెనలు లేకపోవడంతో నానాఅవస్థలు పడుతూ పట్టాలు దాటుకుంటూ వెళుతున్నారు. ప్లాట్‌ఫాం ఎత్తుగా ఉండటంతో ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు వృద్ధులు, మహిళలు కిందపడి గాయపడుతున్నారు. స్టేషన్‌లో గూడ్స్ రైలు నిలబడితే ప్రయాణికులు గుడ్స్ కింద నుంచి వెళుతున్నారు. ఒకవేళ రైలు కదిలితే ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందేనని ప్రయాణికులు వాపోతున్నారు. రైల్వేస్టేషన్‌లో బెంచీలు, తాగునీరు, రేకుల షెడ్డు లేక పోవడంతో వర్షం వచ్చినపుడు, ఎండలో నిల్చుని ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ప్లాట్‌ఫాంలో గూడ్స్ రైలు నిలబడితే రైల్వే స్టేషన్ సమీపంలో చుట్టుపక్కల పొలాలకు వెళ్లడానికి కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైల్వే స్టేషన్‌లో వంతెన నిర్మించాలని పలువురు పలుమార్లు ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే అధికారులు వంతెననూ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కిందపడి గాయపడుతున్నాం.. కే క్రిష్ణాజీరావు, ప్రయాణికుడు



తిమ్మనచర్ల రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణం చేయాలంటే ఎత్తుగా ఉన్న ప్లాట్‌ఫారం ఎక్కలేక కిందపడుతున్నాం. మాలాంటి వృద్ధులు పట్టాలు దాటుతూ ప్లాట్‌ఫాంలో పోవాలంటే నరకమే. రైల్వే అధికారులు వంతెన నిర్మించి మా కష్టాలు తీర్చాలి.

స్టేషన్‌లో సౌకర్యాలు కల్పించాలి.. రాజు, ఐటీఐ విద్యార్థి



తిమ్మనచర్ల రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు తాగునీరు, బెంచీలు, రేకులషెడ్ ఏర్పాటు చేయాలి. రైలు ఆలస్యం అయినప్పుడు స్టేషన్‌లో నీళ్లు తాగేందుకు ఇబ్బందులు పడుతున్నాం. స్టేషన్ బయటకు వెళ్లి నీళ్లు తెచ్చుకునే లోపు రైలు వెళ్లిపోతోంది.

పడకేసిన పారిశుధ్యం

» ఒకటో ప్లాట్‌ఫాంకు నీటి సరఫరా నిలిపివేత » కంపుకొడుతున్న పట్టించుకోని వైనం » ప్రయాణికులకు ఇక్కట్లు



అపరిశుభ్రంగా ఉన్న యాప్రాన్ ట్రాక్



నీటి సరఫరాలేని పైప్‌లైన్



కొళాయిల వద్ద అపరిశుభ్రత

గుంతకల్లు, జనవరి 02: స్థానిక రైల్వే జంక్షన్‌లోని 1వ నెంబరు ప్లాట్‌ఫాంకు నీటి సరఫరా నిలిపివేయడంతో ప్రయాణికులు అవస్థలెదుర్కొంటున్నారు. తాగునీటికి కాకుండా రైళ్లల్లో పారిశుధ్య పనులకు, ట్రాక్ యాప్రాన్‌పైనున్న అశౌచాలను తొలగించడానికి అవసరమైన నీటి కోసం ప్రత్యేక పైప్‌లైన్‌ను నిర్మించారు. రూ. 1.70 కోట్లతో చేపట్టిన యాప్రాన్ నిర్మాణంలో భాగంగా ఈ పైప్‌లైన్‌ను వేశారు. కానీ దీనికి దాదాపు నెల రోజుల నుంచి నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో 1వ నెంబరు ప్లాట్‌ఫారంపై నిలిచే రైళ్లలో పరిశుభ్రతా పరిరక్షణా కార్యక్రమం పడకేసింది. ప్లాట్‌ఫాం కిందనున్న ట్రాక్‌పై రైలు బోగీల నుంచి వెలువడే అశౌచాలను శుభ్రంచేసే నిమిత్తం రూ. 1.70 కోట్లను వెచ్చించి సిమెంటు యాప్రాన్‌ను నిర్మించారు. కానీ నీటి సరఫరా లేనికారణంగా కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ నిర్మాణం ఎందుకూ పనికిరాకుండాపోతోంది. పరిశుభ్రత లోపించిన కారణంగా 1వ నెంబరు ప్లాట్‌ఫాంలో వేచి ఉండే ప్రయాణికులకు అవస్థలు తప్పడంలేదు. ఈ ప్లాట్‌ఫాంపై నిలిచే రైళ్ల బోగీలలోని టాయిలెట్లను శుభ్రం చేయకపోవడంతో ప్రయాణికులు దుర్వాసనను ఎదుర్కొంటూ ప్రయాణించాల్సి వస్తోంది. నీటి సరఫరా లేని కారణంగా బోగీలలోని టాయిలెట్లపైనున్న ట్యాంకులను నింపే పరిస్థితిలేకుండా పోయింది. ఇదిలా ఉండగా, 1-2 ప్లాట్‌ఫాంల మధ్య ఏర్పాటుచేసిన తాగునీటి కొళాయిల వద్ద అపరిశుభ్రత నెలకొని ఉంది. తాగునీటి తొట్లను సరిగా శుభ్రంచేయడంలేదంటూ ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యలను తొలగించడానికి రైల్వే అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు,జనవరి2: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ బుధవారం గుంతకల్లులో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు క్యాంపు కార్యాలయంలో 5కే రన్‌పై వివిధ శాఖల అధికారులతో సమావేశమవుతారు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 5, మిరప రూ. 30, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 20, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 40, ఉల్లిగడ్డ రూ. 50

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి	:	ఎంసీఏ
చైతన్య	:	2 కంట్రీస్
కేపీఎస్	:	హలో

గుత్తి

అమృత్	:	హలో
కేపీఎస్	:	2కంట్రీస్

పామిడి

మంజు	:	ఎంసీఏ
హనుమాన్	:	2కంట్రీస్

బర్ధన్‌కు నివాళులు



బర్ధన్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

గుంతకల్లుటౌన్, జనవరి 02 : స్థానిక బీటీ పక్కీరప్ప కాలనీలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ రెండో వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బీ గోవిందు ఏబీ బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యత నిర్వహించిన ఘనత బర్ధన్‌కే దక్కిందన్నారు. ప్రజాసమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. అనంతరం 1వ వార్డుకు చెందిన 50 మంది సీపీఐలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ర మాదేవి, సీపీఐ పట్టణ కార్యదర్శి బీ వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, నాయకులు ఎస్ఎండీ గౌస్, దేవేంద్ర, మక్బుల్ బాష, చల్లానాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నామనాంకపల్లిలో జాతర

పెద్దపప్పూరు, జనవరి 2 : మండలంలోని నామనాంకపల్లిలో మంగళవారం పెద్దమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పెద్దమ్మతల్లికి పూజలు చేశారు.

అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని ఎన్ఎంయూ ధర్నా

గుత్తి, జనవరి 2: అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాత్రి స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిసెంబరు 19వ తేదీన గుత్తి నుంచి కండ్లగూడూరుకు వెళ్లే బస్సు గుత్తి అనంతపురం రోడ్డులో బ్రేక్ ఫెయిలై ప్రమాదం జరిగిందని, ఎవరూ గాయపడకపోయినా డ్రైవరును బాధ్యున్ని చేస్తూ యాజమాన్యం సస్పెండ్ చేయడం దారుణమన్నారు. తక్షణమే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకులు పాల్గొన్నారు

సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

» జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

గుంతకల్లు, జనవరి 02 : రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి పేద ప్రజలకు సంతృప్తికరంగా మేలు చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడు పేర్కొన్నారు. మంగళవారం ప్రారంభమైన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా గుంతకల్లు మండలంలోని దోసలుడికి, గుత్తి మండలంలోని రజాపురం గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమర్థవంతంగా పరిపాలించదగ్గ నాయకుడు కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. ఆయన నేతృత్వంలో ఏర్పడిన అభివృద్ధి బాటలో వైసీపీ నాయకుడు జగన్ వెనుక నుంచి గావుకేకలు వేస్తున్నాడని, అతడు వెనకే ఉండిపోతాడని ఎద్దేవాచేశారు. పట్టిసీమ ప్రాజెక్టును జగన్ గుడ్డిగా విమర్శించాడని, అది పూర్తయ్యాక కృష్ణా జలాలు డెల్టా కంటే ముందుగా రాయలసీమకు వస్తున్నాయని, అది పట్టిసీమ ప్రాజెక్టు ఫలితమేనన్నారు. గతంలో దోసలుడికి గ్రామంలో బోర్లు వేస్తే నీరు పడేదికాదని, హంద్రీనీవా వల్ల బోర్లలో పుష్కలంగా నీరు వస్తోందని, ఈ గ్రామంలో బోర్ల కింద కూడా పంటలు పెట్టే పరిస్థితి వచ్చిందంటే అందుకు చంద్రబాబే కారణమన్నారు. ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించి అందరికీ సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పథకాలను రూ పొందించారని, వాటిని దుర్వినియోగం చేయకుండా ఉపయోగించుకోవడం ప్రజల చేతుల్లో ఉందన్నారు. అనర్హులకు మినహా అర్హులందరికీ అన్ని పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. కాగా దోసలుడికి గ్రామంలో నాగమ్మ అనే మ హిళ తాను దరఖాస్తుచేసుకున్నా వ్యక్తిగత మ రుగుదొడ్డిని మంజూరుచేయలేదని ఆరోపించిం ది. దీంతో సంబంధిత అధికారులను, సర్పంచు ను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వం డబ్బిస్తుం టే లబ్ధిదారుల పేర్లను రికార్డుచేయడానికి మీ కేం బాధ.. అంటూ మందలించారు.

గుంతకల్లుటౌన్: ప్రభుత్వం చేపట్టిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ కే అపర్ణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సకాలంలో పరిష్కరిస్తామన్నారు. ఈ సభను పురస్కరించుకుని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చంద్రన్న సంక్రాతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, కౌన్సిలర్లు గుణశేఖర్, లక్ష్మీనారాయణ, యాస్మిన్, దే వి, మున్సిపల్ కమిషనర్ వై సత్యనారాయణ, మున్సిపల్ ఇంజనీర్ ఈశ్వరయ్య, టౌన్‌ప్లానింగ్ అధికారి శివన్నారాయణ, శ్రీశంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ నా యుడు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు కళ్యాణ్, సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


దోసలుడికి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్

గుంతకల్లురూరల్: మండల పరిధిలోని కసాపురం, దోసలుడికి గ్రామాలలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. దోసలుడికి గ్రామంలో సర్పంచు చంద్రశేఖరగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లను పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామన్నారు. కసాపురం గ్రామంలో సర్పంచు తిక్కస్వామి అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి హాజరై ప్రసంగించారు. గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయల రామయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ జీ వెంకటేశ్ తహసీల్దారు హరిప్రసాద్, మండల ఉపాధ్యక్షురాల వైదేహి, ఎంపీడీఓ శంకర్, మండల వైద్యాధికారి రోహిత్, ఏఓ రామక్రిష్ణ, ఏఈ లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు ఆటో ఖాజా, టీ మస్తానప్ప, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డుల్లో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువార్డుల్లో జన్మభూమి కార్యక్రమాలు వెలవెలబోయాయి. అధికారులు కూర్చోవడానికి కుర్చీలు లేవు, షామియానాలు వేయలేదు. రచ్చబండ, దేవాలయాలు, పాఠశాలలే జన్మభూమి కార్యక్రమాలకు నిలయాలుగా మారాయి. చెట్నేపల్లిలో 1వ వార్డులో చైర్‌పర్సన్ తులశమ్మ కార్యక్రమంలో మాట్లాడుతుండగా కాలనీవాసులు అడ్డుకున్నారు. కాలనీలో సమస్యలు పరిష్కరించకుండా జన్మభూమి కార్యక్రమం ఎందుకంటూ వెనక్కు వెళ్లాలంటూ మైకును లాక్కునే ప్రయత్నం చేశారు. కాలనీలో శ్మశానవాటిక కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో అర్జీలు ఇచ్చినా వాటిని పరిష్కరించలేదని, అలాంటప్పుడు ఐదో విడత జన్మభూమి కార్యక్రమం ఎందుకని నిలదీశారు. సమస్యలు పరిష్కరిస్తామని మరలా హామీ ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా గుత్తి ఆర్ఎస్ లోలని పలువార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నామమాత్రంగా జరిగింది. తొమ్మిదవ వార్డులో భారత్ సేవక్ సమాజ్ భవనంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేదు. అధికారులు ఆరుబయట కట్టలపైన కూర్చున్నారు. ప్రజలు జన్మభూమి కార్యక్రమానికి ఒక్కరూకూడా రాలేదు. దీంతో అధికారులు పిచ్చాపాటి మాట్లాడుతూ కాలక్షేపం చేశారు.

గుత్తిరూరల్: అర్హులందరకీ సంక్షేమ ఫలాలందిస్తామని ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని రజాపురం, లచ్చానుపల్లి గ్రామాల్లో ఐదవ విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రజాపురంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ. 1,300కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రయ్య, టీడీపీ సీనియర్‌నాయకుడు హరినాథ్‌గౌడ్, గుంతకల్లు మార్కెట్‌యార్డు జీ వెంకటేశులు, ఎంపీటీసీ సభ్యులు శంకర్, గోవర్ధన్ గౌడ్, సర్పంచులు వెంకటేశ్వరమ్మ, తిరుపాల్, తహసీల్దారు విజయకుమారి, ఎంపీడీఓ జలజాక్షి, ఈఓఆర్డీ శశికళ, మండల కన్వీనర్ బర్డీవలి, ఎస్ఐ యువరాజు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాస యాదవ్, ఆసుపత్రి కమిటీ చైర్మన్ శివలింగారెడ్డి, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు జలాన్, మండల జేఈ జ్యోతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పామిడి: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలను పేదలకు అందజేసేందుకే జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని జడ్పీటీసీ సభ్యురాలు ఆర్ జయలక్ష్మి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐదవ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మంగళవారం మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలో అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని తగ్గుదేవాలయంలో 11, 12వ వార్డులలో సభలను నిర్వహించారు. అలాగే మండలంలోని పాళ్యం, జీ కొట్టాల గ్రామాల్లో ఈ కార్యక్రమం కొనసాగింది. జీ కొట్టాలలో జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, జడ్పీ చైర్మన్ పూల నాగరాజు సహకారంతో జీ కొట్టాలలో జడ్పీ బీఆర్‌జీఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులలో సుమారు రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. పాళ్యంలో ఎంపీపీ గుర్రం సుమిత్ర్మ మాట్లాడుతూ అర్హులైన అందరికీ ఎన్టీఆర్ స్వగృహాలు, పింఛన్లు తదితర సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పామిడిలో మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు వారికి రైతు రథాలు అందజేసి వ్యవసాయంకు చేదోడు వాదోడుగా నిలిచిన ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమన్నారు. పాళ్యం తాండాలో సర్పంచు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పథకాలుపై అవగాహన కల్పించి మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు వైయూ రామాంజనేయులు, టీటీ రమణారావు, డీఆర్ శ్యాంరావు, చెన్నవరం మహబూబ్‌బాషా, షమీం బాను, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ రమేషనాయక్, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీరాజు, ఏఓ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


చెట్నేపల్లిలో చైర్‌పర్సన్ తులశమ్మతో వాగ్వాదానికి దిగిన ప్రజలు

జన్మభూమిని అడ్డుకున్న ప్రజలు

సమస్యలు పరిష్కరించనప్పుడు మొక్కుబడి సమావేశాలెందుకు అని పీ కొండాపురం గ్రామంలో జన్మభూమి - మా ఊరు కా ర్యక్రమాన్ని ప్రజలు అడ్డుకున్నారు. గత మూడేళ్లుగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఇంతవరకూ ఏ సమస్యను పరిష్కరించలేదని పలువురు ప్రజలు మున్సిపాలిటీ అధికారులను ప్రశ్నించారు. ఏళ్లు గడుస్తున్నా తాగు నీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను తీర్చకపోతే ఎలా అన్నారు. ఎస్ఐ రవిశంకర్‌రెడ్డి జనానికి సర్దిచెప్పి జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని జరిపించారు.

చంద్రన్న కానుకల పంపిణీ

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అందజేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను మంగళవారం పామిడిలో పంపిణీ చేపట్టారు. రాష్ట్ర విభజనతో లోటు బడ్జెట్ పట్టిపీడిస్తున్నా పండుగ పర్వదినాన ప్రతి నిరుపేద కుటుంబం పండుగను జరుపుకోవాలన్న తలంపుతోనే పండుగ కానుకలు అందజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ కలవకూరి ప్రభాకర్‌చౌదరి, కౌన్సిలర్ టీటీ రమణారావు, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీరాజు, మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్, వీఆర్వో ఆంజనేయులు, టీడీపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బొమ్మా మోహన్‌కృష్ణ, శ్రీరాములు, మైనార్టీ నాయకుడు హుసేన్‌పీరా తదితరులు పాల్గొన్నారు.


గుంతకల్లులో చంద్రన్న కానుకలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ


జీ కొట్టాలలో మాట్లాడుతున్న జడ్పీటీసీ ఆర్ జయలక్ష్మి


పామిడిలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా

హిందూపురం

ముగ్గురు మట్కాబీటర్ల అరెస్ట్

హిందూపురం టౌన్, జనవరి2 : పట్టణంలో మట్కా రాస్తున్న ముగ్గురు బీటర్లను అరెస్ట్‌చేసినట్లు వన్‌టౌన్ సీఐ చిన్నగోవిందు తెలిపారు. మంగళవారం స్థానిక రహమత్‌పురం సర్కిల్‌లో మట్కారాస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించామన్నారు. బీటర్లు జైనుల్లా, బాబా, అర్షాద్‌లను అరెస్ట్‌చేసి వారి వద్ద నుంచి రూ.7560 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

సంక్షిప్తం

వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

హిందూపురం టౌన్, జనవరి 2 : జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 155వ జయంతిని ఘనంగా నిర్వహిద్దామని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథి అన్నారు. మంగళవారం బీజేవైఎం నాయకులు ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి ఈనెల 12న చిన్నమార్కెట్ నుంచి ప్రధాన వీధులగుండా యువ చైతన్య ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యుడు రమేష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వరప్రసాద్, ఆదర్శ్, చంద్రశేఖర్ రెడ్డి, తిరుమలేశ్, అశోక్, ఉదయ్, సాయి, సోమశేఖర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సల్మాన్‌ఖాన్ ఫ్యాన్స్ దుస్తుల పంపిణీ

హిందూపురం టౌన్, జనవరి 2 : బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. పట్టణంలోని బాలాజీనగర్‌లో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గోల్డన్ ఆరిఫ్, సభ్యులు ఫైసల్, ఎన్ఎంఎస్ మన్సూర్, సుహేబ్, ముసవీర్, దాదు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లకే నీరులేకపోతే పురానికి ఎలా? - నవీన్

హిందూపురం అర్బన్, జనవరి2: రిజర్వాయర్లకే నీరు లేకపోతే ప్రత్యేక పైప్‌లైన్‌లు ఏర్పాటు చేసి పురానికి నీరు సరఫరా చేస్తామంటూ పురం ఎమ్మెల్యే మరో మారు ప్రజలను మోసం చేస్తున్నారని వైసీపీ సమన్వయకర్త నవీన్‌నిశ్చల్ అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో విలేఖరుల సమావేశం నిర్వహించి మట్లాడారు. ప్రస్తుతం జీడిపల్లి నుంచి గొల్లపల్లికి నీరు వస్తే అక్కడ నుంచి పైప్‌లైన్ ద్వారా పురానికి నీరు చేరుతుందన్నారు. అయితే జీడిపల్లిలోనే నీరు లేకపోతే ఇక గొల్లపల్లికి నీరు ఎలా వస్తాయి, పురంకు ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు.

వయో వృద్ధురాలి మృతి



మృతురాలు జాలగిరి సిద్దమ్మ (ఫైల్)

లేపాక్షి, జనవరి 2 : మండల పరిధిలోని బిసలమానేపల్లికి చెందిన జాలగిరి సిద్దమ్మ(115) సోమవారం రాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంతవరకు ఆమె సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేదని, అన్ని పనులు సొంతంగా చేసుకునేదని గ్రామస్థులు తెలిపారు. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తె. మనుమలు, మనమరాళ్లు కలిపి 120మంది.

నేలకూలిన విద్యుత్ స్తంభాలు

- తప్పిన పెను ప్రమాదం
- ఊపిరి పీల్చుకున్న జనం

హిందూపురం అర్బన్,జనవరి1: టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో నాలుగు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పట్టణంలోని మేళాపురం రోడ్డు వెడల్పు, డివైడర్ పనులు చేస్తున్నారు. టిప్పర్‌లోని మట్టిని కిందకు తోసేందుకు డ్రైవర్ లిఫ్ట్‌ను ఎత్తాడు. అయితే లిఫ్ట్‌ను తిరిగి దించకుండా టిప్పర్‌ను అలాగే ముందుకు పోనిచ్చాడు. దీంతో విద్యుత్ తీగలు టిప్పర్‌కు తగులుకున్నాయి. ఇది గమనించని డ్రైవర్ టిప్పర్‌ను ముందుకు పోనిచ్చాడు. ఈ సంఘటనలో నాలుగు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అయితే ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉంది. స్తంభాలు నేలకూలడంతో సబ్‌స్టేషన్‌లోను, 220 కేవీ లైన్ ట్రిప్ కావడంతో సరఫరా ఆగి పోయింది. అలా జరుగకుండా ఉండి ఉంటే విద్యుత్ సరఫరా జరిగి లారీతోపాటు అందులోని మనుషులు కూడా కాలిపోయి ఉండే వారని విద్యుత్‌శాఖ ఏఈఈ రాంప్రసాద్ పేర్కొన్నారు.



రోడ్డుకు అడ్డంగా పడిఉన్న విద్యుత్ స్తంభాలు, తీగలు

విద్యుత్ స్తంభాలు కూలిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో కూడా ప్రాణాపాయం ఏమీ జరుగలేదు. అటుగా ఎవరైనా వెళ్లి ఉన్నా ప్రాణనష్టం జరిగి ఉండేది. ఎటువంటి సంఘటన చోటు చేసుకోకపోవడంతో అటు విద్యుత్ శాఖ అధికారులు, ఇటు వాహన యజమాని, డ్రైవర్, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే విద్యుత్ శాఖకు జరిగిన నష్టాన్ని అంచనావేసి పరిహారం వసూల చేస్తామని ఆ శాఖ అధికారులు తెలిపారు.

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం (సీబీ) రూ. 307.00, (బైవోల్టీన్) 400. 00, గరిష్ఠం(సీబీ) 390. 00, (బైవోల్టీన్) 627.00, సగటు (సీబీ) 352.00, (బైవోల్టీన్)548.00

సినిమా గైడ్

శ్రీనివాస - జవాన్, **విష్ణు** - ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **గురునాథ్**- హలో, **అమృత్** - టైగర్ జిందా హై, **లక్ష్మి** - సప్తగిరి ఎల్ఎల్‌బీ, **బాలాజీ** - రాజా ది గ్రేట్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
టమోట	5	అనపకాయ	40
ఉల్లి	50	సీమవంకాయ	30
మిరప	40	నెమలికోసు	40
బీరకాయ	40	తొండకాయ	60
ఉర్లగడ్డ	30	బీట్‌రూట్	40
వంకాయ	20	క్యాబేజీ	20
బెండకాయ	40	తెల్లగడ్డలు	60
క్యారెట్	80	కాకరకాయ	30
బీన్స్	80	సొరకాయ	30
కోసు	40	గోరు చిక్కుడు	40
మునగ	160	చిక్కుడు	60
ముల్లంగి	.40	క్యాప్సికమ్	40
బటాణి	80		

హెచ్‌ఎం జీవరత్నమ్మకు సావిత్రీబాయిపూలే అవార్డు

హిందూపురం అర్బన్, జనవరి2: ప్రతిష్ఠాత్మక సావిత్రీబాయిపూలే అవార్డుకు హిందూపురంలోని మహాత్మగాంధీ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జీవరత్నమ్మ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆంధ్ర ప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ నుంచి ఉత్తర్వులు అందాయి. మంగళవారం విశాఖలో జరుగనున్న అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆమె విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ ఆవార్డును అందుకోనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన ఆరుగురిలో ఈమె ఒకరు. దీనిపై జీవరత్నమ్మ మాట్లాడుతూ.. తాను ఇంతటి విశిష్ట అవార్డు అందుకుంటున్నానంటే... అందరి సహకారంతోనే. తాను పని చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల అబివృద్ధికమిటీ సహకారం ఉందన్నారు. ఇంతటి ఉత్తమ అవార్డు అందుకునేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



జీవరత్నమ్మ,హెచ్‌ఎం, ఎంజీఎం పాఠశాల

బీసీ న్యాయవాదుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న అంబికా, న్యాయవాదులు

హిందూపురం టౌన్, జనవరి 2 : బీసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కోర్టు ఆవరణంలో ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజురెడ్డి, టీడీపీ నాయకులు అంబికాలక్ష్మీనారాయణ బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివశంకర్ ఆవిష్కరించారు. వైటీపీ వెంకటరమణ, న్యాయవాదులు సిద్దు, మనోహర్‌రెడ్డి, నాగప్ప, గోపాలక్రిష్ణ, రత్నకుమారి, ఇందాద్, వన్నూరప్ప, సదాశివరెడ్డి, బీఎస్పీ శ్రీరాములు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఏఏ ఏపీ క్యాలెండర్ ఆవిష్కరణ

పరిగి, జనవరి 2 : ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ విడుదల చేసిన విద్యాక్యాలెండర్‌ను మంగళవారం సేవామందిరం జడ్పీహెచ్ఎస్‌లో హెచ్‌ఎం దిల్‌షాద్‌బేగం చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ సభ్యులు నాగరాజు, సుధాకర్, రఘు, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు మరింత చేరువవుతాం

గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మొహిద్దీన్

హిందూపురం టౌన్, జనవరి 2 : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అలవరచుకుని పాఠకులకు మరింతచేరువ అవుతామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మొహిద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలో హిందూపురంలో రూ.కోటి నిధులతో ఆర్డీటీ సహకారంతో డిజిటల్ గ్రంథాలయం నిర్మించడానికి భూమిపూజ నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో జిల్లాలో ఎనిమిది గ్రంథాలయాలకు నూతన భవనాలు నిర్మించామన్నారు. గతంలో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వారు ఒక గ్రంథాలయాన్ని నిర్మిస్తే... రెండేళ్లలోనే ఎనిమిది గ్రంథాలయ భవనాలు నిర్మించడమేకాక అనంతపురంలో రూ.35లక్షల తో ఆడిటోరియం, ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో లేని విధంగా డిజిటల్ గ్రంథాలయం నిర్మిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు వసతి , శిక్షణతో ఉద్యోగాలు కల్పించేందుకు ఆడిటోరియం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి 800మందికి శిక్షణ ఇచ్చేందుకు అనువుగా ఉంటుందన్నారు. హిందూపురంలోని గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సంబంధించి రూ.లక్ష విలువచేసే పుస్తకాలను అందజేస్తామన్నారు.



గ్రంథాలయంలో
రికార్డులు తనిఖీ చేస్తున్న చైర్మన్

క్రీడల్లో రాణించిన టేకులోడు గురుకుల విద్యార్థులు

చిలమత్తూరు, జనవరి 2 : మహాత్మజ్యోతి బాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో లేకులోడు బీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పలు క్రీడల్లో విజేతలుగా నిలిచి బహుమతులు సాధించారు. విశాఖపట్నం జిల్లా సింహాచలంలో బీసీ గురుకుల పాఠశాలలో ఇటీవల మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు జరిగాయి. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 42బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థుల వివరాలు. 100, 200మీటర్ల పరుగు పందెంలో సుచిత్ర, 400మీటర్లు మానస, 800, 1500మీటర్లలో ఇందు, లాంగ్‌జంప్ సంగీత, త్రిబుల్ జంప్ సుచిత్ర, జావలింగ్‌త్రో హైమావతిలు విజేతలుగా నిలిచారు. 4/100 రిలే పరుగు పందెంలో సుచిత్ర, మానస, సాయిలీల, మాధవి, ద్వితీయ స్థానంలో నిలిచారు. చదరంగం పోటీల్లో స్వాతి ద్వితీయస్థానం పొందారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, శిక్షకురాలు పీఈటీ గీతను ప్రిన్సిపాల్ మాలతి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ జయసింహనాయుడు, పాఠశాల సిబ్బంది అభినందించారు.



క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం అర్బన్, జనవరి2: పట్టణంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏడీఈ చంద్రశేఖర్, ఏఈఈలు మహబూబ్ బాష, రాంప్రసాద్‌రెడ్డి పేర్నొన్నారు. పట్టణంలోని వీడి రోడ్డులో నూతనం నిర్మిస్తున్న ఇండోర్ సబ్‌స్టేషన్‌కు కొత్త విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం పట్టణంలో పాండురంగనగర్, డిఎల్‌రోడ్డు, రైల్వేరోడ్డు, అంబేద్కర్‌నగర్, రహమత్‌పురం, కోట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపియేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సంక్షిప్తం

నిబంధనలు పాటించాలి

మడకశిర అర్బన్/అమరాపురం, జనవరి 2: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ కేఎం లింగన్న మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పంచసూత్రాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌లు, కార్ల డ్రైవర్లు సీటుబెల్టులు ధరించాలన్నారు. వాహనాలను తనిఖీ చేసి 20 వాహనాలకు జరిమానా విధించినట్లు తెలిపారు. అదేవిధంగా గుండుమల క్రాసులో డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీలో భాగంగా ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని అమరాపురం ఎస్ఐ వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఆయన వాహనాలను తనిఖీ చేశారు.

బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా మారుస్తాం

మడకశిర అర్బన్, జనవరి 2: బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా చేపడుతున్న సర్వే, అగాహన కార్యక్రమాలకు విద్యార్థులకు అధ్యాపకులు తోడ్పాటునందించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుబయ్య పేర్కొన్నారు. మంగళవారం డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్, చరిత్ర, అర్థశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఓడీఎఫ్(బహిరంగ మలవిసర్జన రహిత) గ్రామ సర్వేపై విద్యార్థులతో చర్చించారు. బహిరంగ మలవిసర్జన గ్రామాలు తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మురళీ, ప్రతాప్, జగన్నాథ్, పీఓ రంగనాయకులు పాల్గొన్నారు.

కళా కుసుమానికి ఘన సన్మానం


దర్శినిని సన్మానిస్తున్న ప్రతినిధులు

పావగడ, జనవరి 2: తెలుగు ఈ టీవీలో ప్రచారమయ్యే దివ్య కార్యక్రమంలో యాంకర్‌గా ప్రసిద్ధిగాంచిన పావగడ కళా కుసుమం కుమారి దర్శినికి రోటరీ సంస్థ ద్వారా మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. తెలుగులో ప్రచురితమయ్యే దివ్య కార్యక్రమంలో యాంకర్‌గా ప్రేక్షకుల మన్ననలు పొందిన కుమారి దర్శిని ఇండియా మైకల్ జాక్సన్‌లాంటి ప్రభుదేవ్‌తో రెండు సినిమాలకు కొరియోగ్రాఫర్‌గా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని రోటరీ సంస్థ అధ్యక్షుడు గొర్తినాగరాజు ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కొరియో గ్రాఫర్‌గా మరింత ప్రఖ్యాతిచెందాలని ఆకాంక్షించారు. మన్సిపల్ చైర్మన్ సుమ, కౌన్సిలర్లు వెంకటేష్, రోటరీ సంస్థ కార్యదర్శి ఇమ్రాన్, కోశాధికారి మానం శశికిరణ్ పాల్గొన్నారు.


పట్టణంలో జరిగిన జన్మభూమిలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లక్ష్మి


చంద్రన్న కానుకలు అందజేస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి, వైస్ చైర్మన్ జేపీకే రాము


చిలమత్తూరులో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు

అర్హులకు పథకాలు అందివ్వడమే లక్ష్యం

హిందూపురం టౌన్, జనవరి 2 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా సంక్షేమ పథకాలు అందివ్వడం కోసమే జన్మభూమి మాఊరు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. పట్టణంలోని 1,8,18,20వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, నోడల్ అధికారి సుధాకర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ అందరి సహకారంతో అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రం విడిపోయి నష్టాల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు మేధోశక్తితో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు. నియోజవర్గ అభివృద్ధికి బాలకృష్ణ విశేష కృషి చేస్తున్నారన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గం వేగవంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సంక్షేమ పథకాలు అన్ని నియోజకవర్గాలకంటే హిందూపురానికే ఎక్కువ ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సామూహిక సీమంతాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ హొన్నూరుస్వామి, వైస్ చైర్మన్ జేపీకే రాము, హౌసింగ్ ఏఈ సునీత, కౌన్సిలర్లు మాలక్క, చంద్రకళ, సునీత, రామ్మూర్తి, రోషన్‌అలీ, నంజప్ప, టీడీపీ నాయకులు నాగరాజు, నీలూరి వెంకటరాముడు, చక్రపాణి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

బాలంపల్లి, చలివెందులలో...

హిందూపురం మండలంలోని బాలంపల్లి, చలివెందుల గ్రామాల్లో మొదటి రోజు మంగళవారం తహసీల్దార్ విశ్వనాథ్, ఎంపీడీఓ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఎంపీపీ సుభద్రమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ హాజరయ్యారు. చలివెందులలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ పాల్గొని సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుభాషిణి, ఈఓఆర్డీ శివన్న, హౌసింగ్ డీఈ ఎంజేకే మూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహన్, డీటీ మైనుద్దీన్, ఏపీఎం రామాంజనేయులు, సూపర్‌వైజర్ పుల్లమ్మ, సర్పంచ్‌లు చిన్నారెడ్డి, హెచ్ఎన్ రాము, శ్రీదేవి, నాయకులు రవీంద్ర రెడ్డి, శివశంకర్‌రెడ్డి, రామచంద్ర, మహేంద్రరెడ్డి, అంజనరెడ్డి, ఎస్ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో...

పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ లక్ష్యమని ఎంపీపీ హనోక్ పేర్కొన్నారు. మంగళవారం కొండూరు గ్రామంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటికి ఇక్కడే పరిష్కారం చూపుతామన్నారు. అన్నిప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ సులోచన, వైద్యాధికారి శ్రీదేవి, ఎంఈఓ నాగరాజునాయక్ , విద్యుత్ ఏఈ జ్యోత్స్న, పశువైద్యాధికారి హేమలత, సర్పంచ్ శివప్ప పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో నాయనపల్లిలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన వారికి నూతన రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు, చంద్రన్నబీమా బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ సదాశివరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరిగిలో... ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భా గంగా మండలంలోని ఎర్రగుంట, ఊటకూరు గ్రామాల్లో మంగళవారం అధికారులు గ్రామసభ లు నిర్వహించారు. ఎర్రగుంట గ్రామంలో ప్రత్యే కాధికారి నాగరంగయ్య, ఎంపీడీఓ బాలమున య్య, సర్పంచ్ వెంకటరణప్ప, ఎంపీటీసీ సభ్య రాలు సువర్ణమ్మ, ఏపీఓ సోమశేఖర్‌రెడ్డి, డాక్టర్ ఆదిశేషు, ఏఈలు విజయభాస్కర్, నాగరత్నమ, దివ్యా, వేణుగోపాల్, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థుల నుంచి స్వల్ప వ్యతిరేకత కనిపించింది. పెన్షన్లు, రేషన్‌కార్డులు, హౌసింగ్ తదితర విషయాల్లో గ్రామస్థులు అధికారులను నిలదీశారు. ఊటకూరులో సర్పంచ్ ఈశ్వరప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఆర్ఐలు సుబ్బారావు, హారతి, ఐసీడీఎస్ అధికారి విజయ, డా.శ్రీక్రాంతి, ఎస్ఐ రాంభూపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు రేషన్‌కార్డులు, రూ.3.30లక్షల చంద్రన్నబీమా, స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఊటకూరు ఎంపీటీసీ సభ్యురాలు రామలక్ష్మమ్మ గైర్హాజరయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా చిన్నచూపు చూస్తున్నారన్నాం ె. అవసరమైతే తాను, తన భర్త రాజీనామాకు సిద్ధమేనన్నారు.

చిలమత్తూరులో...

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తోందని ఎంపీపీ నౌజియాబాను, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్ అనుశ్రీ ఆధ్వర్యంలో చాగలేరు గ్రామంలో, సర్పంచ్ నాగలక్ష్మమ్మ ఆధ్వర్యంలో మరకుసలపల్లిలో మంగళవారం అధికారులు జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నౌజియా, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా పింఛన్లు, రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాల కోసం ప్రజలు విరివిగా దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మౌనిక, ప్రత్యేక అధికారి విశ్వనాథ్, శుభదాస్, తహసీల్దార్ మారుతిప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమణ, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప, మండల కన్వీనర్ బాబురెడ్డి, పార్టీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు శివప్ప, చంద్రదండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సార్‌అహ్మద్, నాయకులు నందీశ్, అశ్వత్థప్ప, సోమశేఖర్, మన్సూర్‌అహ్మద్, గాజుల కిష్టప్ప పాల్గొన్నారు.

'జన్మభూమి - మాఊరు'లో అధికారులు, నాయకులు


పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేస్తున్న ఎంపీపీ హనోక్


హిందూపురంలో జన్మభూమి గ్రామసభకు హాజరైన ప్రజలు

అధికారుల నిలదీత

హిందూపురం టౌన్, జనవరి 2 : మరుగుదొడ్ల నిర్మాణంకు రెండేళ్ల క్రితం దరఖాస్తులు చేసుకుని నిర్మించుకున్నా బిల్లులు మంజూరుకాలేదని... మరికొన్ని నిర్మించుకోవాలంటే ఆన్‌లైన్‌లో నమోదు కావాలంటే కాలయాపన చేస్తున్నారని మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమలో చలివెందుల గ్రామస్థులు అధికారులను నిలదీశారు. కార్యక్రమం జరుగుతుండగా గ్రామానికి చెందిన నరేష్‌తోపాటు మరికొంతమంది మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వహిస్తున్నారని ఎంపీడీఓ శ్రీలక్ష్మిపై మండిపడ్డారు. అంతేకాక ఆర్డీటీవారు ఇక్కడ మరుగుదొడ్లు నిర్మిస్తామని కాలయాపన చేయడంపై సర్పంచ్ చిన్నారెడి ఫిర్యాదు చేశారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

పరిగి, జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్రాంతి పండగ కానుకలను మంగళవారం పరిగిలో ఎఫ్‌పీ షాపు-3లో జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ చౌడప్ప, ఎంపీటీసీ సభ్యుడు కన్నప్ప, టీడీపీ మండల ప్రచార కార్యదర్శి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ

కదిరి

కదిరి - తలుపుల - తనకల్లు - నల్లచెరువు - నంబులపూలకుంట - గాండ్ల పెంట

అయ్యా.. మేమేమి పాపం చేశాం..!

గాండ్లపెంట , జనవరి 2 : అయ్యా.. మేము ఏమి పాపం చేశామంటూ పింఛన్‌కు నోచుకోని పలువురు వృద్ధులు , వితంతువులు మంగళవారం జీనులకుంట గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో అధికారుల ముందు వాపోయారు. గత సంవత్సరం జన్మభూమి కార్యక్రమంలో అధికారులు జాబితాలో పేర్లు ఉన్నాయని చెప్పారే కానీ, ఇంత వరకు మాకు పింఛన్ రాలేదన్నారు. కాటికి వెళ్లేప్పుడైనా పింఛన్ వస్తుందా స్వామి అని అధికారులను నిలదీశారు. ఈఓఆర్‌డీ ఆనందయ్య కల్పించుకుని, జన్మభూమి కమిటీ తప్పిదం వల్ల పింఛన్ మంజూరు కాలేదన్నారు. అయితే ఈ జన్మభూమి కార్యక్రమంలో అందరికి తప్ప మంజూరు చేస్తామన్నారు.

ఎమ్మెల్యే సమాచారం

ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష నియోజకవర్గ ప్రజలకు బుధవారం అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

సంగం - హలో, **రాధిక** - ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **వేమల** - 2 కంట్రీస్, **మౌనిక** - ఆక్సిజన్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
టమోట	6	బీరకాయ	30
పచ్చిమిర్చి	22	బీన్స్	70
వంకాయ	20	కాకర	40
మునగ	40	చౌలేకాయలు	40
ఉల్లిపాయలు	50	కోసుగడ్డ	30
ఉర్లగడ్డ	22	బీట్‌రూట్	42
బెండ	30	క్యారెట్	65



జన్మభూమి - మాఊరులో పింఛన్‌లు పంపిణీ చేస్తున్న కందికుంట వెంకటప్రసాద్



నల్లచెరువులో లబ్ధిదారులకు చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కృష్ణా జలాలతో చెరువులు నింపిన సీఎం

జన్మభూమిలో కందికుంట

తలుపుల , జనవరి 2 : కరువు ప్రాంతంగా పేరు పొందిన అనంతపురం జిల్లాలోని ఎండి పోయిన చెరువులను కృష్ణాజలాలతో నింపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందని టీడీపీ కదిరి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఉడమలకుర్తి గ్రామంలో నిర్వహించిన ఐదో విడత జన్మభూమి - మాఊరు గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచు బాలమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం కందికుంట మాట్లాడుతూ మన జిల్లాపై ముఖ్యమంత్రికి ఎనలేని అభిమానం ఉందన్నారు. వ్యవసాయాభివృద్ధికి సబ్సిడి ట్రాక్టర్‌లు, రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడి తదితర పథకాలు అందజేస్తున్నారన్నారు. ఉడమలకుర్తి పంచాయతీకి కొత్తగా మంజూరైన 19 పింఛన్లు, 10 రేషన్‌కార్డులను కందికుంట పంపిణీ చేశారు. ఉచిత వైద్యశిబిరం, పశువైద్యశిబిరం, అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన పరిశీలించారు. గర్భిణులకు కందికుంట పసుపు, కుంకుమలు అందజేసి వారికి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మల్లేశ్వరరావు, ఎంపీడీఓ కే పోలప్ప, తహసీల్దార్ శివయ్య, మండల స్థాయి ఇతర అధికారులు, మార్కెట్‌యార్డు చైర్మన్ రామక్రిష్ణారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరభార్గవరెడ్డి, కులశేఖర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచు జయరాములు, ఎంపీటీసీ సభ్యులు రామాంజులు, ఎద్దుల గోపాల్, ముబారక్, జయచంద్ర, మహేశ్వర, ఎద్దుల రాముడు, ప్రభు, రాజారెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో..

ప్రజల సమస్యలు ఫిర్యాదుల పరిష్కారానికి జన్మభూమి - మాఊరు కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ సభ్యురాలు పర్వీన్‌బాను, ఎంపీపీ తాటిచెర్ల మాబూసాబ్, మండల కన్వీనర్ దాదెంశివారెడ్డి, మాజీ సర్పంచు రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జోగన్నపేట గ్రామంలో జన్మభూమి - మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచు అరుణమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిలుగా హాజరైన పర్వీన్‌బాను, మాబూసాబ్ మాట్లాడుతూ... రాష్ట్ర విభజన సమయంలో రూ. 16 వేల కోట్లు లోటుబడ్జెట్‌లో ఉన్నా.. రైతులకు రూ. 24 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అయితే ప్రతిపక్ష నాయకులు మాత్రం గ్రామాల్లో రుణమాఫీ కాలేదంటూ ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసాధ్యమైన హామీలు పాదయాత్రలో ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చంద్రన్నబీమా బాండ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మక్బుల్‌బాష, ఏపీఎం రవీంద్ర, ఏఓ లక్ష్మీప్రియ, హౌసింగ్ ఏఈ యశ్వంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లులో....

మండల పరిధిలోని దిగువచెక్కవారిపల్లి, కొక్కంటి గ్రామాలలో మంగళవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. దిగువచెక్కవారిపల్లిలో ఎంపీడీఓ రమేష్ బాబు మండల ప్రత్యేక అధికారి కొండలరావు పాల్గొన్నారు. కొత్తగా మంజూరైన నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యక్రమం ద్వారా సామూహిక సీమంత కార్యక్రమాలను నిర్వహించి గర్భిణులకు ఆశీర్వదించారు. కొక్కంటిలో తహసీల్దార్ లక్ష్మేనాయక్ జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మంజూరైన బియ్యం కార్డులను పంపిణీ చేశారు. వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మేనాయక్, ఆర్ఐ దేవేంద్రనాయక్, ఎంఈఓ ఖాసీంఖాన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంటలో...

ప్రజా సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీరాములు, తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గొడ్డువెలగల, జీనులకుంట గ్రామాలలో సర్పంచుల అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి జన్మభూమి - మాఊరుకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలు తమ దృష్టికి తీసుకువాలన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. గృహనిర్మాణానికి 41, పింఛన్‌లకు 21, రేషన్ కార్డుల కోసం 30 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వన్నూరు స్వామి, ఈఓఆర్‌డీ ఆనందయ్య, సర్పంచులు ప్రసాద్, దేవీ, ఎంపీటీసీ వీరంనాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఎన్‌టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఎన్‌టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు , కార్యకర్తలు

నల్లచెరువు , జనవరి 2 : మండల కేంద్రంలో ఎన్‌టీఆర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీపీ తాటిచెర్ల మాబూసాబ్‌కు చెందిన మిషన్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్‌టీఆర్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పార్టీకి యువకులే వెన్నెముకలాంటి వారన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను, గ్రామాలలో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు అంజనప్ప, టీడీపీ నాయకులు ఉత్తన్న, వెంకటరమణయాదవ్, ఎన్‌టీఆర్ అభిమానులు చైతన్య, పూలకుంట పీఎండీ ఇంతియాజ్, రాళ్ళపల్లి ఇంతియాజ్, బావాజీ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

21న దళిత గ్రామ స్వరాజ్య యాత్ర

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి 2 : గ్రామాల్లో పేదలు, దళిత, గిరిజనులపై అన్యాయాలు, అక్రమాలు, దాడులు పెరుగుతున్నాయని వాటిని వ్యతిరేకిస్తూ ఈ నెల 21న పామిడి మండలం కత్రిమల గ్రామంలో దళిత గ్రామస్వరాజ్య యాత్ర నిర్వహిస్తున్నట్లు ఏపీ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు.



అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న మండల ప్రత్యేకాధికారి



కొక్కంటిలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

అమ్మాయిలను వేధిస్తే.. ఖబడ్దార్..

ఈవ్‌టీజర్లకు సీఐ హెచ్చరిక

కదిరి , జనవరి 2 : పట్టణంలోని కళాశాలలు, పాఠశాలల్లో , ఇతర ప్రాంతాల్లో అమ్మాయిలను వేధిస్తే ఖబడ్దార్ అని పట్టణ సీఐ గోరంట్ల మాధవ్ ఈవ్‌టీజర్‌లకు హెచ్చరించారు. మంగళవారం కదిరి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆరుగురు ఈవ్‌టీజర్లు అమ్మాయిలను వేధిస్తుండటంతో మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీటీం (మహిళా రక్షణ చట్టం) గుర్తించి వారిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. కళ్యాణ్‌కుమార్ (అమీన్‌నగర్), అజయ్ (మారుతీనగర్), రుక్మాన్ (దాదాఫంక్షన్‌హాలు), అజారుద్దీన్ (పోలీసులైన్) ఆరీఫుల్లా (పోలీసులైన్) , ఇలియాజ్ (పోలీసులైన్)కు చెందిన వీరు అమ్మాయిల వెంట పడి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నట్లు షీటీం గుర్తించారన్నారు. వీరి వేధింపులు భరించలేక విద్యార్థినులు మానసికంగా కృంగిపోతున్నట్లు తెలిపారు. వీరికి సీఐ తనదైన శైలిలో కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీసుకౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం వారిని రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

ఘర్షణకు పాల్పడిన ఎనిమిది మంది యువకుల అరెస్టు

కదిరిరూరల్ మండలంలోని చెర్లోపల్లి డ్యాం వద్ద నూతన సంవత్సరం వేడుకల్లో మద్యం తాగి ఘర్షణపడిన ఎనిమిది మంది యువకులను పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘర్షణలో చెర్లోపల్లికి చెందిన సుధాకర్, చంద్రమోహన్, ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఎగువపల్లికి చెందిన గతంలో ఎస్‌ఎఫ్ఐ నాయకుడుగా పనిచేసిన కుమార్‌నాయుడు, రుద్రప్ప నాయుడు, దొన్నికోటవారిపల్లికి చెందిన ఉపేంద్ర రెడ్డిని మంగళవారం అరెస్టు చేసి , కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. వీరు మద్యం మత్తులో గ్రామంలో అల్లర్లు సృష్టించినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.



ఘర్షణలకు పాల్పడిన వారికి పోలీసుస్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ గోరంట్ల మాధవ్

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వాటర్‌క్యాన్‌ల పంపిణీ

తనకల్లు , జనవరి 2 : మండలంలోని కొక్కంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కదిరి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా వాటర్‌క్యాన్‌లు పంపిణీ చేశారు. అంతే కాకుండా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ పదో తరగతిలో అందరూ ఉత్తీర్ణత పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని కళ్యాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రైతు రథం ట్రాక్టర్ల పంపిణీ



రైతులకు ట్రాక్టర్ తాళాలు అందజేస్తున్న స్టేట్‌బ్యాంక్ ఆర్ఎం, తదితరులు

కదిరిఅర్బన్, జనవరి 2 : రైతు రథం పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌లను మంగళవారం ఎస్‌బీఐ (అగ్రికల్చర్) రీజనల్ మేనేజర్ శివకుమార్ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉందన్నారు. ఆధునిక యంత్రాల ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. ఆధునిక యంత్రాల ద్వారా కూలీల సమస్య తీరడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. కదిరిశాఖ చీఫ్‌మేనేజర్ పక్కీరయ్య మాట్లాడుతూ రైతు పథకంద్వారా 50 ట్రాక్టర్‌లు రైతులకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటివరకు 30 ట్రాక్టర్‌లు రైతులకు అందజే శామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చీఫ్‌మేనేజర్ (క్రెడిట్) రామ మూర్తి, ఫీల్డ్ ఆఫీసర్‌లు హనుమంత్ నా యక్, దామోదర్, బ్యాంక్ వాల్యూయర్ కొమ్మువి జయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సోలార పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో డస్ట్‌బిన్‌ల పంపిణీ



డస్ట్‌బిన్‌లు అందజేస్తున్న దృశ్యం

నంబులపూలకుంట , జనవరి 2 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోలార్‌పవర్‌గ్రిడ్ అధికారులు డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడపడితే అక్కడ చెత్తను పడవేయకూడదన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు నాలుగు డస్ట్‌బిన్‌లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రామాంజులు, పవర్‌గ్రిడ్ ఏజీఎం ధనుజయరాజ్, అసిస్టెంట్ మేనేజర్ ఎస్‌ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.



కుటాగుళ్ళలో గర్భిణులకు పసుపు, కుంకుమ అందజేస్తున్న ఎమ్మెల్యే అత్తార్



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమిషనర్

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కదిరిటౌన్ , జనవరి 2 : ప్రజల సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. మంగ ళవారం మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ళ గ్రామంలోని 36వ వార్డులో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల అధ్యక్షతన మున్సిపల్ హైస్కూల్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ... అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి, జిల్లా ప్రజలకు తాగు, సాగునీరు అందిస్తామన్నారు. చంద్రన్నబీమా చెక్కులు, సంక్రాంతి కానుకలను, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అనంతరం సామూహిక సీమంతాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసే దేవానంద్, రాష్ట్రమహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్ బాబు, కౌన్సిలర్ చంద్రశేఖర్, మైనుద్దీన్, నాయకులు ఆల్ఫాముస్తఫా, కూనకపుల్లయ్య, కిరణ్‌షౌకత్‌అలీ, గవ్వల శ్రీనివాసులు, నాయుడు, జైనుల్లా తదితరులు పాల్గొన్నారు.

కదిరిరూరల్‌లో..

కదిరిరూరల్ మండలంలోని బూరుగుపల్లిలో మంగళవారం ఎంపీడీఓ ఆదినారాయణ అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నసంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. అనంతరం కొత్తగా మంజూరైన పెన్షన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్‌ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసనను నిర్వహించారు. పట్నం వైద్యాధికారి డాక్టర్ క్రిష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారదమ్మ, ఎంపీడీఓ ఆదినారాయణ, ఎంఈఓ చెన్నక్రిష్ణ, వెలుగు ఏపీఎం శారద, ఉపాధి ఏపీఓ శ్రీనివాసులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అలివేలమ్మ, పాటు వివిధ శాఖల సిబ్బంది, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దేవానంద్, టీడీపీ నాయకులు ఆల్ఫాముస్తఫా, కిరణ్ షౌకత్‌అలి, కూనకపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చలమకుంట్లపల్లిలో...

ప్రజాప్రతినిధులు,అధికార యంత్రాంగం అంతా తరలివచ్చి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి జన్మభూమి-మా ఊరు ఓ వేదిక అని దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని కదిరి ఎంపీపీ పోగునూరి లలితమ్మ పేర్కొన్నారు. మంగళవారం కదిరి రూరల్ మండలం చలమకుంట్లపల్లి లో నిర్వహించిన గ్రామసభకు ఆమె అధ్యక్షత వహించగా తహసీల్దార్ పీవీ రమణ, మండల ప్రత్యేకాధికార ఆనంద్, ఏఎస్ఓ విజయకుమార్, వివిధశాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో రేషన్‌కార్డులు,పింఛన్‌లు, పక్కాగృహాల వంటి ప్రభుత్వ పథకాలు అందని వారు దరఖాస్తులు అందించాలని కోరారు. తహసీల్దార్, ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పెన్షన్లు, రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. టీడీపీ మండల కన్వీనర్ చెన్నకేశవులుతో పాటు, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

కదిరిఅర్బన్‌లో... ప్రజా సంక్షే మమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సురయాబాను పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాల్టీ పరిధిలోని కుటాగుళ్ళలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత, ఆర్థిక చేయూత అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీచేశారు. అనంతరం సామూమిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మేనేజర్ లక్ష్మీదేవమ్మ, కౌన్సిలర్లు మహేశ్వరరెడ్డి, గంగాధర్, ఐసీడీఎస్ , సీడీపీఓ ఫర్జానా బేగం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఐదవ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల చేత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుభహాన్‌సాబ్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు పీ ప్రమీల, కే కవిత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో..

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి ముఖ్యమంత్రి జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. మంగళవారం అల్లుగుండు గ్రామ పంచాయతీలో సర్పంచు చెన్నక్రిష్ణమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లుగుండు గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలపై మండల నాయకులు నిలదీశారు. తమ గ్రామంలో నీరు రాక నాలుగు నెలలు అవుతున్నా.. పట్టించుకున్న నాయకులే లేరని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్రామం మొత్తానికి ఒక వీధి లైటు కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు అబ్దుల్‌ఖాదర్, టీడీపీ నాయకులు నాగభూషణంనాయుడు, తనకల్లు మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఆనంద్, విశ్వనాథరెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమిలో ఎమ్మెల్యే అత్తార్

నంబులపూలకుంటలో..

మండలంలోని వెలిచెలమల , గౌకనపేట గ్రామాలలో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. వెలిచెలమలలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష హాజరయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో అవినీతి ఎక్కడా జరగకుండా సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయన్నారు. గ్రామాల్లో ప్రజలు సమస్యలపై అర్జీలు ఇచ్చుకుంటే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రామాంజులరెడ్డి, రాజమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు మహేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పాల్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, ప్రత్యేకాధికారి లక్ష్మీ నరసయ్య, డీటీ క్రిష్ణప్రసాద్, ఏపీఓ రమణారెడ్డి, ఈఓఆర్‌డీ కమలాబాయి, ప్రసాద్‌నాయక్, వీఆర్ఓలు జనార్దన్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.



చలమకుంట్లపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం



అల్లుగుండులో నాయకులను నిలదీస్తున్న గ్రామస్థులు

వైభవంగా 'బనశంకరి' ఉత్సవాలు

అమరాపురం, జనవరి 2 : మండలంలోని హాలుకూరు గ్రామంలో శ్రీబనశంకరిదేవి జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకం, పంచామృతాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రమౌళేశ్వర, బనశంకరిదేవి ఉత్సవ విగ్రహాలను చెరువు వద్దకు తీసుకువెళ్లి జలధి నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నీలకంఠ ఉన్నారు.



అమ్మవారి ఊరేగింపు

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మాఊరు'

మడకశిర టౌన్, జనవరి 2: పట్టణంలోని 1, 2 వార్డులలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజల వద్దకే అధికారులు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారన్నారు. మడకశిర మున్సిపాలిటీకే 2,116 ఇళ్లు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ శరణ్య, కమిషనర్ సంఘం శ్రీనివాసులు, మాజీ చైర్మన్ ప్రకాష్, ఓబన్న, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్లు ఈశ్వరప్ప, కృష్ణానాయక్, నాగిరెడ్డి, రమేష్, గోపాల్, ఫయాజ్, జేఎస్ నాగరాజు, శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల, జనవరి 2: సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రమామణి పేర్కొన్నారు. మండలంలోని హొట్టేబెట్టలో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం సర్పంచు లక్ష్మీనరసప్ప అధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేసీ రమామణి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించనున్నట్లు తెలిపారు. ఇళ్లు లేని వారు దరఖాస్తు చేసుకుంటే ఇళ్ల స్థలాలతోపాటు, ఇళ్లు, పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితరాలు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జేసీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ మల్లికార్జున, ఎంపీపీ రాజన్న, హెచ్‌డీఎస్ చైర్మన్ బీఎస్ గురుమూర్తి, ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ ఇబ్రహీం, మాజీ ఎంపీపీలు పాండురంగప్ప, ఎంఈఓ శ్రీధర్, ఎస్‌ఐ నాగన్న, ఈఓ ఆర్‌డీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రొళ్ల : గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న జేసీ రమామణి

అగళి: మండలంలోని పీ.బ్యాడిగెర, హెచ్‌డీహళ్లి గ్రామ పంచాయతీ కేంద్రాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆయా పంచాయతీల సర్పంచులు సావిత్రమ్మ మంజునాథ్, చలపతి అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ శైలజారామకృష్ణయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లు, ఐఎస్‌ఎల్‌లకు అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరుచేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ శివశంకర్, ఎంఈఓ గోపాల్, ఎంపీడీఓ సోనీబాయి, స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ రామక్రిష్ణప్ప, ఎంపీపీ తనయుడు బసవరాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు అనుసూయమ్మశ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ, సూపరింటెండెంట్ నరసింహమూర్తి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సంతోష్, ఈఓఆర్‌డీ ఇమానుల్ రాజు, ఎస్‌ఐ రాంబాబు, ఎంపీఈఓ మోహన్, పంచాయతీ సెక్రటరీల మల్లికార్జున, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

గుడిబండ: మండలంలోని శంకరగల్లు గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీపీ సన్నీరప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశువైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, సీడీపీఓ ఇందిరాదేవి, ఎంపీడీఓ శివయ్య, తహసీల్దార్ మోహన్‌దాస్, సెరికల్చర్ ఇన్‌స్పెక్టర్ శివాజీరావు, ఏఈ రామకృష్ణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ, అధికారులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని తమ్మడేపల్లి పంచాయతీలోని గౌడనకుంట ఉన్నత పాఠశాల ఆవరణంలో జడ్పీటీసీ రత్నమ్మనరసింహమూర్తి, ఎంపీడీఓ రామారావు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు కరియమ్మ నాగప్ప అధ్యక్షతన నిర్వహించారు. తహసీల్దార్ ఓబన్న మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణం కోసం 42 పట్టాలు, 15 రేషన్ కార్డులు, 2100 చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేయడం జరిగిందన్నారు. గత రెండునెలల క్రిత్రం అనారోగ్యంతో మరణించిన తిమ్మక్క, మహదేవి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షల చొప్పున చంద్రన్న బీమా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రామేశ్వర, ట్రాన్స్‌కో ఏఈ సిద్దేశ్వర, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మల్లికార్జున, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణమూర్తి, ఎంపీటీసీలు, మండల కన్వీనర్ శివరుద్రప్ప, స్థానిక నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ సభను జయప్రదం చేయండి

పావగడ, జనవరి 2: ఈ నెల 5న శుక్రవారం జరిగే కాంగ్రెస్ పార్టీ మహాసభను జయప్రదం చేయాలని జడ్పీటీసీ సభ్యుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్‌వీ వెంకటేష్ పిలుపునిచ్చారు. 5న స్థానిక గురుభవన్ మైదానంలో జరిగే మహాసభకు కేంద్ర మాజీ మంత్రులు, రాష్ట్ర మంత్రులు, కేపీసీసీ అధ్యక్షుడు పరమేశ్వర్, ఆంధ్ర ఏపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి పాల్గొంటారన్నారు. మే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అభ్యర్థి గెలుపుపై చర్చించనున్నట్లు తెలిపారు.

జీవిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

పావగడ, జనవరి 2: జీతగాళ్లకు పునర్వసతి కల్పించాలని కోరుతూ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు జీవిక సంఘం, తమటే కళావిధ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. జీవిక సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయ మాట్లాడుతూ స్థానిక ఐబీ నుంచి ర్యాలీగా వచ్చిన జీవిక సంఘం నాయకులు జీతగాళ్లకు గత పది సంవత్సరాల క్రితం 420 మందికి పునర్వసతి కల్పించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు తాలూకా వ్యాప్తంగా 700 మంది జీతగాళ్లకు పరిహారం చెల్లించలేదని తెలిపారు. అనంతర తహసీల్దార్ తిప్పూరావ్‌కు వినతిపత్రం అందజేశారు. వెంకటరమణ, గంగాధర్, నరసింహమూర్తి, జీతగాళ్లు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ రాజీనామా

రొళ్ల, జనవరి 2 : మండల వైస్ ఎంపీపీ రత్నమ్మ నరసింహప్ప మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో సీఈఓ సూర్యనారాయణకు తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. గతంలో వైస్ ఎంపీపీ పదవికి తీవ్ర పోటీ ఉండడంతో తొలుత ఏడాదిన్నర కాలంపాటు ఎం.రాయాపురం పంచాయతీ ఎంపీటీసీ సిద్దగంగప్పకు వైస్ ఎంపీపీ పదవిని కేటాయించారు. దీంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

ఏపీటీఎఫ్ డైరీ, కేలెండర్ల ఆవిష్కరణ



ఏపీటీఎఫ్ డైరీ కేలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

మడకశిర టౌన్, జనవరి 2: స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం కేలెండర్, డైరీలను ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మంగళవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విద్యతోనే ఆదర్శసమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. బావిభారత పౌరుల భవిష్యత్ మీ చేతుల్లో ఉంటుందన్న విషయాన్ని గుర్తించుకుని మరింత మెరుగ్గా స్నేహపూరిత వాతావరణంలో విద్యబోధన సాగేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణలత, ప్రధాన కార్యదర్శి గవ్వలరామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.



మడకశిరరూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

అర్హులందరికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

మడకశిర రూరల్, జనవరి 2: అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలు అందజేస్తామని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చందకచర్ల, గౌడనహళ్లి గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. తొలుత చందకచర్లలో ఆంజనేయస్వామి ఆలయంలో వారు పూజలు చేయించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం వారు చంద్రన్న సంక్రాంతి సరకుల కిట్, రైతు రుణమాఫీ బాండ్లు, మహిళ సంఘాల రుణమాఫీ బాండ్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు నిర్వహించిన సామూహిక సీమంతంలో పాల్గొని వారికి పసుపు కుంకుమ, చీరలు అందజేసి ఆశీర్వదించారు. ఎంపీపీ బొజ్జప్ప, సర్పంచు రాధమ్మ ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, జన్మభూమి అబ్జర్వర్ సుధాకర్, మండల కన్వీనర్ రామాంజనేయులు, ప్రత్యేకాధికారి పెంచులయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సత్యమ్మ ఆలయంలో పూజలు

మడకశిర రూరల్, జనవరి 2: మండలంలోని జమ్మానుపల్లి గ్రామంలో సత్యమ్మ దేవత ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మురళీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు.

కర్ణాటక మద్యం అమ్మితే చర్యలు : ఎక్సైజ్ సీఐ

మడకశిర అర్బన్, జనవరి 2: కర్ణాటక మద్యాన్ని ఈ ప్రాంతాల్లో విక్రయివస్తే నాన్‌బెయిలబుల్ కింద కేసు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ వాసుదేవచౌదరి తెలిపారు. మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సరిహద్దు గ్రామాల్లో కర్ణాటక మద్యం అరికట్టేందుకు గట్టి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే 9 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

10న వాల్మీకి చైతన్య సభ

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 2: ఈనెల 10న పట్టణంలో వీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన వాల్మీకీ చైతన్య సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బుటారి అరుణ్‌కుమార్ కోరారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీల్లో చేర్చుతూ ముఖ్యమంత్రి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారని, వారికి వాల్మీకులంతా రుణపడి ఉండాలన్నారు. అనంతరం మండల కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌పీఎస్ నాయకులు సోమరాజు, రాజు, జయరాం, హరీష్, మంజునాథ, బండి సుధాకర్, పూజారి మంజునాథ్, ప్రకాష్ పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన బాధితులకు త్వరలో పరిహారం

- మార్చి నెలాఖరులోపు మడకశిర చెరువులకు హంద్రీనీవా నీరు
- హంద్రీ నీవా చీఫ్ ఇంజనీరు సుధాకర్‌బాబు

మడకశిర, జనవరి 2: కాలువ నిర్మాణంలో భాగంగా కల్వర్టులు నిర్మిస్తున్న ప్రాంతంలో భూములు కోల్పోయిన వారికి త్వరలో పరిహారం అందిస్తామని, మార్చి నెలాఖరులోపు మడకశిర ప్రాంతానికి హంద్రీ నీవా కాలువ ద్వారా చెరువులకు నీరందించనున్నట్లు హంద్రీనీవా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు సుధాకర్ బాబు తెలిపారు. మంగళవారం చందకచర్లలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కల్వర్టులు నిర్మించిన చోట రైతులకు పరిహారం అందించేందుకు ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న కృషి చేయడంతో పరిహారంకు సంబంధించిన జీవో కూడా ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. త్వరలో పనులు పూర్తి చేసి పరిహారం అందించనున్నట్లు తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిర వరకు కాలువ పనులు పూర్తయ్యాయన్నారు. అయితే రోడ్డు కటింగ్ కల్వర్టులు మాత్రం మిగిలి ఉన్నాయన్నారు. ఆ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పలుచోట్ల కల్వర్టుల నిర్మాణాలను పరిశీలించినట్లు తెలిపారు. మార్చి నెలాఖరులోపు హిందూపురం, పెనుకొండ, మడకశిర ప్రాంతాల చెరువులకు నీరందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. హెచ్‌ఎల్‌సీ ఇంజనీర్లు ఉన్నారు.



మాట్లాడుతున్న సుధాకర్‌బాబు

కనకదాస విద్యా, ఉపాధ్యాయ కేలెండర్ ఆవిష్కరణ

పెనుకొండ : కనకదాస విద్యా ఉపాధ్యాయ సంఘం ముద్రించిన 2018 నూతన సంవత్సర కేలెండర్‌ను కురుబ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. మంగళవారం సాయంత్రం స్థానిక పెట్రోల్ బంక్ వద్ద కురుబ సంఘం మహిళా నాయకురాలు సవిత, సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య, రామాంజనేయులు, ఉపాధ్యాయులు వెంకటేశ్‌ప్రసాద్, మల్లికార్జున, ప్రసాద్ ఆవిష్కరించారు.


కేలెండర్లు ఆవిష్కరిస్తున్న సవిత

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

- కియా అనంతకు గొప్ప వరం
- కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్యే బీకే పార్థసారథి


సామూహిక సీమంతంతో పాల్గొన్న కలెక్టర్ వీరపాండ్యన్

పెనుకొండ రూరల్, జనవరి 2 : ప్రజా సమస్యలు పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుట్టూరు సర్పంచ్ శ్రీదేవి అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, సమస్యలు పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే జన్మభూమి కార్యక్రమం అన్నారు. అనంతకు కియా పరిశ్రమ రావడం గొప్ప వరమన్నారు. యువత పెద్దఎత్తున ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కియా ప్రాజెక్ట్‌లో వెబ్‌సైట్‌ను ప్రారంభించేందుకు కియా ఎండీతో సంసిద్ధత తెలుపుతారన్నారు. అర్హతను బట్టి స్కిల్ డెవలప్‌మెంట్ చేసుకుని ట్రైనింగ్ పొంది యువత ఉద్యోగం పొందాలన్నారు. నియోజకవర్గంలోని గోరంట్ల, సోమందేపల్లి, రొద్దం మండలాల్లో మరిన్ని పరిశ్రమలో పెట్టేందుకు యోచిస్తున్నారన్నారు. కియా ప్రాజెక్ట్‌ను ప్రధాని నరేంద్రమోదీ చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బీకే పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు రైతు, డ్వాక్రా రుణ మాఫీ, డ్వాక్రా మహిళలకు రూ.10 వేలు చొప్పున 6వేలు ఇచ్చామని మిగిలిన రూ.4 వేలు త్వరలో అందజేస్తామన్నారు. అదేవిధంగా సంక్రాంతి కానుకలు, సంక్షేమ పథకాలు అందజేస్తూ, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ తాగునీటి సమస్య పరిష్కరించేందుకు అనంత జిల్లాకు రూ.1,900 కోట్లు పెనుకొండ నియోజకవర్గానికి రూ.200 కోట్లు ఐటీ, గృహనిర్మాణశాఖ మంత్రి నారాలోకేష్ మంజూరు చేశారన్నారు.

అనంతరం ఐసీడీఎస్ వారు ఏర్పాటుచేసిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆర్డీఓ రామ్మూర్తి, డీఎంహెచ్ఓ అనీల్‌కుమార్, తహసీల్దార్ హసీనాసుల్తానా, సీడీపీఓ రేవతిజ్యోత్స్న, జెడ్పీటీసీ నారాయణస్వామి, కేశవయ్య, సూర్యనారాయణ, సర్పంచ్ బైలాంజనేయులు, తెలుగు యువత ఉపాధ్యక్షులు రమేష్, మండల కన్వీనర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గోరంట్ల, జనవరి 2 : ప్రజల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నిమ్మల విద్యాధరణి పేర్కొన్నారు. మండలంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. గంగంపల్లిలో సర్పంచ్ గంగులమ్మ, వానవోలులో సర్పంచ్ శ్రీరంగమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జెడ్పీటీసీ ఇందిరమ్మ, వైస్ ఎంపీపీ చింతా భాస్కర్‌రెడ్డి, నిమ్మల శిరీష్, కన్వీనర్ సోమశేఖర్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారని అలాగే ప్రభుత్వ అధికారులను గ్రామసభల ద్వారా అందుబాటులో ఉంచడానికి జన్మభూమి చేపట్టారన్నారు. రెండు గ్రామాల్లోనూ 20 మందికి కొత్త రేషన్‌కార్డులను, జాబ్‌కార్డులు, సంక్రాంతి కానుకలు అందజేశారు. గంగంపల్లిలో 37, వానవోలులో 194 పింఛన్లు పరిశీలనలో ఉన్నాయని త్వరలో వాటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొండ్రెడ్డిపల్లి గ్రామస్థులు తమ గ్రామానికి ఎలాంటి ప్రయోజనం చేపట్టలేదని, మూడు నెలలుగా తాగునీటి పథకం పని చేయక ఇబ్బందులు పడుతున్నామని ఎంపీపీ, జెడ్పీటీసీలతో వాగ్వాదం చేశారు. స్పెషల్ ఆఫీసర్ రత్నం, తహసీల్దార్ మసూద్‌వలి వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆజాద్, ఈఓఆర్డీ అంజినప్ప, డా.బండిరాజా, ఎస్ఐ సుధాకర్‌యాదవ్, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎస్‌పీఎస్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం జన్మభూమి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ విద్యాధరణి

పెన్నానదిలో సబ్‌సర్ఫేస్ డ్యామ్‌ల మంజూరు : ఎమ్మెల్యే

రొద్దం, జనవరి 2 : మండల అభివృద్ధికి పెన్నానదిలో ఆరు సర్ఫేస్ డ్యామ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని చోళేమర్రి, నల్లూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీఓ యాదవేంద్ర, తహసీల్దార్ రాంశేఖర్, ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మండల అభివృద్ధికి పెన్నానదిలో ఆరు సర్ఫేస్ డ్యామ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.320 కోట్లతో ఐదు మండలాల్లో తాగునీటి సౌకర్యం, నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 10వ తేదీపైన మండలంలోని పెద్దకోడిపల్లి, తురకలాపట్నం, చోళమేర్రి చెరువులకు నీరందిస్తామన్నారు. అంతేకాకుండా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు అర్హులందరికీ పెన్షన్లు, పక్కా గృహాలు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. నల్లూరు గ్రామంలో చంద్రన్న బీమా కుటుంబాలలో 8నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు 69 మంది విద్యార్థులకు సంవత్సరానికి రూ.1,200 ఉపకార వేతనం అందేవిధంగా బాండ్లు పంపిణీ చేశారు. చోళేమర్రి గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. రెండు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ రమామణి, సర్పంచ్ భారతమ్మ, జెడ్పీటీసీ చిన్నప్పయ్య, మార్కెట్‌యార్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు టైలర్ ఆంజనేయులు, కన్వీనర్ చంద్రమౌళి, ఈఓఆర్డీ నసీమ, హౌసింగ్ డీఈ నాగరాజు, అధికారులు పాల్గొన్నారు. కాగా ఎంపీపీ పద్మావతమ్మ గైర్హాజరయ్యారు.


చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

గుర్తుతెలియని వాహనం స్వాధీనం

గోరంట్ల, జనవరి 2 : మండలంలోని గుమ్మయ్యగారి కూడలిలో ఏపీ02 ఆర్7762 నంబరు గల స్కూటీని మంగళవారం పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. కూడలిలో ఎస్ఐ సుదాకర్‌యాదవ్ మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా గ్రౌండ్‌నట్ ఫ్యాక్టరీ పక్కన ఆరు రోజులుగా స్కూటీని వదిలి వెళ్లినట్లు కూడలిలోని దుకాణాల వారు తెలియజేశారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఆన్‌లైన్ రికార్డులు పరిశీలించగా హిందూపురం, మేళాపురం చెందిన బీ.నారాయణప్ప కుమారుడు బి.ప్రభాకర్‌దిగా తెలుస్తోందని పోలీసులు తెలిపారు.

ఘనంగా కుందుర్పమ్మ జాతర

కుందుర్పి, జనవరి 2: మండల పరిధిలోని బండమీదపల్లిలో మంగళవారం కుందుర్పమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో గ్రామదేవతకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం మహిళలు జ్యోతులు మోసుకుని ప్రధాన రహదారి గుండా మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. గ్రామ దేవతకు సాయంత్రం జంతుబలి సమర్పించారు. ఈ జాతరకు గ్రామస్తులే కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి గ్రామదేవతను దర్శించుకున్నారు.

క్వారీ ఆపాలంటూ జన్మభూమిలో ఫిర్యాదు

సోమందేపల్లి, జనవరి2 : మండలంలోని పాపిరెడ్డిపల్లిలో జరుగుతున్న క్వారీ పనులు ఆపాలని జన్మభూమి కార్యక్రమంలో నాగినాయనిచెరువు గ్రామస్థులు విన్నవించారు. మంగళవారం నాగినాయనిచెరువు, గుడిపల్లిలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ రామాంజినరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ ప్రారంభించగా గ్రామస్థులు కాసేపు అడ్డుకున్నారు. క్వారీ పనులు ఆపాలంటూ పలుమార్లు అధికారులను విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఐ ప్రసాద్ గ్రామస్థులకు నచ్చజెప్పడంతో సభను కొనసాగించారు. గుడిపల్లిలో ఎంపీడీఓ నాగన్న ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కృష్ణానాయక్, ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కేంద్రాల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

నేడు ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ పర్యటన

గోరంట్ల, జనవరి 2 : ఏడీసీసీ బ్యాంక్ జిల్లా చైర్మన్ శివశంకర్‌రెడ్డి బుధవారం మండల కేంద్రంలో పర్యటిస్తున్నట్లు గోరంట్ల సింగిల్ విండో అధ్యక్షుడు గంపల రమణారెడ్డి తెలిపారు. సీఈఓ విజయచంద్రారెడ్డి పాల్గొంటారని ఈ ప్రాంతంలోని వివిధ సహకార సంఘాల వారితో సమావేశం నిర్వహిస్తారన్నారు. గోరంట్ల ఏడీసీసీ బ్యాంక్ ఆవరణంలో ఏటీఎం ఏర్పాటు కోసం నిర్మాణం పనులకు చైర్మన్ భూమి పూజ చేపడతారన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ : ఇద్దరికి గాయాలు


గాయపడిన క్షతగాత్రులు

గోరంట్ల, జనవరి 2 : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. మంగళవారం రాత్రి మల్లెల గ్రామానికి చెందిన రామచంద్ర ద్విచక్ర వాహనంలో రెడ్డిచెరువుకు వస్తుండగా తాటిమేకలపల్లికి చెందిన శ్రీనివాసులు గోరంట్ల నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనం వెళ్లూ రెడ్డిచెరువు మలుపు వద్ద ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో రామచంద్రను మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు.

బైక్ అదుపుతప్పి కిందపడి...

అలాగే మండలంలోని హిందూపురం ప్రధాన రహదారిలో గుమ్మయ్యగారిపల్లి వద్ద స్పీడ్ బ్రేకర్లు దాటుతుండగా మంగళవారం ద్విచక్రవాహన ప్రమాదంలో రామకృష్ణారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. గోరంట్ల మండలం వడిగేపల్లికి చెందిన రామకృష్ణారెడ్డి గోరంట్ల నుంచి స్వగ్రామానికి బుల్లెట్‌లో తిరుగు ప్రయాణం అవుతుండగా అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మార్కెట్ సర్కిల్‌లో ట్రాఫిక్ అస్తవ్యస్తం

పెనుకొండ, జనవరి 2 : పట్టణంలోని మార్కెట్ సర్కిల్ నుంచి దర్గా సర్కిల్ వరకు ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ సర్కిల్‌లోని కృష్ణదేవరాయల విగ్రహం చుట్టూ రోడ్లపైనే పూలు, పండ్లు, దుకాణాలు ఏర్పాటు చేయడంతోపాటు దర్గా సర్కిల్ వరకు రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్ల దుకాణాల ఉన్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య నెలకొంది.



నడిరోడ్డుపై ఉంచిన ద్విచక్ర వాహనాలు

డిజిటల్ తరగతుల ప్రారంభం

పెనుకొండ రూరల్, జనవరి 2 : విద్యార్థులకు సాంకేతిక విద్యను అందజేయాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే బీకే పార్థసారథి మండలంలో ఒక్కో ఆదర్శ పాఠశాలకు ఒక్కో డిజిటల్ తరగతులు ప్రారంభించారు. మంగళవారం మండలంలోని గుట్టూరు ఆదర్శ పాఠశాలలో డిజిటల్ తరగతులను ఆయన ప్రారంభించారు. ఎంఈఓ ఆంజనేయులునాయక్, సర్పంచ్ శ్రీదేవి, సూర్యనారాయణ, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్‌ను మరమ్మతు చేపట్టండి

పుట్టపర్తి రూరల్, జనవరి 2 : పట్టణ నడిబొడ్డున డ్రైనేజీ ఛాంబర్ పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తోంది. సోమవారం ఛాంబర్ నుంచి మురికినీరు పొంగి పొర్లుతుండటంతో శుభ్రం చేయడానికి రంధ్రాన్ని పగలగొట్టారు. అయితే దానికి మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేయడంతో నిత్యం వేలాది మంది తిరిగే రహదారిలో పాదచారులు ఎవరైనా చూడకుండా అందులో కాలు పెడితే ప్రమాదం జరగడం ఖాయమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ఓబుళదేవరచెరువు , జనవరి 2 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఎంపీపీ ఇస్మాయిల్, జడ్పీటీసీ ఓబుళరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాపురం, తుమ్మలకుంట్లపల్లి గ్రామాలలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. తుమ్మలకుంట్లపల్లి గ్రామంలో కొంత మంది డబ్బులు చెల్లించిన వారికే ఇళ్ళు, వ్యక్తిగత మరుగుదొడ్లు ఇస్తున్నారని అధికారులతో కొద్దిసేపు వాగ్వివాదానికి దిగారు. చివరకు అధికారులు సర్ధిచెప్పడంతో శాంతించారు. వెంకటాపురంలో 26 మహిళా సంఘాలకు రూ. 5.77 లక్షలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు 53 మందికి రూ. 63,600 లు తహసీల్దార్ ఎల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు నిజాం, ఏపీఎం నాగమణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్‌రాజు, ఏపీఓ మంజుల, సర్పంచు నాగిరెడ్డి, మండల కన్వీనర్ శంకర్‌నాయుడు, ఆర్‌ఐ వెంకటరెడ్డి, శర్మ, టీడీపీ ప్రధాన కార్యదర్శి జయచంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు నాగరత్నమ్మ, లలితమ్మ, డిప్యూటీ తహసీల్దార్ మహబూబ్‌పీరా, జేఈలు జమాల్ బాష, సంపత్‌కుమార్, హేమకుమార్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఆదిమూర్తి, నాయకులు సాంబశివారెడ్డి, నారపరెడ్డి, వెంకటేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఇస్మాయిల్

నల్లమాడ : మండలంలోని చారుపల్లి, ఎర్రవంకపల్లిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో గ్రామస్థులు సమస్యల పై వినతులు ఇచ్చారు. చారుపల్లి గ్రామసభలో తహసీల్దార్ అబ్దుల్‌హమీద్ అధ్యక్షత వహించారు. ఎర్రవంకపల్లిలో ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎర్రవంకపల్లి గ్రామంలో పింఛన్‌లు, రేషన్‌కార్డు, పక్కాగృహాలు, మరుగుదొడ్ల కోసం 50 మంది ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. చారుపల్లిలో 42 మరుగుదొడ్లు, ఫించన్‌లు పక్కా గృహాలు, రేషన్‌కార్డుల కోసం అర్జీలు ఇచ్చుకున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది సీమంతాలు నిర్వహించారు. గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న, పసుపు, కుంకుమ, పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ సాంబయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆనందమ్మ, ఏఈ హరిప్రసాద్ రెడ్డి, ఆర్‌టీసీ సిబ్బంది సీఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు : మండలంలోని పూలకుంటపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం జన్మభూమి - మాఊరు గ్రామసభలో సర్పంచు కాంతమ్మ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రారెడ్డి, తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామస్థుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మరుగుదొడ్ల కోసం, పింఛన్‌ల కోసం, పక్కా గృహాల కోసం, రేషన్‌కార్డుల కోసం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణమ్మ, జడ్పీటీసీ ఉమాదేవీ, గ్రామ కార్యదర్శి వనజ, హౌసింగ్ ఏఈ రాజేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ, ఏపీఓ మధుసూదన్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె సీమలను ప్రగతి వైపు నడిపిస్తా

- 11న బుక్కపట్నం చెరువు తెప్పోత్సవం - అర్హులందరికీ పింఛన్లు, పక్కాగృహాలు
- రూ.4.20 కోట్ల రహదారి ప్రారంభోత్సవంలో చీఫ్ విప్ పల్లె



రహదారిని ప్రారంభిస్తున్న చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి, కలెక్టర్ వీరపాండ్యన్

పుట్టపర్తి రూరల్, జనవరి 2 : మండలంలోని మారుమూల గ్రామాలైన అమగొండపాళ్యం, రాగప్పగారిపల్లెలను ప్రగతి వైపు పరుగులెత్తిస్తానని చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మంగళవారం మండలంలోని అటవీప్రాంతమైన అమగొండపాళ్యంలో సర్పంచ్ రంగమ్మ అధ్యక్షతన సభ జరిగింది. పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, ఈ నెల 11న బుక్కపట్నం చెరువు తెప్పోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లు, గృహాలు మంజూరు చేస్తామన్నారు. అంతకుమునుపు గ్రామ సరిహద్దులో పల్లెకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. రూ.4.20 కోట్లతో నిర్మితమైన రహదారిని చీఫ్ విప్ పల్లె, కలెక్టర్ వీరపాండ్యన్ ప్రారంభించారు. గ్రామంలో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. అమగొండపాళ్యం అటవీ ప్రాంతం నుంచి బొంతలపల్లికి రహదారి నిర్మాణానికి పరిశీలన జరపాలని అధికారులు కోరారు. సీఎం కృషి వల్ల ఈ నెల 7వ తేదీలోపు బుక్కపట్నం చెరువు నిండుతుందని, 11న సీఎం చంద్రబాబునాయుడిచే తెప్పోత్సవం నిర్వహిస్తామన్నారు. కలెక్టర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే గ్రామాలకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి జన్మభూమి-మాఊరు వేదిక అయిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1,003 పంచాయతీలు, 373 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. అంతకుముందు అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మోహన్, డీఎఫ్ఓ చంద్రశేఖర్, ప్రత్యేకాధికారి భరత్‌కుమార్, హౌసింగ్ ఈఈ చంద్రమౌళిరెడ్డి, ఆర్&బీ ఎస్‌ఈ, డీఈ, ఈఈలతో పాటు తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ సుబహాన్, వైస్ ఎంపీపీ బొమ్మయ్య, ఎంఈఓ వెంకటరమణనాయక్, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌కుమార్, టీడీపీ నాయకులు ఆదినారాయణరెడ్డి, శ్రీరామిరెడ్డి, రాచువారిపల్లి కేశవ, రంగనాథ్, వెంకటగారిపల్లి పుల్లప్ప, డీలర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం, జనవరి 2 : మండలంలోని కృష్ణాపురం, కొత్తకోట గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు సందేశం అనంతరం ఎంపీపీ చింతకాయల రవి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి, సర్పంచ్ నారాయణస్వామి, టీడీపీ నాయకులు అప్పస్వామి, సుబ్బారెడ్డి, గంగాధర్, సయ్యద్‌బాషా, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఈశ్వరయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ గోపాల్‌నాయక్, అధికారులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : మండలంలోని కేశాపురం, మైలసముద్రం పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ఆయా పంచాయతీల్లో 105 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఓబులపతి, ఎంపీపీ వాస్త్రీశ్రీనివాస్, తహసీల్దార్ వసంతకుమార్, ఎంపీడీఓ రఘునాథగుప్తా, ఏఓ సతీశ్‌బాబు, ఏఈ శ్రీనివాసులు, సర్పంచ్‌లు లక్ష్మీదేవమ్మ, లీలావతమ్మ, అధికారులు పాల్గొన్నారు. బుధవారం బైరాపురం, పోతులకుంట పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు.

పేదల సంతోషానికే చంద్రన్న కానుకలు



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి

పుట్టపర్తి, జనవరి 2 : ప్రతి పేదవాడి ఇంటిలో సంక్రాంతి వెలుగులు నింపడానికే పండుగను సంతోషంగా జరుపుకోవడానికి చంద్రన్న కానుకల పేరిట సరుకులు పంపిణీ చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని కోవెలగుట్టపల్లిలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను చైర్మన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కళావతి, నాయకులు సత్తెన్న, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం, జనవరి 2 : ప్రతి కుటుంబం సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందిస్తోందని ఎంపీపీ చింతకాయల రవి, సర్పంచ్ యశోద పేర్కొన్నారు. బుక్కపట్నంలో మంగళవారం ఎంపీపీ, సర్పంచ్ కానుకలను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని చౌకధాన్యపు దుకాణాల్లో సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాలు, సయ్యద్ బాషా, కిష్ట, చెన్నయ్య, రమేశ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో విలేకరి మృతి



నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఇస్మాయిల్

ఓబుళదేవరచెరువు, జనవరి 2 : మండలంలోని మామిళ్ళ కుంట్లపల్లికి చెందిన విలేకరి కృష్ణంరాజు(58) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల మేరకు కృష్ణంరాజుకు సోమవారం రాత్రి గుండె నొప్పి రావడంతో అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడన్నారు. ఆయన గతంలో వివిధ పత్రికలతోపాటు , టీవీ చానల్స్‌లో కూడ పనిచేశారన్నారు. భార్య, ముగ్గురు కుమార్తె ఉన్నారు. కృష్ణంరాజు మృతి పట్ల ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి ఫోన్ ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఎంపీపీ ఇస్మాయిల్, జడ్పీటీసీ ఓబుళరెడ్డి, వైస్ ఎంపీపీ ఇందిరమ్మ, స్థానిక సర్పంచు భాస్కర్ రెడ్డి తదితర నాయకులు కృష్ణంరాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

టీడీపీ పేదల పార్టీ : పల్లె



బుక్కపట్నం : మాట్లాడుతున్న చీఫ్ విప్ పల్లె

పుట్టపర్తి, జనవరి 2 : పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనే అంటూ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని 1, 2 వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పక్కాగృహాలు మంజూరైన పేదలకు పట్టాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. ఇంటి పట్టాలు, రేషన్‌కార్డులు, మరుగుదొడ్లు, పక్కాగృహాలు అర్హులందరికీ అందిస్తున్నానన్నారు. నియోజకవర్గానికి 10 వేల గృహాలు మంజూరు చేశామని అందులో పుట్టపర్తి పట్టణానికి 3,200 ఇచ్చామన్నారు, ఆరు నెలల్లో వీటిని పూర్తి చేస్తామన్నారు. నగర పంచాయతీలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.42 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, ప్రత్యేకాధికారి భరత్‌కుమార్, ఆర్డీఓ రామ్మోహన్, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఓబిలేశు, పీసీ.గంగన్న, డీటీ చంద్రకళ, హౌసింగ్ ఈఈ చంద్రమౌళిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండలంలోని మదిరేబైలు, నాయనవారిపల్లి, చిలకలగడ్డపల్లి గ్రామాలలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి గ్రామాల అభివృద్ధి, బడుగు, బలహీనులను అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతకాయల రవి, కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి, నాయకులు గంగాధర్, సయ్యద్‌బాషా, వారాదప్ప, చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

ఓబుళదేవరచెరువు , జనవరి 2 : స్థానిక పోలీసుస్టేషన్‌ను కదిరి డీఎస్పీ శ్రీలక్ష్మి తనిఖీ చేశారు. మండలంలోని శాంతిభద్రతలు, ఇతర సమస్యలను ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీసులు, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడినప్పుడే సులువుగా సమాచారం పొందవచ్చన్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఎస్పీతో పాటు నల్లమాడ సీఐ సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు. పోలీసులకు విధి నిర్వహణ పట్ల సలహాలు, సూచనలు అందించారు.



సిబ్బందికి సూచనలు అందిస్తున్న డీఎస్పీ శ్రీలక్ష్మి

నేడు నర్సినేకుంటకు మంత్రి రాక

అనంతపురం రూరల్, జనవరి 2: మండల పరిధిలోని నర్సినేకుంట గ్రామానికి బుధవారం రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత రానున్నారు. జన్మభూమి కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ చల్లాజయక్రిష్ణ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేస్తారన్నారు. మండలంలోని తెలుగుదేశం పా ర్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు. మండలం పరిధిలోని మూడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి-కార్యక్రమాలు కొనసాగనున్నాయి. నర్సినేకుంట, ఎ నారాయణపురం, చిన్నంపల్లి సభలు ఉంటాయి.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ చేసిన మంత్రి

రామగిరి,జనవరి2: మండలంలోని గంతిమర్రి గ్రామంలో స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. 5వ విడత జన్మభూమి-మాఊరుకు హాజరైన మంత్రి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పశువైద్య కేంద్రం, డ్వామా ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్, వైద్య కేంద్రాలను మంత్రి పరిశీలించారు. పశువైద్య కేంద్రం వద్ద దూడలకు నట్టల నివారణ మందు తాపించారు. పశువైద్యశాఖకు సంబంధించిన కార్యక్రమాల గురించి మాట్లాడారు. వైద్య కేంద్రం వద్దకు వచ్చినప్పుడు రోగులతో మంత్రి మాట్లాడారు. వృద్ధులకు పింఛన్ వస్తోందా, ఎవరు అందిస్తున్నారంటూ ప్రశ్నించగా, సీఎం చంద్రబాబునాయుడు అందిస్తున్నారని లబ్దిదారులు తెలిపారు. సంక్రాంతి పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవాలని సీఎం చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో మండలంలోని అన్నిశాఖల అధికారులు, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న మంత్రి పరిటాల సునీత, సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి

రామగిరి,జనవరి2: మండలంలోని పెనుబోలు గ్రామంలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, సీసీ రోడ్డును స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత మంగళవారం ప్రారంభించారు. ఎన్‌ఆర్‌జీఎస్, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, రూ.7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులకు స్వయంగా మంత్రి కేక్ తినిపించి అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న బాలామృతం, అన్న అమృతహస్తం గురించి విచారించారు. కేంద్రాల నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కుడి కాలువకు నీరు విడుదల


కాలువలో ప్రవహిస్తున్న నీరు

రాప్తాడు, జనవరి 2: పీఏబీఆర్ కుడి కాలువకు నీరు విడుదల చేయడంతో ఆ నీరు రెండు రోజుల క్రితం మండలంలోని సమీప గ్రామాలకు చేరుకున్నాయి. కుడి కాలువ ద్వారా నీరు మండలంలోని పుల్లలరేవు, గొందిరెడ్డిపల్లి, యర్రగుంట, బొమ్మేపర్తి, మరూరు, హంపాపురం, చెర్లోపల్లి తదితర చెరువులతోపాటు వంకలు, చెక్‌డ్యాంలు నీటి కుంటలకు కూడా జలకళ సంతరించుకోనున్నాయి. చెరువులకు నీరువస్తే సమీప వ్యవసాయ బోర్లలో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రిగ్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూరు, జనవరి 2: నార్పల మండల కేంద్రంలో ఇటీవల జరిగిన 9వ జోన్ గ్రిగ్స్ పోటీల్లో ముట్టాల జడ్పీ హైస్కూల్ విద్యార్థులు స్పోర్ట్స్ చాంపియన్ సాధించి సత్తాచాటుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున తెలిపారు. బాలికల విభాగంలో బీ లత, రేణుక, షషాద్, జ్యోతి, స్పందన, లాంగ్ జంప్, 400 మీటర్లు, 1500 మీటర్లు, పరుగు పందెంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి చాంపియన్ షిప్ సాధించినట్లు తెలిపారు. బాలికల వ్యక్తిగత చాంపియన్ షిప్ బి లత సాధించినట్లు తెలిపారు. బాలుర విభాగంలో భరత్ 1500 మీటర్లు పరుగుపందెంలో ప్రథమ స్థానం, 800 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానంలో నిలిచాడన్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపెద్దలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో గెలుపొంది ముట్టాల హైస్కూల్‌కు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీ జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్మభూమిలో విద్యార్థుల భాగస్వామ్యం

ఎస్కేయూ, జనవరి2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని ఎస్కేయూ రెక్టార్ ఆచార్యలజపతిరాయ్ పేర్కొన్నారు. మంగళవారం ప్రిన్సిపాల్ కార్యాలయంలో విభాగాధిపతుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రెక్టార్ మాట్లాడుతూ జన్మభూమి 12 రోజులు వర్శిటీలోని ఒక్కో విభాగం గ్రామాలలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడ్డి వెంకటరాజు, రాఘవేంద్రరావు, విభాగాధిపతులు ఆచార్యులు లక్ష్మయ్య, వెంకటనాయుడు, మల్లికార్జునరెడ్డి, రమణ, వేణుగోపాల్‌రావు, భాస్కర్, రవీంద్ర, నాగభూషణంరాజు, సుబ్బారావు, చింతాసుధాకర్, కృష్ణకుమారి, సరళకుమారి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌ను సందర్శించిన ఎల్‌బీ శ్రీరామ్


ఎల్బీ శ్రీరామ్‌కు భగవద్గీతను బహూకరిస్తున్న ఇస్కాన్ మేనేజర్

అనంతపురం టౌన్, జనవరి 2 : సినీనటుడు ఎల్‌బీ శ్రీరామ్ ఇస్కాన్ మందిరాన్ని సందర్శించారు. మంగళవారం అనంతకు విచ్చేసిన ఆయన నగర శివారులోని ఇస్కాన్ మందిరానికి చేరుకుని రాధా పార్థసారథులను దర్శించుకున్నారు. అనంతరం ఇస్కాన్ మేనేజర్ దామోదర్ గౌరంగదాస్ ఎల్‌బీ శ్రీరామ్‌కు భగవద్గీతను బహూకరించారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : మంత్రి

చెన్నేకొత్తపల్లి,జనవరి2: రాష్ట్రంలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మేలైన విద్యాప్రమాణాలను పెంపొందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని బసినేపల్లిలో మంగళవారం ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఉత్తర్వులను జారీ చేసిందని, త్వరలో నోటిఫికేషన్ కూడా వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండలాధ్యక్షుడు మారెప్ప, ప్రధానకార్యదర్శి రవీంద్రరెడ్డి, సభ్యులు కుమారస్వామి, బాబయ్య, కృష్ణమోహన్, రామాంజినేయులు, నాగభూషణ, చంద్రశేఖర్ ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

స్కూల్ అసిస్టెంట్ల(బీ.ఎడ్)అసోషియేషన్ క్యాలెండర్లను సీకేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరప్రసాద్ చేతులమీదుగా మంగళవారం అసోషియేషన్ సభ్యులు ఆవిష్కరింపచేశారు. క్యాలెండర్‌లను ఆవిష్కరించిన వారిలో ధర్మవరం తాలూకా ప్రధాన కార్యదర్శి అన్నంసుధాకర్, ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీనివాసులు, రేణుక రమణ, ఆనంద్, నారాయణ, మోహన్‌కుమార్, లక్ష్మీనరసింహులు, సత్యమయ్య, శకుంతల బాయి, భారతి, సుచరిత, సుజాత, లలితాదేవి, దరిత్రీదేవి, నల్లప్ప ఉన్నారు.

డ్రైవర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

అనంతపురం రూరల్, జనవరి 2: ఏపీఎస్‌ఆర్టీసీ గుత్తి డిపోలో అక్రమంగా సస్పెండ్ చేసిన డ్రైవర్ ప్రసాద్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు మంగళవారం సాయంత్రం సీ టీ ఎం గోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రీజనల్ కార్యదర్శి భాస్కర్ నాయడు మాట్లాడుతూ గత నెల 19న గుత్తి డిపోకు చెందిన బస్సు గుత్తి-కండ్లగూడూరు సర్వీసు చేయునప్పుడు లారీని ఓవర్ టేక్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి ఆపక్కకు తిప్పాడు. దీంతో బస్సు కొద్దిపాటి డ్యామేజ్ అయింది. దీనిపై ఎలాంటి పోలీస్ కేసునమోదు కాలేదన్నారు. డిపో మేనేజర్ ఉన్నఫలంగా డ్రైవర్‌ను సస్పెండ్ చేశారన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

రాప్తాడు, జనవరి 2: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగభూషణం, ప్రత్యేకాధికారి గురుమూర్తి తెలిపారు. మంగళవారం మండలంలోని పాలచెర్ల, బోగినేపల్లి గ్రామాల్లో 5వ విడుత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.... గ్రామాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమం చేపట్టారన్నారు. అన్నిశాఖల అధికారులు గ్రామసభలకు హాజరవుతారని, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో అందిస్తే వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీఓ చెన్నకేశవులు, ఎంఈఓ మల్లికార్జున, హౌసింగ్ ఏఈ వెంకటేష్, ఏపీఎం గోపాల్, సర్పంచులు పార్వతమ్మ, సుధానందరెడ్డి, ఎంపీటీసీలు రమాకాంతమ్మ, టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, నాయకులు లక్ష్మినారాయణ, ఇంద్ర, నారాయణ, రమేష్, రాము, నాగప్ప, ముత్యాలప్ప పాల్గొన్నారు.


రాప్తాడులో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగభూషణం

ఆత్మకూరులో: మండల పరిధిలోని పీ సిద్దరాంపురం, పీ యాలేరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిచారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ప్రజలకు వివరించారు. ప్రజలు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పశువైద్య శిబిరంతోపాటు మండల వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథచారి, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీఓ ఆదినారాయణ, ఏఈ శివయ్య, ఎంపీపీ మారెక్క, జడ్పీటీసీ సభ్యుడు కుళ్లాయప్ప, సర్పంచులు లక్ష్మి, సావిత్రమ్మ, అధికారులు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్‌లో : ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రజాప్రతినిధులు నాయకులు పేర్కొన్నారు. మంగళవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సోములదొడ్డిలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమనాకి జడ్పీటీసీ వేణుగోపాల్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ పాముదాయి వెంకటేష్, ఎంపీపీ మాధవి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపీడీఓ ఓబులమ్మ, ఏఓ వాసుప్రకాష్, సర్పంచు వెంకటలక్ష్మి, పెద్దిరెడ్డి, ఎంపీటీసీలు నాగన్న, అక్కులప్ప, నాయకులు గోపాల్‌రెడ్డి, నాగలింగారెడ్డి, వీరనారప్ప, మల్లికార్జున, నాగరాజు, ఏపీఓ మురళి పాల్గొన్నారు.

కనగానపల్లిలో: మండలంలో 5వ విడత జన్మభూమి పండుగలా జరిగింది. ముక్తాపురంలో ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, కేఎన్.పాలెంలో తహసీల్దార్ కుమారస్వామి అధ్యక్షతన మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. అనంతరం సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీ కేంద్రాల్లో ముగ్గులపోటీలు, మ్యూజికల్‌చైర్స్, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మగీత, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నెట్టెం వెంకటేశు, కన్వీనర్ జోగి అంజినప్ప, సర్పంచ్ సూర్యశేఖర్‌రెడ్డి, నరసింహులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రిగ్స్ పోటీలు

నార్పల, జనవరి 2: మండల కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాల మైదానంలో గత మూడురోజులుగా జరిగిన బాలికల గ్రిగ్స్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీలకు దాదాపు 42 పాఠశాలల నుంచి విద్యార్థినులు హాజరయ్యారు. వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్, హ్యాండ్ బాల్, షెటిల్ తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు, ప్రోత్సాహక బహుమతులు సర్పంచు ఆకుల నాగలలిత చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, పీడీ నగేష్, నదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



జంతులూారులో గార్బేజ్ రిక్షా ప్రారంభిస్తున్న విప్

గార్బేజ్ రిక్షా ప్రారంభం

బుక్కరాయసముద్రం, జనవరి 2 : మండలంలోని జంతలూరు గ్రామ పంచాయితీలో చెత్తసేకరణకు మంజూరైన గార్బేజ్ రిక్షాలను విప్ యామినీబాల, జడ్పీటీసీ రామలింగారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పరిశుభ్రతే ధ్యేయంగా సిబ్బంది, సర్పంచు పనిచేయాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు..

చంద్రన్న బీమా నిరుపేదలకు వెలుగు

చంద్రన్న బీమా పథకం నిరుపేదలకు వరం లాంటిదని జడ్పీటీసీ రామలింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని జంతులూరు గ్రామంలో ఇటీవలే భవన కార్మికుడు నాగార్జన ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన రూ. 5లక్షల చెక్కును పంపిణీ చేశారు. వీటితో పాటు నాగలింగా అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబానికి రూ.2లక్షల చెక్కును పంపిణీ చేశారు.. కార్యక్రమంలో ఏపీఎం నారాయణస్వామి, సర్పంచ్ రామానాయుడు, డీలర్ వెంకటనాయుడు, టీడీపీ నాయకులు మారెన్న పాల్గొన్నారు.

అన్నదమ్ముల ఘర్షణ

▸▸ **ఇద్దరిపై కేసు నమోదు**

గార్లదిన్నె, జనవరి 2: మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో భూమి విషయంపై మంగళవారం అన్నదమ్ములు ఘర్షణ పడ్డారు. ఎస్ఐ రాంప్రసాద్ తెలిపిన వివరాలివి. కమలాపురం గ్రామానికి చెందిన బోయ చంద్రనారాయణ, రాజు, సూర్యనారాయణలు ముగ్గురు అన్నదమ్ములు. భూమి పంపకాల్లో ఘర్షణ పడ్డారు. దీంతో సూర్యనారాయణ, రాజులు ఇద్దరు కలిసి వారి అన్న బోయ చంద్రనారాయణ, వదిన రమాదేవిలపై దాడి చేశారు. ఈ దాడిలో చంద్రనారాయణ, రమాదేవి దంపతలు గాయపడ్డారు. బాధితులను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు రాజు, సూర్యనారాయణలపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ రాంప్రసాద్ తెలిపారు.



యల్లనూరు, పుట్లూరులో అధికారులతో వాగ్వాదం, కల్లూరులో జాబ్‌కార్డుల పంపిణీ, బుక్కరాయసముద్రంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న విప్ యామినీబాల

ప్రజల చెంతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు : విప్

శింగనమల, జనవరి 2: గ్రామాల్లో మౌలిక సమస్యల పరిరష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమం నిర్వహించి అర్హులకు న్యాయం చేస్తామని ప్రభుత్వ విప్ యామినీబాల పేర్కొన్నారు. మండలంలోని రాచేపల్లి, తరిమెల గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్ యామినీబాల, జడ్పీటీసీ షాలిని, ఎంపీపీ అమృత హాజరయ్యారు. మొదట ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా లబ్దిచేకూరుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఐసీడీఎస్ అధికారులు నిర్వహించిన సామూహిక సీమంతాలు, పౌష్టికాహారం స్టాల్స్, మెడికల్ సిబ్బంది ఉచిత క్యాంపులు పరిశీలించారు. అనంతరం విప్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరికి అర్హత ఉంటే రేషన్‌కార్డులు,పింఛన్లు, మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు ఆదినారాయణ, గంగన్న, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ ఆర్ జయరాములు, ఏఓ సత్యనారాయణ, ఏపీఓ ఓబన్న, సీడీపీఓ వనజ అక్కమ్మ, ఎంఈఓ చంద్రాయుడు, జేఈలు లత, ప్రసాద్, శ్రీనివాసులు, గంగాధర్, డాక్టర్లు రమణానాయక్, ఆంజనేయులు నాయక్, వినోద్, క్రిష్ణవేణి, టీడీపీ నాయకులు డేగల కృష్ణమూర్తి, దండు శ్రీనివాసులు, పెద్దిరెడ్డి, ఆదినారాయణ, రంగారెడ్డి, విజయ్, సంజీవరాయుడు, పుల్లయ్య, ఖాదర్ చితంబరదొర, మసూల చంద్రమోహన్, దాసరి గంగాధర్, చంద్రాయుడు, రవీంద్రరెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

జన్మభూమిలో వాగ్వాదం

పుట్లూరు : మండలంలోని కోమటికుంట్ల, ఏ కొండాపురం గ్రామాల్లో మంగళవారం తొలిరోజు జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. పలు సమస్యలపై అధికారులతో ప్రజలు వాగ్వాదపడ్డారు. కోమటికుంట్లలో ఉద్యానవనశాఖలో నీటి బిల్లుల విషయంలో తమ గ్రామాన్నే పక్కన పెట్టారంటూ రైతులు వాపోయారు. అధికారుల నిర్లక్ష్యంతో కొందరికి పింఛన్లు ఇవ్వలేదంటూ కొందరు వృద్ధులు వాగ్వాదానికి దిగారు. కానిస్టేబుల్ నాయక్ కల్పించుకొని వృద్ధులకు సర్దిచెప్పారు. అనంతరం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఏ కొండాపురంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో లోప పోషకాలు ఉన్న పిల్లలకు రాగి జావను అందించారు. పశు వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లన్న, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయాధికారి అన్వేష్, ఏపీఓ గంగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్రీనివాసులు, అంగన్వాడీ వర్కర్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ ఫలాలు

గార్లదిన్నె, జనవరి 2: ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ ఫలాలను అర్హులందరికి అందిస్తామని జడ్పీటీసీ సభ్యురాలు విశాలాక్షి పేర్కొన్నారు. మండలంలోని ఇల్లూరు, కల్లూరు గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్రికల్చర్ జేడీ శ్రీ రాం మూర్తి, హార్టికల్చర్ డీడీ సుబ్బరాయుడు, టీడీపీ జిల్లా నాయకులు ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నాగరాజు ముఖ్య అథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అర్హులైన పేదలందరికి ఎన్టీఆర్ గృహాలు మంజురు చేశామన్నారు. చంద్రన్న బీమా పథకం పేదలకు భరోసా ఇస్తోందన్నారు. త్వరలోనే ఇళ్లులేని పేదలను గుర్తించి స్థలాలతో పాటు ఎన్టీఆర్ గృహాలు మంజురు చేస్తొన్నారు. అనంతరం ఉపాధి కూలీలకు నూతన జాబ్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఈరా నాయక్, సర్పంచులు సరస్వతి, వడ్ల సుంకమ్మ, మండల కన్వీనర్ జయరాం, ఇల్లూరు రామాంజినేయులు, వడ్లరాము, సుంకన్న, వన్నూర్, శేఖర్, తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ వనజాక్కమ్మ, ఏఓ శ్రీనాథ్‌రెడ్డి, ఏఈఓ కిష్టవేణి, ఆర్‌డబ్ల్యుఎస్, ట్రాన్స్‌కో ఏఈలు చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరీ, ఆర్‌ఐ మునీంద్ర, ఖాజామెద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాగా మండలంలోని ముంటిమడుగు, కొప్పలకొండ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

బుక్కరాయసముద్రం, జనవరి 2: ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమేజన్నభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు విప్ యామినీబాల పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని నీలంపల్లి, జంతులూరు గ్రామాల్లో తొలి రోజు జన్నభూమి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహిస్తున్న జన్నభూమి కార్యక్రమం ద్వారా అధికారులే గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. జన్నభూమిలో వచ్చిన ప్రతి అర్జీని అధికారులు ఆన్‌లైన్ నమోదు చేసి వాటిని పరిష్కరిచాలని సూచించరు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట కార్యదర్శి ఆలం నరసానాయుడు, జడ్పీటీసీ రామలింగారెడ్డి, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతినేని శ్రీధర్‌బాబు, మండల టీడీపీ కన్వీనర్ అశోక్‌కుమార్,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పసుపుల హనుమంతురెడ్డి,, ఎంపీడీఓ ప్రదీప్, తహసీల్దార్ రామక్రిష్ణ, ఏఓ చిన్నమ్మ, గ్రామ సర్పంచ్ రామానాయుడు పాల్గొన్నారు.

నార్పల, జనవరి 2: గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ ఆలం శిరీషా పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నాయనపల్లి, వెంకటాంపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఆమెతో పాటు ఎంపీపీ ఆకుల అరుణ హాజరయ్యారు. రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ ఇళ్ళు, పింఛన్లు, అంత్యోదయ కార్డులు తదితర సమస్యలపై 167 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ సాల్మాన్‌రాజ్ తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్‌బాబు, వ్యవసాయాధికారి వెంకట్‌కుమార్, హౌసింగ్ ఏఈ జయచంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోనాయక్, వైస్ ఎంపీపీ తిప్పన్న, ఏపీఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీసిన గ్రామస్థులు

యల్లనూరు, జనవరి 2 : మండలంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వెంకటాంపల్లి గ్రామంలో తమ సమస్యలు తీర్చాలంటూ అధికారులను గ్రామస్థులు నిలదీశారు. గ్రామంలో విద్యుత్తు సమస్య, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు, హార్టికల్చర్ బిల్లులు అందలేదని, ఇందుకు సంబంధించిన అధికారులు ఎందుకు గ్రామసభకు హాజరుకాలేదని అధికారులపై మండిపడ్డారు. వెంకటాంపల్లి, నీర్జాంపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడానికి ఎంపీడీఓ అధ్యక్షతన, నీర్జాంపల్లికి తహసీల్దార్ నాగరాజు అధ్యక్షతన వెంకటాంపల్లికి వెళ్లారు. తొలిరోజు కావడంతో వెంకటాంపల్లిలో గ్రామసభ ఆలస్యంగా ప్రారంభమైంది. అప్పటికే గ్రామసభ వద్దకు వచ్చిన గ్రామస్థులు విద్యుత్తు, హార్టికల్చర్, ఎంపీడీఓ రాలేదని తెలిసి ఈ అధికారులు ఎందుకు రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. నాలుగు నెలల నుంచి గ్రామంలో లోవోల్టేజీ సమస్య రైతులను వేదిస్తోందన్నారు. అన్నిచోట్ల వ్యవసాయానికి పగలే విద్యుత్తు సరఫరా అవుతుంటే తమ గ్రామానికి ఎందుకు రాత్రివేళల్లో ఇస్తున్నారని తహసీల్దార్‌తో వాదించారు. ఈ విషయం తనకు తెలియదని, ట్రాన్స్‌కో అధికారులను అడిగి తెలుసుకుంటానని తెలిపారు. ఆసమయంలో అక్కడికి వచ్చిన ట్రాన్స్‌కో అధికారులపై మా గ్రామంలో లోవోల్టేజీ సమస్య ఎన్నిరోజుల నుంచి ఉన్నదనే విషయం నీకు తెలుసు కదా, ఉన్నతాధికారులకు ఎందుకు తెలపలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్తపల్లి సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్తు సరఫరా కావాల్సి ఉండగా కడప జిల్లా నుంచి ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు.

చిన్నపిల్లలు.. పెద్ద సాయం

▸▸ **వాటర్‌ప్లాంట్ కోసం అమెరికాలో రూ.6 లక్షల విరాళాల సేకరణ**

పుట్లూరు, జనవరి 2 : ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. అవ్వాతాతల ఊరిని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఒక చిన్న ట్రస్టును ఏర్పాటు చేశారు చిన్నారులు షాలిక, త్విశ, మెషికలు. ఈ ట్రస్టులో తోటి విద్యార్థులను సభ్యులుగా చేర్చుకొన్నారు. అమెరికాలో తల్లి సుజాత, తండ్రి మల్లికార్జునరెడ్డిల కుమార్తె షాలిక తన తోటి స్నేహితులతో అమెరికాలో జరిగే వివిధ ఎగ్జిబిషన్ల వద్ద స్టాల్స్ ఏర్పాటుచేసి చాక్లెట్లు, బిస్కెట్లు, ఇతర తిండి పదార్థాలు అమ్ముతూ వచ్చిన డబ్బులతో పాటు మన తెలుగు ఇళ్ల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించారు. ఆ డబ్బుతో పుట్లూరులో రూ.6 లక్షల విలువైన వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. మంగళవారం ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ పుల్లన్న మాట్లాడారు. ఎక్కడికి వెళ్లినా తన దేశాన్ని గుర్తు చేసుకొని ఏమైనా చేయాలన్న సంకల్పంతో ఈ చిన్నారుల ప్రయత్నం అభినందనీయమన్నారు. రూ.6లక్షలు వసూలు చేయడం, ప్రజల అవసరాల నిమిత్తం వాటర్‌ప్లాంట్ నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. మరికొంత మంది ఎన్నారైలు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పుట్లూరు గ్రామంలో ఫ్లోరైడ్



వాటర్‌ప్లాంట్ ప్రారంభం అనంతరం నీటిని పట్టిస్తున్న చిన్నారులు

ఎక్కువగా ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయం గ్రహించామన్నారు. భూమిరెడ్డి ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. డంపింగ్‌యార్డు, రోడ్డుకిరువైపులా చెట్లు నాటడం వంటి మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాయలసీమ జిల్లాల్లో పది గ్రామాలను ఈ ట్రస్టు కింద ఎంపిక చేస్తున్నామని, మొదటగా పుట్లూరులో ప్రారంభించామన్నారు. ఆదర్శ పాఠశాలలో పిల్లలకు టూత్‌పేస్టులు, బ్రష్‌లు అందించారు. అనంతరం చిన్నారులను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీదేవి, స్వచ్ఛభారత్ ఇన్‌చార్జ్ ఆనందప్రసాద్, ట్రస్టు సభ్యులు భూమిరెడ్డి నాగార్జునరెడ్డి, ఎంపీటీసీ సునిత, రాఘవరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, కేశవరెడ్డి, రామచంద్రారెడ్డి, సర్పంచులు రామక్రిష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కాగా చిన్నారి షాలిక మాట్లాడుతూ నేను అమెరికాలో పుట్టి పెరిగినా ఇండియా అంటే చాలా ఇష్టమన్నారు. మా అవ్వాతాతల ఊరితో సేవా కార్యక్రమాలు మొదలు పెట్టాలనుకొని వాటర్ ప్లాంట్ ప్రారంభించినట్లు చెప్పారు.

తాడిపత్రి

తాడిపత్రి - యాడికి - పెద్దపప్పూరు - పెద్దవడుగూరు



దొంగ అరెస్టు

తాడిపత్రిటౌన్, జనవరి 2 : గతంలో జరిగిన ఒక దొంగతనం కేసుకు సంబంధించి మంగళవారం షేక్ అల్లు(19)ను పోలీసులు అరెస్టుచేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు ఎస్‌ఐ శివప్ప వివరాలు వెల్లడించారు. గతంలో పట్టణంలో జరిగిన దొంగతనం కేసులో కడప జిల్లా పులివెందులకు చెందిన షేక్ అల్లు నిందితుడన్నారు. మంగళవారం అతన్ని అరెస్టుచేసి రూ.60వేల విలువచేసే 1200 గ్రాముల వెండి, 1400 గ్రాముల కంచు వస్తువులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఎమ్మెల్యే సమాచారం

తాడిపత్రి, జనవరి 2 : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి బుధవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

తాడిపత్రి

బీహెచ్ మహల్ : ప్రోజెక్ట్ జడ్ (సెల్ ఫోన్ :08558 222772)
లక్ష్మీనారాయణ : ఎంసీఏ (సెల్‌ఫోన్: 984895 7005)
విజయలక్ష్మి: ఒక్క క్షణం (సెల్‌ఫోన్: 08558- 223078)
వరలక్షి: రాజా ది గ్రేట్ (సెల్‌ఫోన్:08558- 223078),
జయలక్ష్మి: 2 కంట్రీస్ (సెల్‌ఫోన్: 08558- 223078)
సాయి తేజ: హలో (సెల్‌ఫోన్: 08558 -221100),
దాదా: ఆక్సిజన్

యాడికి

లక్ష్మీప్రియ: జై లవ కుశ (సెల్‌ఫోన్: 90592 90284)

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	10	బీరకాయలు	30
పచ్చిమిర్చి	15	బీన్స్	50
వంకాయలు	15	కాకర	34
లావుమిర్చి	30	మొట్టికాయలు	36
ఎర్రగడ్డలు	40	క్యాబేజీ	25
ఆలుగడ్డలు	15	బీట్‌రూట్	30
బెండ	30	క్యారెట్	50

చికెన్ ధరలు

మటన్	440
చికెన్	170
నాటుకోడి	300
చేపలు	120
కోడిగుడ్లు (100)	445

గ్యాస్ సమాచారం

ఇండేన్	350
హెచ్‌పీ గ్యాస్	340

విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

ఎస్కేయూ, జనవరి2 : ఎస్కేయూలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐక్యవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలోనాయకులు జాన్సన్‌బాబు, జయచంద్రారెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

అనంతపురం టౌన్, జనవరి 2 : స్థానిక నాల్గవ రోడ్డు చివరన రంగస్వామి నగర్ నందు వెలసిన ననకోట ముత్యాలమ్మ ఆలయ 16వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త టీవీ నారాయణస్వామి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, సామూహిక కుంకుమార్చనలు, అదేరోజున మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేస్తామన్నారు.





రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు, ధర్నా చేస్తున్న కాలనీవాసులు

మురుగునీరు రోడ్డుపైకి వస్తున్నా పట్టించుకోరా?

» హరిజనవాడ కాలనీవాసుల ధర్నా

తాడిపత్రిటౌన్, జనవరి 2 : స్థానిక నందలపాడులోని హరిజనవాడలో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగారు. మూడు, నాలుగు నెలల నుంచి మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదంటూ మంగళవారం పప్పూరు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ డ్రైనేజీ లీక్ కావడం వల్ల మురుగునీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తోందన్నారు.

దీనివల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ ఇళ్లలో ఉండలేకపోతున్నామన్నారు. పలువురు అనారోగ్యంతో ఆస్పత్రి పాలవుతున్నారన్నారు. మూడు నెలల నుంచి మున్సిపల్ అధికారులకు చెబుతున్నా ఇదిగో అదిగో వస్తాం అంటున్నారే పట్టించుకోవడంలేదని వాపోయారు.

ఇప్పటికైనా స్పందించి రోడ్డుపై మురుగునీటిని తొలగించి, అండర్‌డ్రైనేజీని బాగు చేయాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ రాజా, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

'శాంతిభద్రతల పరిరక్షణలో మహిళల భాగస్వామ్యం'

తాడిపత్రి, జనవరి 2 : పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో మహిళలు భాగస్వామ్యం కావాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్ బాషా తెలిపారు. పట్టణంలోని రజకవీధిలో మంగళవారం పోలీస్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం నుంచి మట్కా, పేకాట, గాంబ్లింగ్ వంటి అసాంఘిక శక్తులను పారదోలాలంటే మహిళలు కీలకపాత్ర వహించాలన్నారు. పట్టణంలో జరిగే ఏ సంఘటన అయినా పోలీసులకు ముందస్తు సమాచారం అందించాలని కోరారు. దీనివల్ల ఘర్షణలు పూర్తిగా నివారించవచ్చన్నారు. మహిళలు కూడా పిల్లలు, కుటుంబసభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలు చెబితే తప్పరిసనిగా పురుషులు, పిల్లలు వింటారని తెలిపారు. సీఐ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల సంరక్షణ కోసం పోలీసులు ముందుంటారన్నారు. తమకు జరిగిన అన్యాయాలను ఏ సమయంలోనైనా తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా పోలీసులకు శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యాలకాపాల నిర్మూలనకు సహాయ సహకారాలందించాలన్నారు. మీ భాగస్వామ్యం లేకుంటే శాంతిభద్రతలను పూర్తిస్థాయిలో అదుపులోకి తేలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ డీవీ కుమార్, ఎస్‌ఐలు రాఘవరెడ్డి, శ్రీధర్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిలాన్‌బాషా

ఓపీ వైద్యసేవల బంద్ విజయవంతం

అనంతపురం వైద్యం, జనవరి 2 : లోక్‌సభలో ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లు-2017ను వ్యతిరేకిస్తూ మంగళవారం నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రుల తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓపీ ప్రత్యేక సేవలను స్వచ్ఛందంగా ఆయా ఆస్పత్రుల వైద్యులు బంద్‌చేశారు. సహకరించిన జిల్లా ప్రజలందరికి ఐఎంఏ భారత వైద్యుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

21న దళిత గ్రామ స్వరాజ్య యాత్ర

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి 2 : గ్రామాల్లో పేదలు, దళిత, గిరిజనులపై అన్యాయాలు, అక్రమాలు, దాడులు పెరుగుతున్నాయని వాటిని వ్యతిరేకిస్తూ ఈ నెల 21న పామిడి మండలం కర్రిమల గ్రామంలో దళిత గ్రామస్వరాజ్య యాత్ర నిర్వహిస్తున్నట్లు ఏపీ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా సంఘం జాతీయ అధ్యక్షుడు కల్లూరు చెంగయ్య హాజరవుతారన్నారు.

ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం

ఎస్కేయూ, జనవరి2 : ఎస్కేయూలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వహిస్తూ మరణించిన బంగి నారాయణ కుటుంబానికి మంగళవారం రూ. లక్ష రిజిస్ట్రార్ సుధాకర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నాన్‌టీచింగ్ సంఘం నాయకులు రామకృష్ణ, కేశవరెడ్డి, నాగయ్య, తిమ్మప్ప, లక్ష్మీకరబాబు, రమణారెడ్డి, నరసింహులు, వెంకటేష్ పాల్గొన్నారు.

పథకాలపై విద్యార్థుల అవగాహన

ఎస్కేయూ, జనవరి2 : ఎస్కేయూ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులు మంగళవారం మన్నీల గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిశేషయ్య, హెచ్‌ఎం స్నేహలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు తగ్గించాలంటూ సీపీఐ ధర్నా

తాడిపత్రి టౌన్, జనవరి 2 : చికెన్, మటన్, కూరగాయల ధరలను తగ్గించాలంటూ మంగళవారం సీపీఐ నాయకులు స్థానిక గాంధీకట్ట వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడాలేని విధంగా పట్టణంలో చికెన్, మటన్, కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. మటన్ ధర అయితే సామాన్యులు కొనలేనివిధంగా ఉందన్నారు. నిత్యావసర వస్తువులు సైతం తాడిపత్రిలోనే అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ప్రజలకు భారంగా ఉన్న చికెన్, మటన్, నిత్యావసర కూరగాయల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో సీపీఐ డివిజన్ కార్యదర్శి రంగయ్య, నారాయణరెడ్డి, వెంకటరాముడు, ఉమాగౌడు, ఆంజనేయులు, కదిర్, శివ, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.



చికెన్ సెంటర్ ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

రసాయనాలు కలిపిన నీరు తాగి గొర్రెల మృతి



మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న పశువైద్యాధికారి

పెద్దవడుగూరు, జనవరి 2 : మండలంలోని కిష్టిపాడు గ్రామానికి చెందిన గోవిందు, సుంకమ్మలకు చెందిన 12 గొర్రెలు విషద్రావకం తాగి మృతిచెందాయి. బాధితులు తెలిపిన వివరాలివి. అదే గ్రామానికి చెందిన బాషా అనే రైతు పంటకు పిచికారి చేసేందుకు యూరియా, విషద్రావకాన్ని కలిపి ఉంచి వ్యక్తిగత పనుల నిమిత్తం ఇంటికి వెళ్లాడు. గొర్రెల కాపర్లు నీటి కోసం గొర్రెలను తోట వద్దకు తీసుకెళ్లారు. తొట్టెలో ఉన్న విష ద్రావకాన్ని గొర్రెలు తాగి 12 మృతి చెందాయి. మిగతా వాటికి పశువైద్యాధికారి భారతి చికిత్స అందించారు. మృతిచెందిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు. మృతిచెందిన గొర్రెలకు రూ.4వేల మేర ఇన్సూరెన్స్ వస్తుందన్నారు.

సీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పుల్లన్న

యాడికి, జనవరి 2 : సీపీఎస్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని వెంగన్నపల్లి పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు పుల్లన్న ఎంపికయ్యారు. ఇటీవల అనంతపురంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. సీపీఎస్ వల్ల సుమారు 1.8లక్షల మంది ప్రభుత్వోద్యోగులు పెన్షన్ సౌకర్యాన్ని కోల్పోతున్నారన్నారు. సీపీఎస్ రద్దుకు భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పుల్లన్న ఎంపిక పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం ప్రకటించారు.

వైభవంగా రుద్రహోమం

తాడిపత్రిటౌన్, జనవరి 2 : స్థానిక శ్రీ బుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా రుద్రహోమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి విశేష అలంకరణ, ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అర్చకుల వేదమంత్రాల నడుమ రుద్రహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.



సంక్షిప్తం



జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ

నామనాంకపల్లిలో జాతర

పెద్దపప్పూరు, జనవరి 2 : మండలంలోని నామనాంకపల్లిలో మంగళవారం పెద్దమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పెద్దమ్మతల్లికి పూజలు చేశారు. అనంతరం జరిగిన విందులో పాల్గొన్నారు. ఎస్‌ఐ ఆంజనేయులు, మండల నాయకులు పాల్గొన్నారు.



పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు

చిన్నబజారులో పోలీస్ ఫుట్ పెట్రోలింగ్

తాడిపత్రిటౌన్, జనవరి 2 : పట్టణంలోని అల్లాబకాష్‌వీధి, చిన్నబజారు కాలనీలో మంగళవారం పట్టణ సీఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఆయా వీధుల్లో కాలినడకన తిరుగుతూ ప్రజలకు సోషల్ ఈవిల్స్, డయల్ 100, మహిళా రక్షక్, రోడ్‌సేఫ్టీ, పంచసూత్రాలు, ఎల్‌హెచ్ఎంఎస్ గురించి వివరించారు. ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేటపుడు ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ ద్వారా పోలీసులకు సమాచారమందిస్తే ఆ ఇంటికి దొంగల బారి నుంచి భద్రత కల్పిస్తామన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు శివప్ప, రాఘవరెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రమణ మహర్షి జయంతి

తాడిపత్రిటౌన్, జనవరి 2 : స్థానిక శ్రీరమణ మహర్షి ఆశ్రమంలో బుధవారం రమణ మహర్షి 138వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకుడు వీవీ బ్రహ్మం తెలిపారు. ఉదయం ప్రత్యేకపూజలు, ఆత్మవిచారణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం అంధులకు దుప్పట్ల పంపిణీ చేస్తామన్నారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఉంటాయని తెలిపారు. రాత్రి అనంతపురం నృత్య కళానిలయం సంధ్యామూర్తి ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.









తాడిపత్రి రజకవీధిలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం, కిష్టిపాడులో అధికారులతో గ్రామస్థుల వాగ్వాదం, యాడికిలో రేషన్‌కార్డుల పంపిణీ, పెద్దవడుగూరులో మాట్లాడుతున్న స్పెషలాఫీసర్

సమస్యల సత్వర పరిష్కారానికే జన్మభూమి-మాఊరు

తాడిపత్రిటౌన్, జనవరి 2 : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి తెలిపారు. జన్మభూమి-మాఊరు సభలు మంగళవారం పట్టణంలో ప్రారంభమయ్యాయి. అధికారులు నాలుగు బృందాలుగా 1, 3, 5, 7వ వార్డులో సభలు నిర్వహించారు. రజకవీధిలో జరిగిన సభలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ సభల్లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ హౌసింగ్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు కాలనీవాసుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ, కౌన్సిలర్లు డీవీ కుమార్, వలి, చల్లా రఘు, అధికారులు పాల్గొన్నారు.

'అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదు'

పెద్దవడుగూరు, జనవరి 2 : మండలంలోని కిష్టిపాడు గ్రామంలో స్పెషలాఫీసర్ రమాభార్గవి, ఎంపీడీఓ వెంకటాచలపతి మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలుకుబడి కలిగిన వ్యక్తులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలైన పింఛన్లు, రేషన్‌కార్డులు, నివాస గృహాలు మంజూరవుతున్నాయే తప్ప అర్హులైనవారికి అందడంలేదని గ్రామప్రజలు వాపోయారు. గత ఏడు సంవత్సరాలుగా పింఛను కోసం దరఖాస్తు చేసుకోవడమే తప్ప నేటికీ అందలేదని మహిళలు వాపోయారు. కిష్టిపాడు గ్రామంలో 113 దరఖాస్తులు వచ్చాయి. మేడిమాకులపల్లిలో తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 61 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మిడుతూరులో డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, ఈఓఆర్‌డీ అలివేలమ్మ జన్మభూమి కార్యక్రమం నిర్వహించగా పింఛను, రేషన్, హౌసింగ్ కోసం 26 దరఖాస్తులు వచ్చాయన్నారు. మొత్తం 200 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా మైకులు, ఇతర సదుపాయాలు లేక ఆలస్యంగా సభ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, కిష్టిపాడు గ్రామసర్పంచ్ దస్తగిరి, మిడుతూరు సర్పంచ్ మనోహర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రమేష్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ మెంబర్ చిరంజీవులు, అధికారులు పాల్గొన్నారు.

యాడికి, జనవరి 2 : ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీపీ వేలూరు రంగయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని వెంగన్నపల్లి, వేములపాడు గ్రామ పంచాయతీల్లో తహసీల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీఓ యోగానందరెడ్డి రెండు బృందాలుగా జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఆయా సభల్లో పాల్గొన్న ఎంపీపీ వేలూరు రంగయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.

రూపాయికే కిలో బియ్యం, ఐదు రెట్ల పింఛను, ఎన్టీఆర్ గృహాలు, చంద్రన్న బీమా యోజన, రైతు రుణమాఫీ, చంద్రన్న కానుకలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు. వేములపాడులో జరిగిన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సీఈఓ స్వరూపారాణి పర్యవేక్షించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్క్రీన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని ప్రజలు వీక్షించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి పవన్‌కుమార్, ఏఓ లీనావసుంధర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, డాక్టర్లు చందన, విజయలక్ష్మి, ప్రవీణ్, ఏపీఓ మద్దిలేటి, హౌసింగ్ ఏఈ రంగనాయకులు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐలు వాసుదేవరావు, భాస్కర్‌రెడ్డి, వేములపాడు సర్పంచ్ చంద్రకళ, వెంగన్నపల్లి సర్పంచ్ గిరెమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు, జనవరి 2 : మండలంలోని జూటూరు, ధర్మాపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం పలువురికి చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులను పంపిణీచేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ అనురాధ, స్పెషలాఫీసర్ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ జిలాన్‌బాషా, ఏఓ పద్మలత, ఎంఈఓ మాధవ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పంపిణీ

పెద్దవడుగూరు, జనవరి 2 : వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా మండలంలోని మొలకతాళ్ల గ్రామానికి చెందిన రైతు అనిల్‌కుమార్‌కు మినీ ట్రాక్టరును వ్యవసాయాధికారి రూఫస్‌రొనాల్డ్ మంగళవారం పంపిణీ చేశారు. రూ.4.83 లక్షల విలువ చేసే ట్రాక్టరును రూ.లక్ష సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందని ఏఓ తెలిపారు. ఈ ట్రాక్టర్ వల్ల పండ్లతోటల్లో ఉన్న గడ్డిని, వరి మడుల్లో వ్యవసాయ పనులు చేయడానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు.



రైతుకు ట్రాక్టర్‌ను అందజేస్తున్న వ్యవసాయాధికారి రూఫస్‌రొనాల్డ్

ప్రకృతి సేద్యంతో కందిలో అధిక దిగుబడులు





ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన కంది, విరగకాసిన కందిని చూపుతున్న రైతు ఆదెన్ననాయుడు

యాడికి, జనవరి 2 : ప్రకృతి సేద్యం ద్వారా కంది పంటను సాగుచేసి అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాడు మండలకేంద్రానికి చెందిన రైతు ఆదెన్ననాయుడు. ఈయన 11 ఎకరాల్లో ప్రకృతి సేద్యం ద్వారా కంది పంటను సాగుచేశాడు. విత్తనం విత్తేందుకు ముందే పొలమంతా జీవామృతాన్ని చల్లినట్లు తెలిపాడు. క్రిమిసంహారకాలుగా కషాయాన్ని వాడుతున్నట్లు, ఎటువంటి రసాయనాలను ఉపయోగించడంలేదని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉందని ఆయన తెలిపాడు. ఎకరాకు కనీసం 10 బస్తాలు కందులు దిగుబడి అవుతాయని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి లభిస్తోందని తెలిపాడు. గత రెండేళ్లుగా ఇదే విధానాన్ని అవలంభిస్తున్నానని, ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహకాలు అందిస్తే మరింత ఎక్కువమంది రైతులు సాగుచేస్తారని ఆయన తెలిపాడు.

లాభసాటిగా ఉంది
- ఆదెన్ననాయుడు, రైతు

ప్రకృతి సేద్యం లాభసాటిగా ఉంది. కృత్రిమ ఎరువులు, క్రిమిసంహారకమందుల ఖర్చు ఉండదు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటే చాలు. రసాయనాలు లేని సహజ పంటలు వస్తాయి. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వస్తోంది. ప్రకృతి సేద్యానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించాలి.

4న గంగాభవాని దేవస్థానంలో
తలనీలాల వేలం

తాడిపత్రి రూరల్, జనవరి 2 : మండలంలోని గంగాదేవిపల్లిలో ఉన్న గంగాభవాని దేవస్థానంలో ఈనెల 4న వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. తలనీలాలు పోగు చేసుకునేందుకు, టెంకాయలు విక్రయించుకునేందుకు, హోటల్ నిర్వహించేందుకు, వసతి గదుల నిర్వహణకు ఈ వేలం నిర్వహిస్తామన్నారు. పాల్గొనేవారు రూ.20వేలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దివ్యదర్శనానికి 200 మంది భక్తులు

వజ్రకరూరు, జనవరి 02: స్థానిక జనార్ధన వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి మంగళవారం భక్తులు దివ్యదర్శనానికి బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ దివ్యదర్శనానికి వెళ్తున్న 200 మంది భక్తులకు 4 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. నాలుగు రోజుల పాటు ఆలయాలను దర్శించుకుంటారన్నారు.



బయలుదేరుతున్న భక్తులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

» జన్మభూమి కార్యక్రమంలో ఆర్డీఓ మలోలా

కూడేరు, జనవరి 2: ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ మలోల పేర్కొన్నారు .మంగళవారం కూడేరు మండలం గొట్టుకూరు, కమ్మూరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మలోల మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందించామన్నారు. జన్మభూమి కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి మంచి వేధిక అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన కాశీరెడ్డి మాట్లాడుతూ.. దేవాదాయ భూమిని కొందరు ఆక్రమించి సాగుచేస్తున్నారని, ఆలయ అభివృద్ధికి మాత్రం పైసా కూడా ఖర్చుచేయడం లేదని ఆర్డీఓ దృష్టికి తీసుకొచ్చారు. రోడ్లు, తాగునీరు తదితర సమస్యల అధికారులు దృష్టికి తెచ్చారు. రామచంద్రాపురం చెరువుకు పూర్తిస్థాయిలో నీరు నింపాలని జల వనరుల శాఖ రాయలసమీ రీజన్ సీఈ జలందర్‌కు కొందరు గ్రామాల సమస్య వివరించారు. కుడి కాలువ ద్వారా నీటిని నింపుతామన్నారు. గొట్టుకూరు, కమ్మూరు గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. రుణమాఫీ బాండ్లను రైతులకు అందజేశారు. గొట్టుకూరు, క మ్మూరు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీ మంతాలు చేశారు. ఈకార్యక్రమంలో వారితోపాటు కమ్మూరు సర్పంచు పెనకచెర్ల కిష్టమ్మ, గొట్టుకూరు సర్పంచు వడ్ల సుంకమ్మ, ఎంపీటీసీలు లీలావతి, మండల స్పెషల్ ఆఫీసర్ కోదండరామమూర్తి, ఎంపీడీఓ రాజ మన్నార్, తహసీల్దార్ వసంతలత, ఎంఈఓ



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ మలోలా

చంద్రశేఖర్, ట్రాన్స్‌కో ఏఈ సుకుమార్, హౌసింగ్ ఏఈ రామమూర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ, నిర్మలామేరీ, ఏఓ నాగేంద్ర, డాక్టర్ దిలీప్‌కుమార్, రూరల్ ఎస్ఐ శివ, డాక్టర్ తిప్పయ్య, పీఆర్ఏఈ భరత్ భూషణ, వివిధ జన్మభూమి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

ఉరవకొండ: మండలంలోని బూదగవి, వెలుగొండ గ్రామాల్లో ఐదవవిడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకరత్నమ్మ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వ జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. బూదగవి గ్రామంలో ఇళ్లస్థలాలు ఇవ్వాలని అధికారులను గ్రామస్థులు నిలదీశారు. ప్రజల నుంచి అర్జీ లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివకుమార్, తహసీల్దారు అనిల్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్, పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, సర్పంచులు చిరంజీవి, రామలక్ష్మ, ఎంపీటీసీ అనంతమ్మ, డిప్యూటీ తహసీల్దారు నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జగ్గయ్య, హౌసింగ్ ఏఈ శివారెడ్డి పాల్గొన్నారు.

బెళుగుప్ప: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జడ్పీవైస్ ఛైర్‌పర్సన్ సుభాషిణమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామసాగరం, జీడిపల్లి గ్రామాల్లో ఐదవ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు లక్ష్మిదేవి, వెంకటనాయుడుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్, ఎంపీపీ తిరుపతమ్మ, వైస్ ఎంపీపీ తిమ్మప్ప, టీడీపీ నాయకులు ఉమా మహేశ్వరనాయుడు, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, కన్వీనర్ ప్రసాద్, ఎంపీటీసీ ఎర్రేగౌడ్ పాల్గొన్నారు. అనంతరం జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ వడ్డీ లేని రుణాలు, స్కాలర్‌షిప్‌ల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బియ్యంకార్డు, పింఛన్లు మంజూరుచేయాలంటూ పలువురు అర్జీలిచ్చారు. వెంటనే పునరావాస చర్యలు తీసుకోవాలంటూ జీడిపల్లి గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటాచలపతి, ఎంపీడీఓ సుధామణి, ఎంఈఓ తిరుపాల్‌రెడ్డి, ఏఓ పృథ్వీసాగర్, వైద్యాధికారి రాజేంద్రప్రసాద్, టీడీపీ నాయకులు ప్రతాప్ ఎరెడ్డి, ఎర్రిస్వామి, అశోక్, రాము, దామోదర్, హనుమన్న, రాము, అంజినయ్య, వెంకటేశులు, జగదీష్, తగ్గుపర్తి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

విడపనకల్లు, జనవరి 02: మండల పరిధిలోని చీకలగురికి, కొట్టాలపల్లి గ్రామాల్లో పశు వైద్యాధికారి నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పశువులకు టీకాలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. పశుపోషణ, జీవాల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. పశు వైద్యుల సలహాలతో పశువులకు వచ్చే వ్యాధులకు మందులు వాడాలన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విడపనకల్లు, జనవరి 02: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌చార్జి వైద్యాధికారి నారాయణమూర్తి పేర్కొన్నారు. మం డల పరిధిలోని చీకలగురికి, కొట్టాలపల్లి గ్రామంలో కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మురుగునీటి కుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, తదితర విష జ్వరాలు రాకుండా ఉండాలంటే దో మల నివారణ, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకుని చికిత్సలు పొందాలన్నారు.

డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకోండి

విడపనకల్లు, జనవరి 02: మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా పొందే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం రామేశ్వరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో డ్వాక్రా సంఘాల నిర్వహణపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ



సంక్రాంతి కానుకలను
ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ శంకరప్ప

ఉరవకొండ, జనవరి 2: మండల కేంద్రంలోని 16, 56 నెంబరు రేషను షాపుల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ యేళ్ల శంకరప్ప మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరూ సంతోషంతో సంక్రాంతి పండుగ జరుపుకోవాలన్న సదుద్ధేశ్యంతో సరుకులు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. అంబేడ్కర్‌నగర్‌లో సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, ప్యారం కేశవానంద, పట్టణ ఉపాధ్యక్షుడు ఎం రామాంజినేయులు, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

బెళుగుప్ప: ప్రతిఒక్కరు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చంద్రన్న కానుక ప్రవేశపెట్టిందని, పేదలకు ఈ కానుక వరంలాంటిదని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ సమీపంలో రచ్చకట్ట వద్ద లబ్ధిదారులకు మంగళవారం సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గోవిందరాజులు, టీడీపీ నాయకులు, ఎంపీటీసీ కెంచిరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ కేలండర్ విడుదల

వజ్రకరూరు, జనవరి 2: స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ ఎర్రిస్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఏపీటీఎఫ్ నాయకులు 2018 కేలండరు, డైరీని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ధనుంజయ మాట్లాడుతూ ఏపీటీఎఫ్ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాజేశ్, ప్రధాన కార్యదర్శి ఇమాంసాబ్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విషం కలిపిన గడ్డి తిని రెండు ఆవుల మృతి

» రూ. లక్ష నష్టపోయా: బాధితుడు

కూడేరు, జనవరి 2: మండల పరిధిలోని రామ చంద్రాపురం గ్రామానికి చెందిన యల్లప్ప అనే రైతుకు చెందిన రెండు ఆవులు విషపు గడ్డిని తిని మృతిచెందినట్లు బాధితులు తెలిపారు. మత జీవనాధారమైన ఆవులు తినే గడ్డిలో గుర్తుతెలియని వ్యక్తులు విషం కలపడంతోనే ఆ గడ్డిని తిని మృతిచెంది ఉంటాయని బాధితులు అనుమానం వ్యక్తం చేశారు. దాదాపు రూ.లక్ష విలువచేసే రెండు ఆవులు మృతిచెందడంతో ఆ రైతు బోరున విలపించారు. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధితుడు తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ

» మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 02: ప్రభుత్వ విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తుందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏపీటీఎఫ్, యూటీఎఫ్ కేలండర్లను వేర్వేరుగా విడుదల చేశారు. ఈ సదర్భంగా ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ మరిన్నీ పాఠశాలలో డిజిటల్ తరగతులను అమలు చేయడానికి కృషి చేస్తానన్నారు. డిజిటల్ తరగతులు జరుగుతున్న తీరుపైన ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు. సీపీఎస్ రద్దు కోసం అ సెంబ్లీలో ఉద్యోగుల తరపున మాట్లాడాలని ఉ పాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. యూటీఎఫ్ నాయకులు శాసనమండలి చీఫ్‌విప్ కేశవ్‌కు శాలువవేసి పూల మాలలతో సత్కరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ కేలండర్, డైరీలో ఉపాధ్యాయులకు సంబంధించిన జీఓలు, మార్గదర్శకాలతో డైరీ ము ద్రించామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపీటీఎఫ్ నాయకులు హనుమప్ప, సాకే భాస్కర్, భువనేశ్వర్ చౌదరి, ప్రసాద్, పాండురంగ, మనోహర్, కంబన్న, సలీం, ప్రభాకర్,



మోడల్‌టెస్ట్ పేపర్లను విడుదల చేస్తున్న పయ్యావుల కేశవ్

దాదాఖలందర్, యూ టీఎఫ్ నాయకులు సుధాకర్, రామప్ప చౌదరి, బండయ్య, లక్ష్మీనారాయణ, సంజీవ, శర్మాస్, నాగరాజు, ఉమాపతి, లక్ష్మన్న, రామచంద్ర, రం గస్వామి పాల్గొన్నారు.

మోడల్ పేపర్ల బుక్‌ను విడుదల చేసిన కేశవ్: యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లను శాసన మండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ విడుదల చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా టెస్ట్ పేపర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సుధాకర్, రామప్ప చౌదరి, గోపాల్, లక్ష్మీనారాయణ, బండయ్య, శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బెళుగుప్ప, డిసెంబరు 2 : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. తగ్గుపర్తికి చెందిన నరసింహులు, గోపాల్ ద్విచక్ర వాహనంలో బెళుగుప్పకు వెళుతుండగా, ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో నరసింహులుకు తీవ్రగాయాలు కాగా, గోపాల్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

పంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాసులు

ఉరవకొండ, జనవరి02: మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా టీ పెద్ద శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గుత్తి మండలం పెద్దొడ్డి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. పదోన్నతి పొంది గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా నియమితులయ్యారు.

అమ్మవారికి బోణాలు

కూడేరు, జనవరి 2: మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామాల్లో పెద్దమ్మ స్వామికి భక్తులు బోణాలు సమర్పించారు. పెద్దమ్మ జాతరలో భాగంగా మంగళవారం తెల్లవారుజాము నుండి భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. ప్రతి ఇంటి నుండి బోణాలతో వెళ్ళి మొక్కులు తీర్చుకున్నారు.

అనంతపురం

నేటి నుంచి సాయిగీతా జ్ఞానయజ్ఞ ప్రవచనాలు

అనంతపురం టౌన్, జనవరి 2 : షిరిడి సాయిబాబా సమాధి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని షిరిడి సాయి తత్వ ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు సాయిగీతా జ్ఞానయజ్ఞ ప్రవచనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయి మానస పుత్రుడు సాయివిశ్వచైతన్య స్వామి ప్రవచనాలు చేస్తారన్నారు. కొత్తూరు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రతిరోజు సాయంత్రం 6.30 నంచి 8.30 గంటల వరకు కార్యక్రమం సాగుతుందన్నారు.

సంక్షిప్తం

నేడు జన్మభూమి జరిగే డివిజన్లు ఇవే..

అనంతపురం కార్పొరేషన్, జనవరి 2 : నగరంలో రెండో రోజు జన్మభూమి- మా ఊరు కార్యక్రమం బుధవారం ఐదు డివిజన్లలో జరగనుంది. నగరంలోని 7వ డివిజన్‌లోని అర్బన్ హెల్‌సెంటర్ వద్ద, 15వ డివిజన్‌లో వివేకానంద పాఠశాలలో, 26వ డివిజన్‌లో ఊర్దూ పాఠశాలలో, 37వ డివిజన్ మదర్‌థెరీసా పాఠశాలలో 42వ డివిజన్‌లో ఆరో రోడ్డులోని శివాల యం సమీపంలో కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఓపీ వైద్యసేవల బంద్ విజయవంతం

అనంతపురం వైద్యం, జనవరి 2 : లోక్‌సభలో ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లు-2017ను వ్యతిరేకిస్తూ మంగళవారం నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రులతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓపీ ప్రత్యేక సేవలను స్వచ్ఛందంగా ఆయా ఆస్పత్రుల వైద్యులు బంద్‌చేశారు. సహకరించిన జిల్లా ప్రజలందరికి ఐఎంఏ భారత వైద్యుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

21న దళిత గ్రామ స్వరాజ్య యాత్ర

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి 2 : గ్రామాల్లో పేదలు, దళిత, గిరిజనులపై అన్యాయాలు, అక్రమాలు, దాడులు పెరుగుతున్నాయని వాటిని వ్యతిరేకిస్తూ ఈ నెల 21న పామిడి మండలం కర్రిమల గ్రామంలో దళిత గ్రామస్వరాజ్య యాత్ర నిర్వహిస్తున్నట్లు ఏపీ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం జాతీయ అధ్యక్షుడు కల్లూరు చెంగయ్య హాజరవుతారన్నారు.

ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం

ఎస్కేయూ, జనవరి2 : ఎస్కేయూలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వహిస్తూ మరణించిన బంగి నారాయణ కుటుంబానికి మంగళవారం రూ. లక్ష రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నాన్‌టీచింగ్ సంఘం నాయకులు రామకృష్ణ, కేశవరెడ్డి, నాగయ్య, తిమ్మప్ప, లక్ష్మీకరబాబు, రమణారెడ్డి, నరసింహులు, వెంకటేష్ పాల్గొన్నారు.

పథకాలపై విద్యార్థుల అవగాహన

ఎస్కేయూ, జనవరి2 : ఎస్కేయూ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులు మంగళవారం మన్నీల గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిశేషయ్య, హెచ్‌ఎం స్నేహలత, పాఠశాల సిబ్బంది, కళాశాల అధ్యాపకు లు రూప్లానాయక్, రాముడు, గోపి, గిబ్బన్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

ఎస్కేయూ, జనవరి2 : ఎస్కేయూలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐక్యవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలోనాయకులు జాన్సన్‌బాబు, జయచంద్రారెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

- ఆరు వేల ఇళ్ల నిర్మాణానికి సీఎంతో శంకుస్థాపన
- పారిపోవడం తెలియదు.. హామీలన్నీ నెరువేరుస్తాం
- జన్మభూమి-మా ఊరులో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి




అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, మేయర్ స్వరూప, చంద్రన్న కానుకల పంపిణీలు చేస్తున్న దృశ్యం

అనంతపురం కార్పొరేషన్, జనవరి 2 : సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమమని, దీనిని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. త్వరలో నగరంలో ఇళ్లు లేని వారి కోసం ఏహెచ్‌పీ స్కీం కింద ఆరు వేల ఇళ్లు నిర్మించి ఇస్తామని, దీనికి సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తామని తెలిపారు. ఇప్పటికే నగరంలో 13 వేల రేషన్‌కార్డులు పంపిణీ చేశామన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం మంగళవారం నగరంలోని 1, 12, 33, 25,45 డివిజన్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యేతోపాటు, మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, కమిషనర్ మూర్తి, వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవుళ్ల మురళి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దీన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ప్రజలు, అధికారుల చేత జన్మభూమి ప్రతిజ్ఞలను చేయించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్‌లోని నాగుల కట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికే సీఎం చంద్రబాబునాయుడు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి అధికారులు, ప్రజాప్రతినిదులను ప్రజల ముందుకు పంపుతున్నారన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నా... ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సీఎం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్‌లో ఇప్పటి వరకూ 13 వేల రేషన్‌కార్డులు అందిమచామన్నారు. మరో 2500 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని కూడా అందజేస్తామన్నారు. సుమారు రూ. 170 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, రూ. 190 కోట్లతో పైప్‌లైన్, 11 ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. నగరంలో ఇళ్లు లేని పేదల కోసం ఏహెచ్‌పీ స్కీం కింద 6 వేల ఇళ్లు నిర్మించి ఇస్తామని, దీనికి సీఎంతో శంకుస్థాపన చేయిస్తామన్నారు. తనకు పారిపోయే మనస్తత్వం లేదని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల చేతే శభాష్ అనిపించుకుంటానన్నారు. అంతుకుముందు మేయర్ స్వరూప మాట్లాడుతూ...గత ప్రభుత్వాలు ఏం చేయలేదన్నారు. తాము వచ్చిన మూడున్నరేళ్లలోనే ఒకటో డివిజన్‌లో రూ. 1.30 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. అదేవిధంగా నగరపాలక సంస్థ అధ్వర్యంలో అన్ని డివిజన్లలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అనంతరం జన్మభూమి జరిగిన ప్రాంతాల్లో ప్రజలకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, బాలామృతం పంపిణీ చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు జేఎల్ మురళి, కార్పొరేటర్లు లక్ష్మిరెడ్డి, లాలెప్ప, రంగాచారి, సరళ, హేమలత, విజయశ్రీ, ఆదినారాయణ, నటేష్ చౌదరి, సరిపూటి రమణ, లోక్‌నాథ్, సుదర్శన్, కో ఆప్షన్ సభ్యులు శివబాల, చంద్రశేఖరయ్య, క్రిష్ణకుమార్, మున్వర్, అడిషనల్ కమిషనర్ కృష్ణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, కార్యదర్శి జ్యోతిలక్ష్మి, ఈఈలు దుష్యంత్, నారాయణ, ఏసీపీ ఇషాక్, ఎంహెచ్‌ఓ ఆదిశేషు, టీడీపీ నాయకులు కొండయ్య, ఆదెన్న, మధుసూదన్‌గౌడ్, ఖాజా, బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్ పా ర్వతి, సులోచన, సుజాత, స్వప్న, క్రిష్ణవేణి, స్వామిదాస్, నారాయణస్వామి, గోపాల్, రవి పాల్గొన్నారు.

కబడ్డీ మాజీ ప్లేయర్ విశ్వనాథ్ చౌదరికి ఘన సన్మానం

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 2: అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీకి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్‌చౌదరి సేవలు అమోఘమని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఇండోర్ స్టేడియంలో వివేకనంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీఐగా పదోన్నతిపై వెళుతున్న అంతర్జాతీయ కబడ్డీ మాజీ ప్లేయర్ విశ్వనాథ్ చౌదరికి సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... రాయలసీమకే అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీ క్రీడకు వన్నెతెచ్చిన క్రీడాకారుడిగా విశ్వనాథ్‌చౌదరి సేవలు బేషఅని కొనియాడారు. అనంతరం విశ్వనాథ్‌చౌదరి మాట్లాడుతూ... క్రీడలు, క్రీడాకారులకు సాయం చేయడానికి ఎప్పుడైనా అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంత రం విశ్వనాథ్ చౌదరి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్, సీఐ సుబ్బరాయుడు, ఎస్‌ఐలు రాగిరామయ్య, రెడ్డెప్ప, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బాలమురళీకృష్ణ, నాగరాజు, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, బాస్కెట్‌బాల్ జిల్లా అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, హరికృష్ణ, పీడీ చంద్ర, వివిధ క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



విశ్వనాథ్‌చౌదరి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

రేపు ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

అనంతపురం టౌన్, జనవరి 2 : స్థానిక నాల్గవ రోడ్డు చివరన రంగస్వామి నగర్ నందు వెలసిన నసనకోట ముత్యాలమ్మ ఆలయ 16వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త టీవీ నారాయణస్వామి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, సామూహిక కుంకుమార్చనలు, అదేరోజున మధ్యాహ్నం భక్తులకు అన్నదాన వినియోగం, సాయంత్రం కన్యకల జ్యోతుల నడుమ అమ్మవారి నగరోత్సవంను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు విరివిగా వచ్చి అమ్మవారి కృపకు పాత్రులవాలని కోరారు.

నడిరోడ్డుపై చెత్తట్రాక్టర్

అనంతపురం సప్తగిరిసర్కిల్, (హౌసింగ్‌బోర్డు కాలనీ) జనవరి 1 : నిత్యం జనసంచారముండే ప్రాంతమది. పైగా పక్కనే చిన్నపిల్లల పార్కు, వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉంది. ఆ రెండింటికి మధ్యలో ఉన్న రోడ్డుపై నగరపాలక సంస్థ సిబ్బంది చెత్తట్రాక్టర్‌ను ఏర్పాటు చేశారు. నడిరోడ్డుపై చెత్త ట్రాక్టర్‌ను నిలపడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పైగా పక్కనే ట్రాన్స్‌ఫార్మర్, ఆ పక్కనే ఓ ప్రైవేటు పాఠశాల ఉంది. చెత్త వేసే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ తగుతుందేమోనని స్థానికులు భయోందోళనలకు గురవుతున్నారు. చెత్త ట్రాక్టర్ ఉంచడంతో పందులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో దుర్వాసన భరించలేకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



హౌసింగ్‌బోర్డులోని పార్కు పక్కన నడిరోడ్డుపై చెత్త ట్రాక్టర్

సిగ్నల్ పోల్‌ను ఢీకొట్టిన లారీ

అనంతపురం టౌన్, జనవరి 2: జిల్లా కేంద్రంలో కళ్యాణదుర్గం బైపాస్‌నందు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు నూతనంగా ఏర్పాటు చేసిన సిగ్నల్ పోల్‌ను ఎంహెచ్14ఏఎస్8257 నెంబర్ గల లారీ ఢీకొంది. దీంతో సిగ్నల్‌పోల్ పూర్తిగా నేలకొరగడంతోపాటు పోల్‌కు ఉన్న సిగ్నల్‌లైట్లు విరిగిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే లారీని వదిలేసి డ్రైవర్ పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కాకుండా ఉండేందుకు స్థానికుల సాయంతో లారీని రోడ్డుపక్కకు నెట్టించారు. కాగా మూడురోజుల క్రితమే పోలీసులు ఈ సిగ్నల్‌పోల్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం లారీ ఢీకొనడంతో పోల్ ప్రారంభానికి కూడా నోచుకోకముందే విరిగిపోయింది.

30న నాయీబ్రాహ్మణుల మహాసభ

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి2 : నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 30న నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని బెంజిసర్కిల్ నందు నాయీబ్రాహ్మణ మహాసభ నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా నాయకులు మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. నాయీబ్రాహ్మణులు దుర్భర జీవితాలు గడుపుతున్నప్పటికీ ప్రభుత్వాలు చర్యలు చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, నరసింహులు, విజయభాస్కర్, శీనా, నాగరాజు, ఓబులేసు, అశోక్, శివశంకర్, చంద్ర పాల్గొన్నారు.

సంక్షిప్తం

రేపు నగరంలో శాంతి ర్యాలీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి 2 : నాలుగు రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో మసీదులో మౌజన్‌గా దైవసేవ చేస్తున్న ఫారూక్‌ను దుండగులు హత్య చేయడం దుర్మార్గపు చర్య అని ముస్లిం, మైనార్టీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ, కాంగ్రెస్, వైసీపీ, ప్రజాసంఘాలు, ముస్లిం సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మసీదులోకెళ్లి ఫారూక్‌ను హత్య చేయడం, ఖురాన్ పవిత్ర గ్రంథంను తగలపెట్టడం శోచనీయమన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులు, ఆదివాసీలు, క్రిష్టియన్, ముస్లిం, మైనార్టీలపై దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. హత్యకు నిరసనగా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో 4న నగరంలోని ఈద్గా మసీదు నుంచి టవర్‌క్లాక్, సప్తగిరిసర్కిల్, కలెక్టరేట్ వరకూ భారీ ప్రదర్శనగా శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు జాఫర్, నదీం, దాదా గాంధీ, ఇంతియాజ్, అబ్దుల్ రజాక్, షేక్షా, ప్రభాకర్, రామాంజనేయులు, మల్లికార్జున, లక్ష్మణ్ హాజరయ్యారు.

టెక్నాలజీకి అనుగుణంగా విభాగాలలో మార్పు : వీసీ

జేఎన్‌టీయూ, జనవరి2 : టెక్నాలజీకి అనుగుణంగా విభాగాలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని జేఎన్‌టీయూ వీసీ శ్రీనివాస్‌కుమార్ సూచించారు. జేఎన్‌టీయూ ఈసీఈ విభాగాన్ని మంగళవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. వర్శిటీ వైస్‌చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి ఈసీఈ విభాగ పనితీరును సమీక్షించారు. ఆచార్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి విభాగ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.... ప్రతి విభాగం ఆచార్యులు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతివారం ఒక విభాగాన్ని సమీక్షిస్తానన్నారు. టెక్నాలజీకి అనుగుణంగా వ ఎనం మారకపోతే పోటీ ప్రపంచంలో వెనుకబడిపోతామన్నారు. సమావేశంలో ఈసీఈ విభాగాధిపతి ఆచార్య సుమలత, రామానాయుడు, గిరిప్రసాద్, మమత, అడహక్ లెక్చరర్లు పాల్గొన్నారు.

బర్ధన్ ఆశయ సాధనకు కృషి చేయాలి : సీపీఐ

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 2 : సీపీఐ అగ్రనేత ఏబీ బర్ధన్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జగదీష్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఏబీ బర్ధన్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన సీపీఐ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన బర్ధన్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఏఐటీయూసీ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా ఆయన కార్మిక వర్గాల పోరాటాలకు నేతృత్వం వహించి ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తుచేశారు. భారతదేశ రాజకీయాల్లో మతోన్మాద బీజేపీని విస్మరించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. మతోన్మాదశక్తులను నిలువరించేందదుకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని వామపక్షాలు ఐక్యపోరాటాలు దిశగా బర్ధన్ నడిపించారన్నారు. దేశసమగ్రత, సమైక్యతకు ముప్పు వాటిల్లే సందర్భాల్లో రాజీలేని పోరాటం చేశారన్నారు. ఏడు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. త్యాగం, నిరాడంబరత, సిద్ధాంత, నైతిక విలువలు వంటి ఆయన ఆదర్శాలను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు జాఫర్, నారాయణస్వామి, నాయకులు రాజారెడ్డి, లింగమయ్య, అమీనమ్మ, టి.నారాయణస్వామి, గోపాల్, శ్రీరాములు, రమణ, అల్లీపీరా పాల్గొన్నారు.



బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

'విద్యతోనే మహిళలకు రాజ్యాధికారం'

అనంతపురం ప్రెస్‌క్లబ్ /సప్తగిరి సర్కిల్, జనవరి 2 : విద్యతోనే మహిళలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే నరేష్ అన్నారు. మంగళవారం బీసీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు నగరంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్ వరకూ రన్‌ఫర్ ఉమెన్ ర్యాలీ నిర్వహించారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం ప్రతి పోలీస్‌స్టేషన్‌లో జీపీఎస్ విధానాన్ని తీసుకురావాలన్నారు. సావిత్రిబాయిపూలే జీవితాన్ని ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, ప్రసాద్, మంజు, అంజలి, శైలజా, సుప్రజ, ర మాదేవి, మనీష, శ్రీలక్ష్మి,మౌనిక, శిరీషా పాల్గొన్నారు.

పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

మహిళా అభ్యుదయవాది, మహిళా హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన మహాత్మజ్యోతిరావు పూలే, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న అవార్డు ఇవ్వాలని రిజర్వేషన్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలనే సంకల్పంతో బుధవారం సాయంత్రం స్థానిక ఆదిమూర్తినగర్‌లో ఉన్న బీసీ హాస్టల్‌లో సావిత్రిబాయి పూలే జయంతివేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సాయి సత్యవ్రతాలు

అనంతపురం టౌన్, జనవరి 2 : ధనుర్మాస పూర్ణిమను పురస్కరించుకుని మంగళవారం నగరంలోని వివిధ సాయి మందిరాల్లో సాయిసత్యవ్రతాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడో రోడ్డులోని షిర్డిసాయి ఆలయంలో సాయినాథుడికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో సత్యనారాయణస్వామి పీఠం ఏర్పాటు చేసి, పండితుల వేద మంత్రోచ్ఛారణ నడుమ, సత్యనారాయణస్వామి, సాయి వ్రతాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన వినియోగం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా గోదాదేవి కళ్యాణోత్సవం

ధనుర్మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం పాతూరులోని దత్తమందిరంలో గోదాదేవి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దత్తాత్రేయునికి ప్రత్యేక అలంకరణలు, వివిధ పూజాదులు గావించారు. అనంతరం ఆలయ ఆవరణలో పండితుల వేద మంత్రోచ్ఛారణ కళ్యాణోత్సవం నిర్వహించారు.



సాయిసత్యవ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

పలు సంఘాల క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ

అనంతపురం సప్తగిరిసర్కిల్/ కార్పొరేషన్, జనవరి 2 : ఏపీ ప్రభుత్వ నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుళ్ళాయప్ప, జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప, నాయకులు ఈశ్వరయ్య, వెంకటరమణ, ప్రభాకర్‌రాజు, రమణ, వెంకటేషులు, శ్రీనివాసులు, భాస్కర్, రేఖ, సాయిలీలా, లక్ష్మిదేవి, ర త్నాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఉ ద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం కార్యాలయంలో సీఈ సుధాకర్‌బాబు, ఎస్‌ఈ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముడియం రమణ, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నాయకులు రవిశంకర్, మహ్మద్, శ్రీదేవి, లక్ష్మిదేవి, వెంకటనారాయణమ్మ, శివయ్య, రంగనాథప్రసాద్, అస్లాంబాషా, పుష్పరాజ్, ఓబుళేసు, వెంకటేష్ పాల్గొన్నారు. మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను మున్సిపల్ ఆర్డీ రవీంద్రబాబు ఆవిష్కరించారు. ఆర్డీ కార్యాలయంలో ఆ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఆయన ఎంటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రమేష్, నాయకులు రామానాయక్, ఓబులేసు, ప్రధానోపాధ్యాయులు కాంతిరాజు, కుమారస్వామి, గోవర్ధన్, శ్యామ్, రవికుమార్, గాంగేనాయక్, హుసేన్, ఖాన్, జయరాం, బాలాజి, రఘునాథ్ పాల్గొన్నారు. ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పబ్లిక్‌హెల్త్, పంచాయితీరాజ్, మున్సిపల్ వర్క్‌చార్జ్ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను స్థానిక హెచ్చెల్సీ కార్యాలయంలో ఎస్‌ఈ సురేంద్రరెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఖలందర్, మల్లికార్జునరెడ్డి, ఎస్‌ఎం భాషా, రజనీకాంత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న అభిమానులు

రామ్‌చరణ్ అభిమానుల ఆధ్వర్యంలో...

యువ కథానాయకుడు మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ముఖ చిత్రంగా 2018 క్యాలెండర్‌ను అభిమానులు ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక శాంతిథియేటర్ రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి అంగడి వెంకటాచలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాంతి థియేటర్ మేనేజర్ ప్రసాద్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అభిమానులు షామీర్, చౌడయ్య, హుస్సేన్, రఘు, అక్కిరోజు సాగర్, తిమ్మప్ప, సాయినరేష్, ఆది, హనుమతు తదితరులతో పాటు సురేష్ యూవీస్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ధర్మవరం

మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే ప్రభుత్వ పథకాలు నిలుపుదల

తాడిమర్రి,జనవరి2: మరుగుదొడ్లు నిర్మించుకోని కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు నిలిపివేసే అవకాశం ఉందని డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్ అన్నారు. మండలంలో నిర్వహించిన జన్మభూమిలో పాల్గొన్న ఆయన మంగళవారం సాయంత్రం 5 నుంచి రామాపురంలో పర్యటించారు. మరుగుదొడ్ల సమాచారం తెలుసుకున్నారు. నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లకు వెళ్లి సమస్యలపై ఆరా తీశారు. వెంటనే నిర్మాణాలు చేపట్టకపోతే వారికి ప్రభుత్వ పథకాలు నిలిపివేసేలా చర్యలు చేపడతామన్నారు. ఒక్కో మరుగుదొడ్డికి రూ.15 వేలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

12న స్వామి వివేకానంద జయంతి

ధర్మవరంఅర్బన్, జనవరి2: వివేకానంద యోగకేంద్ర ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఈనెల 12న నిర్వహించడం జరుగుతుందని యోగా కేంద్ర అధ్యక్షుడు రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి నరసింహులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివేకానంద జయంతి రోజున 2వతరగతి నుంచి 10వతరగతి చదువుతున్న విద్యార్థులకు భగవద్గీత, వివేకానందుని జీవిత చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు, యోగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు వారి యొక్క అర్హత ప్రకారం ఎ, బీ, సీ గ్రేడింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రంతో పాటు మెడల్స్ ఇస్తామన్నారు. ప్రతి అంశం నుండి మొదట వచ్చిన 5 మందికి మొత్తం 45 మందికి మేలో మూడు రోజుల పాటు బెంగుళూర్ లేదా హైదరాబాద్ నుంచి వివేకానంద యోగ కేంద్రం స్వంత ఖర్చులతో వారికి వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు ఖర్చంతా వివేకానంద యోగా కేంద్రం భరిస్తుందన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

ముదిగుబ్బ,జనవరి2: మండలంలోని మలకవేమలక్రాస్‌లో శ్రీరాములుకు మంగళవారం చంద్రన్నబీమాను పంపిణీ చేశారు. కళావతి అనారోగ్యంతో మృతి చెందడంతో రూ.2 లక్షల చంద్రన్నబీమా మంజూరైంది. తక్షణసాయం కింద రూ.5 వేలను ఆమె భర్త శ్రీరాములుకు సర్పంచ్ రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి విజయశేఖర్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో నాగారెడ్డిపల్లి రమణ, బీమామిత్ర లక్ష్మీబాయి, వెలుగు లక్ష్మిదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ లోకేశ్ పాల్గొన్నారు.

ధ్యానంతోనే జ్ఞానం : సుభాష్ పత్రీజి

ముదిగుబ్బ(బత్తలపల్లి),జనవరి2: ధ్యానం వల్ల జ్ఞానం పెరుగుతుందని, దాని వల్ల మనిషి తన మేధా సంపత్తితో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని పిరమిడ్ ధ్యాన మండలి సుభాష్‌పత్రీజి పేర్కొన్నారు. మంగళవారం పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద పరిమిడ్ ధ్యానమండలి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పత్రీజి హాజరై ప్రసంగించారు. చిత్తూరు జిల్లా కలికిరి మండలం పుటాలలో మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చలపతి, కొండన్న, లక్ష్మి పాల్గొన్నారు.

యువర్స్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

ధర్మవరంఅర్బన్, జనవరి2 : సమాజంలో సేవా కార్యక్రమాలు చేయాలన్న మంచి సంకల్పంతో ప్రారంభించిన యువర్స్ ఫౌండేషన్ మూడళ్లలో చేసిన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని వక్తలు కొనియాడారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కొత్తసత్రంలో యువర్స్ ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నూతన అధ్యక్షుడు బండ్లపల్లిరంగనాథం అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథులుగా ఎస్‌కేయూ వీసీ కె.రాజగోపాల్, ఉన్నత శ్రేణి వ్యాఖ్యాత జగర్లపూడి శ్యామసుందరశాస్త్రిలు హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి గడచిన మూడేళ్లలో చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఏఎల్ కంటి ఆపరేషన్‌ల ద్వారా 450 మందికి కంటి ఆపరేషన్‌లు నిర్వహించామని, అదే విధంగా 48మంది నేత్ర దానాలను సేకరించి వాటిని ఐబ్యాంకు పంపించి మరోకరికి కంటిచూపు వచ్చే విధంగా కృషిచేశామన్నారు. పట్టణంలో రెండు అంతర్జాతీయస్థాయి, 4 రాష్ట్రస్థాయి చందరంగ పోటీలు నిర్వహించామన్నారు.మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని నూతన అధ్యక్షుడు బండ్లపల్లి రంగనాథం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ కార్యదర్శి శీలా నాగేంద్ర, కోశాధికారి వాసుదేవుడు, ఉపాధ్యక్షులు చాంద్‌బాషా, ఉపకార్యదదర్శి రంగం ఆదినారాయణ, పీఆర్‌ఓ కోటేశ్వరరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు పోలా ప్రభాకర్, సభ్యులు డాక్టర్ సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, ఎల్‌ఐసీ శ్రీనివాసరెడ్డి, కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డి, సురేశ్, ఖలీల్‌రెహమాన్, సురేశ్, బుగ్గానాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న యువర్స్ ఫౌండేషన్ నూతన కార్యవర్గం

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

ముదిగుబ్బ,జనవరి2: ప్రజలు సంక్రాంతి పండుగను సంబరంగా చేసుకోవడానికే సీఎం చంద్రబాబునాయుడు సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్నారని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ దేవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగారెడ్డిపల్లిలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణమ్మ, నాగారెడ్డిపల్లి రమణ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని గరిశలపల్లిలో చంద్రన్నసంక్రాంతి కానుకలను మంగళవారం పంపిణీ చేశారు. పేదలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవడానికే చంద్రబాబు నాయుడు ఈ కానుకలను పంపిణీ చేస్తున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేశ్‌బాబు, టీడీపీ మండల కన్వీనర్ వీరనారప్ప, ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, సుధానాగార్జున, జాక్టో పోతలయ్య పాల్గొన్నారు.



బత్తలపల్లి, ముదిగుబ్బలో సంక్రాంతి కానుకలు ఇస్తున్న అధికారులు, నాయకులు


చికిత్సలు నిర్వహిస్తున్న వైద్యుడు చెన్నారెడ్డి

ప్రత్యేక వైద్యశిబిరం

ధర్మవరంరూరల్, జనవరి2: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బాగంగా మంగళవారం మండలపరిధిలోని తుమ్మల గ్రామంలో దర్శినమల ప్రాథమిక వైధ్యాధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని రోగులు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపీణీ చేశారు. జన్మభూమి జరిగే అన్ని గ్రామాల్లో వైద్యశిబిరం జరగనుంది. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, ఎన్‌ఎంలు సూజాత, వరలక్ష్మీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మరమ్మతులకు గుర్రైన చేతిపంపు


మరమ్మతులకు నోచుకోని చేతిపంపు

ధర్మవరంరూరల్, జనవరి1: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో చేతిపంపు గత సంవత్సరం కిందట మరమ్మతులకు గుర్రైనట్లు ఆగ్రామస్తులు తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాలకు బోర్లులో నీరు రీఛార్జ్ కావడంతో అన్ని గ్రామాలలో తోటల్లో, బోరుబావుల్లో నీరు సమృద్ధిగా వస్తున్నాయి. అయితే ఈ గ్రామంలో చేతిపంపు మరమ్మత్తులకు గురికావడంతో విద్యుత్‌లేని సమయంలో తాగనీటికి ఆ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయితీరాజ్ అధికారులు స్పందించి మరమ్మత్తులకు గుర్రైన చేతిపుంపు బాగుచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈ రహదారిని బాగు చేయరూ..!

ధర్మవరంరూరల్, జనవరి1: మండలంలోని వసంతపురం క్రాస్ వద్ద రోడ్డు దెబ్బతినడంతో ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వసంతపురం, చింతలపల్లి గ్రామప్రజలు ఈ రహదారి వెంబడి రాకపోకలు సాగిస్తుంటారు. అయితే గ్రామానికి చేరువలో ఇలా రోడ్డు దెబ్బతిని ఉండటంతో ప్రమాదానికి నిలయంగా మారింది. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దెబ్బతిన్న ఈ రహదారిని బాగుచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అధికారులు నిరంతరం రోడ్ల నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



గుంతలమయంగా మారిన రోడ్డు

సమాచారం

ఎమ్మెల్యే సమాచారం

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బుధవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. బత్తలపల్లిలో జరిగే జన్మభూమిలో పాల్గొంటారు.

సినిమా గైడ్



- **సిద్దార్థ-2 :** కంట్రీస్
- **లక్ష్మినారాయణ:** జవాన్
- **లక్ష్మీచక్రవర్తి:** ఉన్నది ఒక్కటే జిందగీ
- **విజయలక్ష్మి:** జ్యూమంజి వెల్‌కమ్ టూ జంగిల్
- **వరలక్ష్మి:** ఒక్క క్షణం
- **రంగా సినీ సెంట్రల్:** ఎంసీఏ, రాజాది గ్రేట్, ప్రాజెక్టు, హలో

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
పచ్చిమిర్చి	20	బంగాళదుంప	15
వంకాయ	15	ముల్లంగి	30
కాకర	30	క్యాబేజి	30
టమోట	05	చౌలేకాయలు	30
క్యారెట్	50	బీరకాయలు	20
బీన్స్	50	బీట్‌రూట్	40
ఎర్రగడ్డలు	40	బెండ	20

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

ఆర్టీసీ సమాచారం



ధర్మవరం-హైదరాబాద్
ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 2.30, 3.30, రాత్రి 8.30, 9.30
ధర్మవరం-చెన్నై
రాత్రి 8 గంటలకు
ధర్మవరం-విజయవాడ
సాయంత్రం 4.30, 7.00 గంటలకు
ధర్మవరం-ఒంగోలు
మధ్యాహ్నం 3.30, సాయంత్రం 6.15 గంటలకు
ధర్మవరం-తిరుపతి

పథకాలపై విద్యార్థుల అవగాహన

ఎస్కేయూ, జనవరి2 : ఎస్కేయూ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులు మంగళవారం మన్నీల గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిశేషయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

21న దళిత గ్రామ స్వరాజ్య యాత్ర

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి 2 : గ్రామాల్లో పేదలు, దళిత, గిరిజనులపై అన్యాయాలు, అక్రమాలు, దాడులు పెరుగుతున్నాయని వాటిని వ్యతిరేకిస్తూ ఈ నెల 21న పామిడి మండలం కర్రిమల గ్రామంలో దళిత గ్రామస్వరాజ్య యాత్ర నిర్వహిస్తున్నట్లు ఏపీ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు.